UNIVERSAL
LIBRARY
OU_204877
UNIVERSAL
LIBRARY

Prescribed for the B. A. Degree Examination, Madras University.

# ఆంధ్రభామినీవిలాసము


(పండితరాయకృతి కాంధ్రానువాదము)

## అన్యోక్తివిలాసము

(ప్రథమసంపుటము)

వైద్యరాజ డాక్టర్

దంటు సుబ్బావధాని కవిరాజ ప్రణీతము.




ప్రకాశకులు:

కవితిలక గ్రంథమాల,

3/71 లాయిడ్సురోడ్డు, కెథీడ్రల్ పోస్టు,

మద్రాసు.

సర్వస్వామ్యసంకలితము] 1937 [వెల రు. 1-0-0.

తపాలఖర్చులు ప్రత్యేకము.



శ్రీ వే. చావలి వెంకటనరసింహ శాస్త్రిగారు
మేనేజర్, యం. యస్. కే. మిల్సు, గుల్బర్గా.

శ్రీ వేదమూర్తులైన బ్రహ్మశ్రీ

# చావలి వేంకట నరసింహశాస్త్రి ప్రశంస.

[ వైద్యరాజ దంటు సుబ్బావధాని కవిరాజ ప్రణీతము ]

కం॥ శ్రీవలయుతుండు సాధు బు
ధావలికిఁ హితుఁడు దాత యమరగురుసముం
డీవల నావల నెందుఁ
జావలి నరసింహశాస్త్రిసాటి యెవం డా?

కం॥ మూవురు వేవురుగా నీ
చావలి సోదరులు పరమ సఖులై సుఖులై
దేవబ్రాహ్మణపూజలు
గావింతురు పరమభక్తిఁ గలియుగమందున్.

ఉ॥ పేరుం బెద్దరికంబుఁ గోరకయె సంప్రీతిఁ బొనర్చుఁ మహో
దారుండై తనుఁ జేరువారలకు నత్యంతంబు సర్వంబు దు
ర్వారంబైన విపత్పరంపరల నాపద్బాంధవుండై సుధీ
వారంబున్ నరసింహశాస్త్రి మనుచున్నాఁ డంబుజాక్షు స్మరింపుచున్.

ఉ॥ ఉన్నదికాని నే నతిశయోక్తులఁ బల్కుటలేదు; శాస్త్రి యా
పన్నులఁ గాచుటన్న బుధవర్గముఁ బ్రోచుటయన్నఁ బంక్తిలో
నన్నముఁ బెట్టుటన్న ద్విజులన్నను సాధువులన్న నెట్టి వే
ళ న్నడుమున్ బిగించును జలంబుబలంబు నిలింపులెన్నఁగన్.

కం॥ పొదలుచు సిరితోఁ బలువురఁ
బ్రదికించుఁ శాస్త్రి; వాని వర్ణింపంగా
ముదమగును గాదె బుధులకు;
విదితంబగు నతనియశము విద్వద్గోష్ఠిన్.

ఉ॥ వేదము శాస్త్రముఁ వినెడు వేడుకకల్గినవాఁడెలేఁడు, స
మ్మోదమునొందు శాస్త్రిపదముఁ గ్రమముఁ ఘనజెప్పునట్టిస
ద్వైదికబృందముఁ గని సభఁ, బరతత్త్వమెఱుంగునట్టి స
ద్వాదుల నాత్మ నెంచు, బహుధా విబుధాళికి నండదండయై.

శ్రీ భాస్యాయ నమః

ఆంధ్ర భామినీవిలాస ప్రకాశకుల

# విజ్ఞాపనము

వాల్మీకి రామాయణమును గాళిదాసుని శాకుంతలమును భర్తృహరి సుభాషితములను నాంధ్రమున నెందఱో వ్రాసినట్లు పండితరాయల భామినీవిలాసమును బ్రసిద్ధకవులెందఱో వ్రాసియున్నారు. పండితరాయల కవితాగౌరవమున కిదియే నిదర్శనము. ఇమ్మహానుభావుఁడు కవిమాత్రుఁడు గాఁడు. ఈకవి పాండిత్యము సర్వతోముఖమైనది. లక్ష్యగ్రంథములను, లక్షణగ్రంథములను గూడఁ బెక్కులు రచించియున్నాఁడు. లక్షణ గ్రంథములలో రసగంగాధర మగ్రగణ్యము. ధీమంతులు దీనిని గవికల్పకమని ప్రస్తుతింతురు. ఇయ్యలంకార గ్రంథమందు లక్ష్యములుగ నుదహరించుటకు భామినీవిలాసమును రచించినట్లొక వదంతి కలదు. రసగంగాధరమునకు నాగేశభట్టు టీక వ్రాసెను.

'మనోరమా కుచమర్ద్దన' మనుపేర భట్టోజీ దీక్షితుల 'మనోరమ' మీది ఖండనమును 'చిత్రమీమాంసా ఖండన' మనుపేర నప్పయ్యదీక్షితకృత చిత్రమీమాంసపై నొక విమర్శ

గ్రంథమును నీతఁడు రచించె. 'పీయూషలహరి,' 'అమృత లహరి,' 'లక్ష్మీలహరి,' 'కరుణాలహరి,' 'సుధాలహరి' యను పేళ్ళఁ బరగు స్తవరాజముల నిక్కావి రచించె. అందుఁ బీయూషలహరి 'గంగాలహరి' యను నామమున లోకమునఁ బ్రసిద్ధమయ్యె.

'భామినీవిలాస' మనఁ బఱగు ప్రస్తుతగ్రంథము చాటుధారాశ్లోకముల సమూహము. భర్తృహరి సుభాషితములవంటి కూర్పు. ఇందు నాలుగుల్లాసములు గలవు (1) ప్రాస్తావికోల్లాసము (2) శృంగారోల్లాసము (3) కరుణోల్లాసము (4) శాంతిసముల్లాసము.

ప్రస్తావోచితమైన యన్యోక్తులు రచించుటలో నిమ్మహాకవికి సాటి యీజగంబున లేరు. పండితులందఱీ శ్లోకరత్నమాలను గంఠాభరణముగ ధరింతురు. సర్వకాలములకు సర్వజనములకు సరిపోవు నీతులను హృద్యమగు పద్యములఁ బొదిగి యిక్కావి లోకమున కొసంగెను. వేమన పద్యములవలెఁ ద్యాగరాజు కృతులవలె నీతని శ్లోకములకుఁ బరిగణనము గానుపించదు. సుకవులు కవితఁగట్టి వ్రాయఁదగిన యాకులు లోకుల నాలుకలే యని సంకుసాల నృసింహకవి వ్రాసిన వాక్య మీ పండితరాయని కన్నివిధములఁ జెల్లియున్నది. 'Books from running brooks and Sermons from stones' అని షేక్స్పియరు వ్రాసిన లక్షణమున కీతఁడే పరమలక్ష్యము.

యమకము శ్లేష అనుప్రాస మొదలగు నలంకారములు విరివిగ నతని కవిత్వమున నెచ్చటఁ దిలకించినను గాననగును. అప్రస్తుతాలంకారమున నీకవి యద్వితీయుఁడు. తన ప్రతి కక్షులపై నీతఁడు రచించిన శ్లోకముయొక్క భాషాంతరీకరణము నరయుఁడు.

‘ మదనిష్యందకపోలశోభితములై మాతంగముల్ దిక్కులం
దుది నెందో చరియింప విందుము కరేణుల్ జాలికిం దావు సా
మ్యదశం జెందవు లేళ్ళ కెందు నిలఁ బ్రఖ్యాతి న్మృగేంద్రుండుచూ
పఁ దగుఁ దీక్ష్ణనఖాళినిస్తులమహాపాండిత్యసందర్భముల్. ’

—ఆంధ్రభామినీ విలాసము.

ఈయసమాన ప్రజ్ఞాశాలి కవిత్వము మృదుమధురమై, స్వభావసిద్ధమై, మనోహరమై ‘ జీవితం వ్యంగ్యవైభవం ’ అనునట్లు ధ్వని ప్రధానమై సహృదయులఁ దన్మయుల గావించు ననుటలో నతిశయోక్తి యేమియు లేదు. స్వాభిప్రాయ పోషణమునందును, నన్యమత ఖండనమునందును, శంకరుని తరువాత బండితరాయ లద్వితీయుఁ డని పండితోత్తములు వక్కాణించియున్నారు. శయ్యాప్రాగల్భ్యమునందును, రసగుంభనయందును, బదముల పొందికయందును జయదేవుని,—ఔచిత్యపోషణయందును, నలంకార నిర్మాణమునందును గాళిదాసుని బోలు ననుటలో వింతలేదు.

ఈమహాకవి పద్యరచనయందే కాక గద్యరచనయందును నసమానుఁడే సరస్వతి యిక్కవిచేతి కీలుబొమ్మ. సాహిత్యముపై నీతనికిఁ గల ప్రీత్యయ మీపద్యమున దెల్లమగు.

గీ॥ వ్యాసుఁ డగుగాక గౌతముఁ డగునుగాక
యల పతంజలి యగుఁగాక యెలమి నెవ్వఁ
డెఱుఁగకుండును సాహిత్య మెట్టిదేని
వాఁ డనర్హుండు గొన నాదు వందనంబు.

రసగంగాధరమునఁ జెప్పఁబడిన లక్షణమునకు లక్ష్యములుగా నీభామినీవిలాసమందలి శ్లోకములను రచించె నను వద తి కలదని చెప్పియుంటిమి. ఈగ్రంథమున నన్నియలంకారములు విచ్చల విడిగా వాడఁబడియుండుటఁజూడ నది వాస్తవ మేమో యని తోఁచుచున్నది.

మచ్చునకై కొన్ని యుదహరింపనగును.

అర్థాంతరన్యాసము :—

గీ॥ ఉడుగణపరీవృతుం డాతఁ డోషధీశుఁ
డమృతమయుఁ డెంతో కాంతిగలట్టి శశియు
భాను నిలుఁ జేరి తా సత్త్వహీనుఁ డగును;
పరువుదక్కునె యెరికేఁ బరగృహమున?

(అం॥ భా॥ వి॥ 23)

పరిస్తుతాంకురము :—

క॥ ఇరవగుఁగద యరవిందము
    మరందధారలకు దాని మాని వృథా యే
    మొరగించు నంచు మరగెదు
    ద్విరేఫ! బూరుగను, వలతె? వెతలు గుడువఁగన్.

(ఆం॥ భా॥ వి॥ 22)

కావ్యలింగము :—

గీ॥ అకట! చుంబించెఁ దుంబి షడంఘ్రి యన్న
    మాలి యని మాలతీ యేల జాలిఁజెంద
    నాల్గుకాళ్ళకె పశు వౌ నసంగ నితని
    కాఱుకాళ్లౌట నాయె నత్యర్థపశువు.

(ఆం॥ భా॥ ౭॥ 5)

ఇమ్మహాకవి యాంధ్రు డగుట మన యాంధ్రావని చేసికొన్న పుణ్యఫలము. ఈతని కాపురము గోదావరీ మండలమున ముంగొండ యగ్రహారము తండ్రి యుపద్రష్ట పేరమభట్టు. తల్లి మహాలక్ష్మమ్మ. వీరు వేఁగినాటివారు. భామినీవిలాసమున కీతని పౌత్రుఁ డగు మహాదేవకవి చక్కని వ్యాఖ్య వ్రాసియున్నాఁడు. పండితరాయపదవి వంశపారంపర్యముగ వీరికి వచ్చుచుండె నని తోఁచుచున్నది. మనుమఁడు కూడ "మహాదేవ దీక్షిత పండితరాజ విరచితే" అని వ్రాసికొన్నాఁడు. బాల్య

మాదిగ జగన్నాథపండితుఁడు తండ్రియొద్దనే మంచిశిక్షఁ బొంది విద్యనేర్చిన మేధావి యగుటచేఁ దన యనుభవము నొక శ్లోకమునం దిట్లు వ్రాసియున్నాఁడు.

గీ॥ పరుషభాషలఁ బల్కుచు గురువు లెవనిఁ
గసరుచుందురో వార లే ఘనత గాంత్రు
ప్రిక్క లరుగంగ వడి సానఁ బట్టఁబడక
నరపతులమౌళిపై మణుల్ వరలవుకద!

తండ్రియొద్ద బాల్యమున విద్యాభ్యాసము చేసి యనంతరము కాశికిఁ బోయి శేషవీరేశ్వరునొద్ద భాష్యముఁ జదివి పాండిత్యమునఁ బారీణతఁ గాంచెను. ఇరువదియైదు సంవత్సరముల ప్రాయము వచ్చుసరికి జగన్నాథపండితుఁడు వివిధసంస్థానాధిపతుల దర్శించి, యశస్సు నార్జించుచుఁ, దుదకు ఢిల్లీశ్వరుఁ జేరి బహుశాస్త్రపరిచయము గలిగి, మతవిషయిక వాదములఁ బెక్కుర నోడించి, మహమ్మదీయమతము స్థాపించుచుండిన యొకఖాజీ ఢిల్లీశ్వరు నాస్థానమం దుంటఁజూచి జగన్నాథుఁడు పారసీకభాష ననర్గళముగ నేర్చి యా ఖాజీతో వాదముచేసి 'జితో ఽస్మి' యనిపించె. అదికారణముగ మొగల్ చక్రవర్తిచేఁ బండితరాయ బిరుదమును బడసి యాస్థానమునఁ బ్రధానపండిత పదవి నలంకరించె. పండితరాయనియందలి గౌరవముచే ప్రభుఁడీతఁ డేది కోరినను సమకూర్చుచున్నందునఁ దక్కిన రాజాస్థానములకు ఢిల్లీశ్వరాస్థానమునకుఁ గల యంతర మిట్లు కవి వర్ణించెను.

శ్లో॥ ఢిల్లీశ్వరోవా జగదీశ్వరోవా
మనోరథాన్ పూరయితుం సమర్థః
అన్యైర్నృపాలైః పరిదీయమానం
శాకాయ వా స్యా ల్లవణాయ వా స్యాత్.

పండితరాయలను గూర్చి పెక్కుగాథలు గలవు. ఈతఁ డొక యవనస్త్రీని పెండ్లియాడెననియుఁ, బిమ్మట నొకమా రా మెతోఁ గాశికి గంగాస్నానార్థము పోగా బ్రాహ్మణు లాతని రానీయ రైరనియు నంత గంగాసోపానములపైఁ గూర్చుండి పండితరాయలు గంగాలహరీ స్తోత్రము రచించి పఠింప గంగ యుప్పొంగి యవనస్త్రీతోఁ గూడ నాతని తనలోఁ గలిపివేసి కొనెననియుఁ జెప్పుదురు. ఈగాథ యెంతమాత్రము విశ్వాసా ర్హము కాదు. భామినీవిలాసమునందుఁ గవి తన భార్యను గురు జన విధేయయు, పతివ్రతావతంసయు నగు కులాంగనగా వర్ణిం చియున్నాఁడు. మనుమఁ డగు మహాదేవసూరి భామినీవిలాస వ్యాఖ్యలో జగన్నాథసూరికి గృహిణి కామేశ్వరి యనియు, నామెకుఁ బుత్రులు పౌత్రులు కలరనియుఁ దెలిపియున్నాఁడు. గంగాలహరిలోని శ్లోకములు రసగంగాధరమునం దుదాహృత ములై యున్నవి. గాథయం దున్నట్లు గంగాలహరిని గవి తన నిర్యాణసమయమందుఁ జెప్పినదే వాస్తవమైన నాశ్లోకములు రసగంగాధరమునం దుంట సంభవింపదు.

ఢిల్లీశ్వరు నాస్థానమం దుంటచేతను, పారసీభాషాపారం గతుఁడగుటచేతను, మొగల్ యువరాజు అసఫ్ఖాను మొదలగు మ్లేచ్ఛప్రభువు లీతని కాప్తమిత్రు లగుటచేతను సమకాలీను లగు నీతని ప్రతికక్షులో, తరువాతివారో యీకథను గల్పించిన ట్లూహింపఁదగు. ఈతని కనేకులు ప్రతికక్షు లుండినట్లును, బ్రతికక్షుల నీతఁడు నిర్భయముగ విమర్శించువాఁడై నట్లును భామినీ విలాసమం దనేక శ్లోకములఁ గాన నగు. కృతఘ్నుఁ డగు నొక మిత్రు నుద్దేశించి యిట్లు వ్రాసె.—

శా॥ వందిత్వంబును బూని యేనికొఱకై పాండిత్యము న్మాని దే
నిం దక్కించుకొనంగ డెందమునఁ నేనిం గాదో! యాస్థానమం
దుం దంటా ల్వడి నిల్వ, వాఁడు ఖలుఁడై తొల్లింటి మేద్రోచి, కీ
డుం దే, నెవ్వనితోడ నే మనుచు నెట్టుల్ నేఁడు తెల్పందగున్.

(ఆం॥ భా॥ వి॥ 186)

ఆ॥ వె॥ కొండెగాని నోటఁ గోడెత్రాఁచును బెట్టె
నాల్క యను మిషమున నలినభవుఁడు
దానికాటువడినవానినిఁ బ్రతికింప
మందు మంత్ర మెందు మహిని లేదు.

(ఆం॥ భా॥ వి॥ 55)

ఇమ్మహానుభావుఁ డుత్తమజ్ఞానసంపన్నుఁడును, సాధు గోష్ఠీరతుఁడు నగుటభామినీవిలాసమందనేకశ్లోకములఁ గాననగు.

చ॥ విమలసరస్సునందు జని, వెన్నునిహ స్తమున న్నివాస మా
కమలకు నాలయుఁ బవుదు, గంధము దేవమనోహరంబు నౌ,
కమలము ! సద్గుణంబు లివి కల్గియు నింకను గొన్ని తాల్చి, నె
య్యమునద్విజో త్తమున్వరమహంసనుగాంతు వదెంతవింతయో!

గీ॥ చిత్తశుద్ధిఁగూర్చి చిరపాపములఁ బాపి
దుష్టవృత్తులెల్లఁ దొలఁగఁజేసి
భూతదయను బెంచి భువి సాధుసంగం బొ
సంగఁజాలు నఖిలమంగళములు.

(ఆం॥ భా॥ వి॥)

ఇట్లు విన్నవించు పరికాశకులు,
తిరుమల శ్రీనివాసత్రిలింగ మహావిద్యాపీఠము.

శ్రీభాస్యాయ నమః.
అస్మచ్ఛ్రీగురుచరణారవిందాభ్యాం నమః.

# విజ్ఞప్తి.

1933 సంవత్సరములో బ్రిధితయశు లగు దయారామ్ సూరజ్ మల్ వంశస్థులును, కోటీశ్వరులు నగు పన్నాలాల్ సేటుగారు తమయింట నొకవైద్యము కొఱకప్పుడు తిరుపతిలో నున్న నన్ను బిలిపించిరి. ఆనిమిత్తముగ సేటుగారి స్వస్థానమగు నైజామురాష్ట్రమందలి గుల్బర్గాపురమందు నేను కొన్నిమాసము లుండివలసి వచ్చినది. అత్తరి సేట్ జీగారికి ముఖ్యమంత్రియై గుల్బర్గాపురిలోని వస్త్రయంత్రశాలను నిర్వహించుచున్న బ్రహ్మశ్రీ వేదమూర్తులైన చావలి వేంకటనరసింహ శాస్త్రి గారియొక్క మైత్రి లభించెను. చికిత్సాసమయములందుఁ దప్ప తక్కిన వేళలలో నేను శ్రీనరసింహశాస్త్రిగారి యింటఁ గవితా గోష్ఠితోఁ బారమార్థికప్రసంగములతో సత్కాలక్షేపము చేయుచుంటిని. శ్రీనరసింహశాస్త్రిగారితోఁ బాటు వారి సోదరులగు శ్రీయుతులు రఘునాయకశాస్త్రిగారును, శేషాద్రిశాస్త్రి గారును, వారికిని నాకును సోదరప్రాయుఁడును నాకు మేనత్త కుమారుఁడును నగు బ్రహ్మశ్రీ రాయప్రోలు సీతారామయ్య గారు నాసాధుగోష్ఠిలో నత్యంతాసక్తితోఁ బాల్గొనుచుండిరి.

ఇట్లుండ నొకనాఁడు జగన్నాథ పండితరాయ విరచిత భామినీవిలాసమును గోష్ఠిలోఁ జదువవలసినదిగ శ్రీనరసింహ శాస్త్రిగారును, రఘునాయక శాస్త్రిగారును నన్నుఁ బ్రోత్స

హించిరి. పండితరాయకృతిఁ జదువగా నద్దాని భావగాంభీర్యము, కవితామాధుర్యము నన్ను ముగ్ధునిఁ జేసెను. పండితరాయ శ్లోకములమూలమునందుఁ జదువుటతోఁ దత్కవితామృతపిపాస తీరక వాని కాంధ్రానువాదమును వ్రాయఁ బ్రారంభించి, గోష్ఠిలోఁ బఠింపుచు వచ్చితిని. నాపద్యము లాలించి శ్రీనరసింహశాస్త్రిగారు మిక్కిలి యానందించి గ్రంథమంతయుఁ ద్వరలోఁ బూర్తికావింపవలసిన దని నన్నుఁ బ్రోత్సహించిరి.

పిమ్మటఁ గొంతకాలమునకు నేను గ్రంథమంతయుఁ బూర్తి చేసి, ధవళేశ్వరములో శ్రీనరసింహశాస్త్రిగారి పుత్రికయొక్క వివాహసందర్భమున సమావేశమయిన పండితగోష్ఠిలో నపర గౌతము లను విఖ్యాతివడసిన బ్రహ్మశ్రీ వేదమూర్తులైన శ్రీపాద లక్ష్మీనృసింహశాస్త్రిగారు, వేదార్థప్రవచనా పటిష్ఠు లగు ఉప్పులూరి గణపతిశాస్త్రిగారు మొదలుగాఁ గల విద్వద్వరిష్ఠుల సన్నిధిలో గ్రంథమును వినిపించితిని. పిమ్మట శ్రీనరసింహశాస్త్రి గారు తమ సహజౌదార్యము బయలుపడ నయాచితముగ నే తద్గ్రంథముద్రణమునకుఁ గావలసిన ధనమంతయుఁ దా మొసం గెద మని వాగ్దానముచేసి యా ప్రకారము నిర్వహించిరి. ఆ సందర్భములో శ్రీనరసింహశాస్త్రిగారిని బ్రశంసించుచు నేఁ జెప్పిన పద్యములు శ్రీశాస్త్రిగారిఛాయాపటముతోఁగూడ గ్రంథాదియందు ముద్రింపఁబడి యున్నవి.

నే నీ గ్రంథమును బూర్తిచేసినపిదప శ్రీ సూక్తిసుధానిధి వడ్డాది సుబ్బరాయకవిగారును, బ్రహ్మశ్రీ ఆకొండి వ్యాసమూర్తి శాస్త్రిగారును, మఱికొందఱును గూడ నాంధ్రీకరించినట్లు తెలియ వచ్చినది. మహాకవు లెందఱో యింతకుమున్నే యాంధ్రీకరించి యుండ నాయాంధ్రీకరణ మేల యని యొక్కింత సంశయించి తిని. భర్తృహరి సుభాషితముల నెందఱ అనువదించలేదు? మహా కవుల ననువదించుట సారస్వతోపాస్తివిశేష మని సమాధాన పడి, నా యీ యాంధ్రీకరణమును బ్రచురించుటకు నిశ్చయించి తిని. ఈగ్రంథమును బ్రచురించుటకు మున్ననేకగ్రంథములఁ దెప్పించి పునరుక్తిదోషము కలుగకుండ రెండువందల ముప్పది తొమ్మిది శ్లోకముల నేరి ప్రస్తుత మన్యోక్తివిలాసమునుమాత్రము ముద్రింపించితిని.

జగన్నాథపండితుఁ డాంధ్రబ్రాహ్మణుఁడు. ఆంధ్రులలో గీర్వాణకవిత్వమున వన్నె కెక్కినవారే యఱుదు. అందులో మొగల్ చక్రవర్తుల యాస్థానమున, కృష్ణరాయలచే నల్లసాని పెద్దనవోలె, మహాకవిసత్కారముల నంది కాశ్యాదివిద్యాపీఠ ములలోఁ దన విద్యావైశద్యమును, గవితాగౌరవమును బ్రతి ష్ఠించినవాఁ డితఁ డొక్కఁడే యని చెప్పవచ్చును. భామినీ విలాసమునందలి శ్లోకము లాంధ్రదేశమునందుఁ జాటుశ్లోక ములుగాఁ బండితులందఱకు వాడుకలోనే యున్నవి. కాని యా శ్లోకములఁ బఠించువారిలోఁ జాలమందికి నయ్యవి భామినీవిలాస

ములోని వనికాని, పండితరాయకృతము లని కాని తెలియదు. ఏ కారణముననో పూర్వానువాదములును దేశమునం దంతగాం బ్రచారములో నున్నట్లు కానుపించవు. జగన్నాధపండితునిపేరు రసగంగాధరనిమిత్తముగం బ్రశస్తి కెక్కినది. కాని యంతకన్న మనోహరమ్ము, శారదాస్వరూపమై విలసిల్లు నీ భామినీవిలాస ముఖమునం బండితరాయ లారాధింపంబడకుండుట మిక్కిలి శోచ నీయము. మున్నెందఱో యాంధ్రీకరించిరని యెఱింగినపిదపంగూడ నే నీగ్రంధమును బ్రచురింప నుత్సహించుటంజూడం బండితరాయ లే తనకవితామృతము నభినవం బగు నాంధ్రపద్యభాషకంబులలో నాంధ్రులకుం జవిఁజూపం దానే నాచేత నీగ్రంధమును వ్రాయించె నని తోంచుచున్నది.

ఉ॥ పండితరాయసత్కృతిని వ్యాసులు రాయలు మున్నుగాంగము
న్బండితులున్ గవుల్ దెనుఁగువ్రాసిరి, వారిని మీఱ నేను ద
క్షుండనె? సద్గురుండు కృపచూచుట మన్ముఖమందు నేటి కా
పండితరాయఁడే పలుక వ్రాసితి వానికి లేఖకుండనై.

చెన్నపురి,
ధాత మాఘ శు ౭.

ఇట్లు విన్నవించు బుధజనవిధేయుండు,
దంటు సుబ్బావధాని.

సప్తమ ఆంధ్రాయుర్వేద సభ కగ్రాసనాధిపత్యము
వహించిననాడు

వైద్యరాజ, డాక్టరు

# దంటు సుబ్బావధానిగారికి

బ్రహ్మశ్రీ శతావధాని చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిగారు చేసిన

# ఆశీర్వాదము.

సీ॥ పండితవంశానఁ బ్రభవించినాఁడు సం
పాదించినాఁ డసామాన్యగరిమ
మనవైద్యమున హూణఘనవైద్యమునఁ గూడ
హెచ్చుపరీక్షల నిచ్చినాఁడు
కులవిద్య లాంగిలేయులవిద్యలనుగూడఁ
జవిచూచి సారంబు దవిలినాఁడు
సభలలో నాయాప్రసక్తులమాటాడ
నేర్చినాఁడు యశంబు గూర్చినాఁడు

అమృతహస్తి దయాళుఁడు విమలమతియు
దంటు సుబ్బావధాని సదస్యహృదయ
వేది నేటి యాయుర్వేదవేది నధిక
రించు టది దేశభాగ్యప్రపంచగరిమ.

శ్రీకవిసార్వభౌమ, మహామహోపాధ్యాయ, కళాప్రపూర్ణ,
ఆంధ్రవ్యాస శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారి

# ఆశీర్వాదము

తే॥ గీ॥ అనఘు నవధాని నవవిభో యనుచు హరిని
వర్ణన మొనర్తు వర దంటు వంశగుణని
ధాన మని కవిధాత సుధానముఁడు న
నియును నల్లాఅనియుఁ బేరు నిర్ణయించి.

చ॥ మువురుజగత్త్రయంబరయుమూర్తులమైననునొక్కమూర్తియై
ప్రవిమలసత్యయోగమునఁ బ్రస్తుతికెక్కనటంచుఁ దెల్పుచు
న్మువురవధానులిందరయఁ బొంపెసలారుచునున్ననొక్కఁడే
యువు ననియాదిఁ బేర్కొనుట నాతనితత్త్వము బోధచేసెడిన్.

మ॥ గురుపీఠంబున కాధిపత్యమును శ్రీగుర్వాజ్ఞఁ గైకొంచుఁ ద
ద్వరకాయంబన నొప్పి కార్యభరముం దాఁ బూని విద్వత్కవీ
శ్వరసంపన్నముఁ జేసి వాసిఁగొన నై వర్తించు శ్రీ దంటువం
శ్యరమానాథుఁడు ప్రోచుఁగాక సతమున్సబ్బావధానిన్దయన్.

ధవళేశ్వరము సభలో

దంటు సుబ్బావధానిగారు చెప్పిన

## శ్రీపాద లక్ష్మీనృసింహాపండిత ప్రశంస.

గీ॥ గౌతమీతీరమందలి గౌతముండు
శ్రీపదాన్వయ లక్ష్మీనృసింహబుధుఁడు
వాని మెప్పించి సత్కవిత్వప్రసక్తి
ధన్యతను గాంచె సుబ్బావధానిసుకవి.

---

## శ్రీ ఉప్పులూరి గణపతిశాస్త్రి ప్రశంస.

కం॥ గణపతి గణపతి నిజముగఁ
బ్రణుతింప శరీరగౌరవంబునఁ దక్కన్
ఫణిపతి యనరాదా వే
ఫణుతుల వేదార్థమెల్లఁ బ్రకటనచేయన్.

---

# ఆంధ్రభామినీవిలాస ప్రశస్తి.

---

శ్రీ కింకవీంద్రఘటాపంచాననాది బిరుదాంచిత శతావధాని
చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి ప్రణీతము.

---

మ॥ ప్రకటింపంగదవయ్య నీమృదుకవి
త్వం బేల యాలస్య మా
రక గావించెదు? వైద్యరాజబిరుద
భ్రాజిత్వ మట్లుండఁగా
సుకవీశానత కూడ నీకుఁ గలిగెన్
సుబ్బావధానీ! భవ
త్సుకలీనుల్ ప్రతివారు పండితకవుల్
శుద్ధాత్మకుల్ కర్మఠుల్.

ఆ॥ వె॥ భామినీవిలాస మేమి, నీసుకృతం బ
యా! మనీషికవీంద్ర రామణీయ
కమ్ము చెడక యుండఁగాఁ దెల్గుచేసితి
సంతసించినాడఁ జదివి చదివి.

వైద్యరాజ దంటు సుబ్బావధానికృత

# "ఆంధ్ర భామినీవిలాస" ప్రశంస

ధవళేశ్వరమున మహాసభాధ్యక్షులు,

అభినవగౌతమ శ్రీపాద లక్ష్మీనృసింహ శాస్త్రిగారు.

26-5-36 తేదీన ధవళేశ్వరమున గుల్బర్గ వస్త్రయంత్రాలయ ప్రవర్తకులును, వదాన్యశ్రేష్ఠులు నగు బ్రహ్మశ్రీ చావలి నరసింహశాస్త్రిగారు తమ కుమారై వివాహము మహా వైభవముతో జరిపిరి. ఈవివాహము మేళతాళములతో మాత్రమే గాక మహాకవి పండిత పరిషత్సన్మానములతో జరిపిరి. దాదాపు మూఁడు వందలమంది వేదశాస్త్రపండితులు సమావేశమయిరి. కి కవీంద్రఘటాపంచానన బిరుదాంచితులు శతావధాని చెళ్ళపిళ్ళ వేంకటకవిగారు నొక్కదినము నీవివాహమున సభ నలంకరించి యుండిరి.

వివాహచతుర్థదినమున కల్యాణ మంటపమున జరిగిన మహాసభా ప్రారంభమున నైజాము విశ్వవిద్యాలయమున నాంగ్లభాషాచార్యు లగు బ్రహ్మశ్రీ తనికెళ్ళ వీరభద్రుడుగారు పరిషత్ప్రశంసచేసిన పిదప, వైద్యరాజ దంటు సుబ్బావధానులు గారు పండితరాయుని భామినీవిలాస శ్లోకములను, తమ యాం

ధ్రానువాదమును జదువుచుఁ బండితరాయల కవితా ప్రభావము నుపన్యసించిరి.

సంస్కృతమున మహాకవిచక్రవర్తి చెప్పిన భావము నాంధ్రజాతీయము ననుసరించి యాంధ్రులకు మనోహర మగు నుడికారములతో శ్లోకాపేక్ష లేకుండ పద్యముననే భావప్రకటన మగునట్లు ప్రసాదగుణభూయిష్ఠముగా వ్రాయవలె నను సంకల్పముతోఁ దా మనువాదముచేయఁ బూనితి మనియు, నందు దా మెంతవరకుఁ గృతకృత్యులయినది సహృదయులు నిర్ణయింప వలసినదనియు నవధానులుగారు చెప్పిరి రమారమి మూఁడు గంటలసేపు పండితులకు బాలురకుఁ బారవశ్యము కలిగించుచు నొక్క నిమిషమేని విసువుదోపకయుండ శ్రీ సుబ్బావధాని కవిగారు విద్వత్పరిషత్తులోఁ బ్రసంగించిన వైఖరి శ్లాఘ్యముగా నున్నది.

పిమ్మట వేదార్థప్రవచనాచార్యులును, కాకినాడ వాస్తవ్యులు నగు శ్రీ ఉప్పులూరి గణపతిశాస్త్రులవా రిట్లు ప్రసంగించిరి. శ్రీ అవధానుల కవితాశక్తి యసాధారణము. వారి వాగ్ధోరణియు నపూర్వము. చిరకాల సద్గురుసంసేవాలబ్ధమైన సత్సంస్కారము అవధానులవారి వర్తనమందు, వాక్యము లందుఁ, గవిత్వమందు మూర్తీభవించియున్నవి. విజ్ఞానవ్యాపన మునకై వీరు చేయుచున్న కృషి ప్రశంసాపాత్రము.

## అధ్యక్షోపన్యాసము.

శ్రీ అవధానులవారి పద్యములు మూలములోని యర్థమును సంపూర్ణముగా వ్యక్తీకరించుచున్నవి. శ్రవణసుఖములై, మనోహరములై, ధారాశుద్ధిగలవియై, నిర్దుష్టములై మము బోంట్లకు సంప్రీతిని గలిగించినవి. కాలమును మఱపించి సభ్యుల మనస్సు నాకర్షించినది వీరి కవితాధోరణి. అవధానులవారి ప్రసంగధోరణి శిష్టసమ్మతము —ఆంధ్రపత్రిక.

శ్రీమదుయ్యూరు (నూజవీడు) సంస్థానాధీశ్వర

# శ్రీరాజా మేకా వెంకటాద్ర్యప్పరాయ

## ప్రశంస

[ వైద్యరాజ, డాక్టరు ఒంటు సుబ్బావధాని కవిరాజ ప్రణీతము. ]

చ॥ దరి కరుదెంచువారికి వృ
థాయొనరింపని రాజచంద్రునిన్
సరసుని సత్కవీశుని బ్ర
సన్నమనస్కుని వేంకటాద్రి భూ
వరుని నిజాన్వయాభరణుఁ
బ్రస్తుతిజేసెదఁ జిత్రలేఖనా
దరు వెలమాగ్రణిన్ బరమ
ధార్మికుఁ బండితరాజపోషకున్.

ఉ॥ ఇచ్చెను నూరు లేబదులు
నీ యవధానికిఁ జూచునప్పుడే
మిచ్చెను వేంకటాద్రిధర
ణీశుఁ డటంచు వచింప నా? నోహో!
మచ్చన కప్పరాయకుల
మండను నీనృపచంద్రు నిల్పినాఁ
డచ్చతురాస్యుఁ డాంధ్రవిబు
ధాంబుధి పొంగఁ దమంబడంగగన్.

# ఆంధ్రమహాకవి నమస్కారము.

[ దంటు సుబ్బావధాని ప్రణీతము ]

కింకవీంద్రఘటాపంచానన

## తిరుపతి వేంకటకవీంద్ర ప్రశంస.

చ॥ మును పెవ రేమి చేసిరో ప్ర
బుద్ధులు, నేఁడు శతావధానముల్
గనులకు విందుగాఁ గవు లొ
నర్చిరి తిర్పతివేంకటేశు లా
ఘనులను మానదండములు
గాఁగద! యెంతురు కైతఁగొల్చుచో
ననఘుల నమ్మహాకృతుల
నంజలిచేసి నుతింతు నెంతయున్.

మహామహోపాధ్యాయ - కళాప్రపూర్ణ - కవిసార్వభౌమ

ఆంధ్రవ్యాస

# శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి ప్రశస్తి.

చ॥ గురుఁ డగుచున్ గురూత్తముల
కున్ బొరపాటున నైన గ్రామ్యవాక్
స్ఫురణ మెఱుంగ కేఘనుఁడ
కుంఠితవైఖరిఁ గృష్ణభారతం
బు రచనచేసి గ్రంధశత
మున్ బయిపచ్చుగ వ్రాసె నాకవీ
శ్వరునకుఁ గృష్ణమూర్తి బుధ
చంద్రున కేను నమస్కరించెదన్.

ఓమ్.

అస్మ చ్ఛ్రీగురుచరణారవిందాభ్యాం నమః.

శ్రీ భాస్యాయ నమః.

# శ్రీ భామినీవిలాసము

## కృత్యాదిప్రసక్తి.

శ్రీ వర! వేంకట! వరదా!
భావాతీతపరిభావ! భవహర! బాలా
జీ! విశ్వేశ్వర! కలిజన
పావన! ఫణిభూష! సాధుపండితపోషా!

కం॥ శ్రీగురుమూర్తినిఁ గనఁబడి
త్యాగము బోధోపరతులు ననుపమకృప స
ద్యోగమున నాకుఁ గూర్చిన
యోగీశున్ మది భజింతు నురగాభరణున్!

కం॥ ధీరున్ గోరాడాన్వయ
పారావారామృతాంశుఁ బరమున్ గురునిన్
సారపరమార్థలబ్ధికి
నారాధించెద ఫణిపతి నతిశయభక్తిన్!

కం॥ పరమేష్ఠి గురుని నచ్యుతు
నిరంజనుని రాము భక్తినిష్ఠఁ గొలుతుఁ
బరిపూర్ణుఁ జేసి విబుధాం
తరంగ మెఱుఁగంగఁ జాలు దక్షత నొసఁగన్ !

కం॥ దంటలు వ్యాఖ్యానంబుల
దంటలు నిగమముల బ్రహ్మతత్త్వములందుఁ
దంటలు పదవాగ్రచనల
దంటుకులుల్ ప్రథితయశులు ధరణీసురులలోన్ !

కం॥ ముత్తాత వేంకటేశుఁడు
వేత్తలలో వెలిఁగి మెలఁగె వెన్నునిభక్తిఁ
సత్తు నసత్తును దేలిచి
యుత్తమ మగు నాత్మనిష్ఠ నుడుగక సలిపెన్ !

గీ॥ నూఱుగురుశిష్యులకుఁ బ్రీతి నూటిపోసె
బ్రతికినన్నాళ్లు మాతాత బ్రహ్మవిద్య
బ్రహ్మరంధ్రము చించితాబ్రహ్మమందు
నందఱును జూడఁ గూడె సుబ్బావధాని !

గీ॥ దంటుకులవార్ధిచంద్రుండు తాత్త్వికుండు
సాధుబుధవర్తి సాహిత్యచక్రవర్తి
నాదు జనకుండు త్రైలింగ్యనాయకుండు
వేంకటప్పయ సుకవి నిరంకుశుండు !

గీ॥ తాతపేరిట సుబ్బావధాని నైతి
ఓజ లనుటచే నే వైద్యరాజునైతి
నాంధ్రగీర్వాణములయందు నాంగ్లమందు
గురుని దయచేత నేర్నైతిఁ గోవిదుండ!

ఉ॥ పండితరాయసత్కృతిని వ్యాసులు రాయలు మున్నుగాఁగ మున్
బండితులున్ గవుల్ దెనుఁగు వ్రాసిరి వారిని మీఱి నేను ద
క్షుండనె? సద్గురుండు కృపఁజూచుట మన్ముఖమందు నేటి కా
పండితరాయఁడే పలుక వ్రాసితి వానికి లేఖకుండనై!

శా॥ తాదాత్మ్యంబును బొంది గ్రంథములఁ ద
త్త్వంబుల్ గవుల్ దొల్లి స
ద్వాదుల్ వ్రాసిరి పూర్ణదీక్షఁ గొని య
ద్దానం గదా నేటికిన్
వేదార్థంబును విప్పి చెప్పి కలిలో
విజ్ఞానమున్ గూర్చినా
రాదారిన్ నను నిల్పి ప్రోవు గురురా
యా! యోగిరాడ్భూషణా!

క॥ మూవురమూర్తుల నొక్కెడ
భావమునన్ భక్తిఁ గొల్చి భవహరముగ నీ
జీవులకు జీవయాత్రన్
గావించిన కవితిలకముఁ గనకముఁ గొలుతున్!

సీ॥ వయసునఁ బెద్దాట వందనం బొనరింప
నాశిష్యుఁ డితఁ డంచు ననుకువారు
పదములు పాదముల్ పరులవి, గ్రహియించి
నాకైత లివి యంచు ననుకువారు
నెప్పుడేఁ బని గల్గ నేనితో, వానితో
నాదేవుఁ డి వంచు ననుకువారు
నోరుఁ డిచ్చు పదవిలో నుబ్బాఁతలూఁగుచు
నాప్రజ్ఞ యిది యంచు ననుకువారు

గీ॥ తలఁపఁదగ రట్టులయ్యు గ్రంథముల మొదల
దృష్టిపరిహారముగ వారికృతులఁ దలఁపఁ
గలుగు సత్కృతులకు నిలుకడ జగానఁ
గానఁ దలఁచితి తలఁతు నే లేనియెడల!

గీ॥ భామినుల కాదిభారతి భామినీవి
లాస మన్నను గవివాగ్విలాసమాట
వ్రాసెఁ బండితరాయలు భామినీవి
లాస మది నేటి కిట్లు వెల్వడియె జగతి!

ఓమ్.

అస్మచ్ఛ్రీగురుచరణారవిందాభ్యాం నమః.

శ్రీ భాస్యాయనమః.

# శ్రీ భామినీ విలాసము

చ॥ అతఁడు జయించు నిత్యము సమర్థుఁడునాఁగఁ బరార్థసంగతిన్
సతతము వీడు స్వార్థము, బ్రసక్తిఁగనుక్ గుణభూతజాతమం
దతులతదైక్యమున్, మనమునందునుదాత్తమునున్ మనోజ్ఞహా
గతిమహిమంబు నెవ్వఁడిలఁగాంచు స్వభావముగాఁగమిక్కిలిన్! 1

ఆ॥ వె॥ అతిపరిచయమున నగు నవజ్ఞయు ననా
దరముఁ గల్గు సంతతగమనమున
మలయపర్వతమున మంచిగంధపుఁ గట్టె
భిల్లకాంత కట్టె పుల్లఁజేయు! 2

గీ॥ అతిరుచిరమైన రుచి, శుచి యత్యధికము
తానుగా శంకరుఁడు వానిఁ దలనుఁ దాల్చెఁ
జంద్రు సర్వలోకానందు జూడఁజూచి
మొగము ముడిచెదవేల యంబుజిని! చెపుమ! 3

చం॥ అతులజగద్ధితప్రవణమైనది మానసవృత్తి, వాక్చమ
త్కృతియదిలోకమందుపమయెందునులేని దమానుషంబులౌ
కృతులునునాకృతు! మిగులహృద్యములార్యులకెందుఁ జూడఁబం
డితుల చరిత్రమెట్లు ప్రకటించుట? వాక్కునకందఁబోదహో! 4

గీ॥ అకట చుంబించెఁ దుంబి షడంఘ్రి నన్ను
మాలి యని మాలతీ యేల జాలిఁజెంద
నాల్గుకాళ్లకె పశువా ననంగ నితని
కారు కాళ్లాటనాయె నత్యర్థపశువు ! 5

గీ॥ అజ్ఞు డెవ్వండో కోఁతికి నఱుఁతఁ బెట్టె
హారమొక్కటిఁ జపలత నదియు దాని
నాకె వాసనజూచెను నమలె ముణిచి
చేసె విడ్డూరముగ నున్నతాసనంబు ! 6

చ॥ అధిపతివౌదు తోయముల కాకరమౌదువు రత్నరాశి కీ
వధికులకంటె బెద్దవభయప్రదుఁ డౌదువు శైలపాళి కీ
వధిగమియింపరాదనఁగ నక్కట నిన్నిఁక మీఁద నేరి స
న్నిధి నిలువందగున్ జనము? నీవె వచింపఁగదే మహోదధీ ! 7

గీ॥ అన్నివైపులవృక్షంబు లరసిచూచెఁ
గోకిలంబులనడిగెను గొసరికొసరి
చంచరీకంబు దానికి సంభవింప
దుపమ నినుఁబోల్ప మాకంద ! యుర్విలోన ! 8

గీ॥ అమితగుణవంతమైన పదార్థమేని
యొక్కదోషంబుచే నింద నొందుచుండు
నధికతరమయ్యుఁ దాను రసాయనముల
నుగ్రగంధంబుచేత వెల్లుల్లిపోలె ! 9

క॥ అరతేయి గడవలే దీ
హరిశిశు వుదయించి యుఱుమునటు వినినంతన్
ద్వర నంగములను ముడిచి యె
గురఁగాఁ బొంచుండెఁ దల్లికుఱువున వీఁకన్! 10

క॥ అరమోడ్చి లీలఁగను లని
దురించెద వదేల? శంక దోపకయుండన్
బరిణామ విషమమగును
మృగరాజవైరంబు నీకు గంధగజేంద్రా! 11

గీ॥ అఱచి ఘనుఁడుచల్లు నంబుకణంబులే
యాతురమునఁ గొనియెఁ జాతకంబు
దాత కాఱులాడఁ దద్దయునోర్చు న
నన్యగతికుఁడైన యాశ్రితుండు! 12

మ॥ అవిసెన్ సిగ్గున గుండె దాడిమకు, నైల్యంబబ్బె నేరేళ్లకున్
దవిలెన్ శూలముఖంబునన్ బనస, మానంబేఁచగాఁ, భీతిచే
జివరన్ దాగెనుసిల్లు గ్రుక్కుకొనుచున్ జెట్టెక్కె టెంకాయ, యీ
భువిలోనన్ ఫలరాజమామ్రముసముద్భూతంబుగాఖ్యాతిగా! 13

గీ॥ ఆకసముఁబోలు నీతను వద్దియేల?
నాణెమైనట్టి యట్టిరత్నంబు లేల
దప్పిఁగొనువారి నాలుకఁ దడపికొనఁగ
నుదధి! యీరాదుగాదె నీ యుదకమైన! 14

క॥ ఆనందమృగాళికి దా
వానలము సుశీలశాఖి కగు మదగజమున్
జ్ఞానప్రదీపవాతము
గానోఁగద యెందుఁబొందు కాపురుషునితోన్ ! 15

గీ॥ ఆపదలఁబొంది యేని మహాశయుండు
అకృతపూర్వమహౌదార్య మడరఁజేయు
నగ్నిబడియుఁ గాలాగరు వన్నిదిశలఁ
బఱపు లోకో త్తరంబగు పరిమళంబు ! 16

శా॥ఆలానంబునఁ గాలిసంకెలలు సత్యం తాంకుశాఘాతముల్
గాలన్ మావటివాఁడదల్చుచును లీలన్ దన్నుటల్ సింగమే
చాలన్ దాళగఁ జాలెనేనియు, నహా! జాలంబులై గాన నౌ
నేలా భద్రమదావళంబులు ధరిత్రీశాలి మోసాలలన్ ! 17

గీ॥ ఆశఁ జిరకాలముగ నిన్ను నాశ్రయించి,
కణమునను దనిసెడు చాతకంబు మాని
యూరకేటికి వర్షింతు వుదధిలోన
బుద్ధిమంతుఁడవయ్యు నంబుదుఁడ చెపుమ ! 18

గీ॥ ఆశ బంధింపఁ గలికోదయంబుదాఁకఁ
గోకిలం బాశ్రయించె నీ మోకమావి
పాకకాలాని కక్కటా కాకిమూక
దాని నెట్టంగ నిక నెట్లు? దానిబ్రదుకు ! 19

ఉ॥ ఇంచుకమోదమొందునొకొ యింపుగఁజిల్కలువల్కఁబిల్లి,హా
ర్షించునె? గంధసంపదకు సింగము కస్తురిలేడిజూచి, న
ర్తించుమయూరముంగనినఁబ్రీతుఁడెబోయఁడు?దుష్టులెప్డువ్యా
పించు ధరన్, గుణంబెఱుఁగు విజ్ఞుఁడు కోటికొకండు కల్గెడున్!

ఆ॥ వె॥ ఇంటనుండి తా మదేభంబునేనియు,
నట్టె మొసలి లాగి పట్టఁగలదు
రేవు దాఁటెనేని లావెల్లఁ జెడి బక్క
కుక్కచేతనైనఁ జిక్కిపోవు! 21

క॥ ఇరవగుఁగద యరవిందము
మరందధారలకు దానిమాని వృథా యే
మొరగించునంచు మరగెదు
ద్విరేఫ! బూరుగను వలతె? వెతలు గుడువఁగన్! 22

గీ॥ ఉడుగణపరీవృతుం డాతఁ డోషధీశుఁ
డమృతమయుఁ డెంతొ కాంతి గలట్టిశశియు
భాను నిలుజేరి తా సత్త్వహీనుఁ డగును
పరువుదక్కునె యేరికేఁ బరగృహమున! 23

గీ॥ ఉత్తియుఱుమును మెఱపె శరత్తునందు
ఉఱుమకయ కురియును వానతఱి ఘనుండు
కూయునే గాని దుర్జనుం డీయకుండు
చేయునే గాని సుజనుండు చెప్పకుండు! 24

గీ॥ వడిసిపోయెను తేనె లవంబులేక
గాలితాకున నాకులు రాలిపోయె
నిస్సిరో యిట్టి తరుణమందేని నీవు
మధుపమా! మాధవీలత మానవేల! 25

గీ॥ పైనఁ గరవాలధారల పగిదియయ్యెఁ
గోడె త్రాచులకంటెనుఁ గ్రూరులయ్యె
లోన దీక్షలద్రాక్షల కేని యొసఁగు
గురువులై మించు ధీరులు కొందరుంద్రు! 26

గీ॥ ఎంతగొప్పవారి యింతులే యూఁ గాక
నాతిజాతినీతిఁ నమ్మరాదు
రాజరమణి కలువ రామరామా! మధు
పాళిపాళిగూడి కేళిసలుపు! 27

ఆ॥ ఎవ్వరడుగ కిలకు హితమాచరించి య
మందముదము సుజనుఁ డందఁజేయు,
నెవఁడు పూజసేయు నిందుండు ముదమొంది
కలువకొలములకు వికాసమొసఁగు! 28

ఉ॥ ఏకుంజంబులనేని దూరుగద యెన్నేలేళ్ళుఁ గుందేళ్ళునున్
గేకివ్యూహము ముళ్లపందిగములున్ గ్రీడించి నిద్రింపగా
నాకాశంబు స్పృశించు వృక్షమది ధన్యంబౌను స్వచ్ఛాయలో
వీఁకన్ ఘర్మముఁ బాపిమత్తకరికిన్ విశ్రాంతిఁ గల్పించుటన్! 29

క॥ ఏజాడల రమియింపఁగఁ
దాఁ జనుగా కప్పు డపుడుఁ, దమిఁ బైకొనఁగా
నాజీనము మదిమఱవదు
రాజీవం బదిర భ్రమరరమణుని నెప్పుడున్ ! 30

శా॥ ఏ నివ్వేసగి మండుటెండలకు నెంతే నింకిపోవంగ నె
ద్దానిం జేరుదు రార్తులై పథికు లధ్వశ్రాంతులై యంచు డెం
దాన న్మార్గసరస్సు వంతఁగొని నిత్యం బింకుఁ దజ్జీవనం
బేనుత్యంబు; వృథాగదా యుదధియెంతే నీరమున్ దాల్చియున్! 31

క॥ ఏమందు నిన్ను ఖలుఁడ ! మ
హామతి ! గుణపక్షపాత మారా ! యొక్కం
తేమరక దివారాత్రము
నీ మదిలో సాధువులను నిల్పెదు వీఁకన్ ! 32

ఉ॥ ఏమియుఁ జేయనేరనివి యేల యులూకకపోతకుక్కుట
గ్రామము కాకిమూక యును, గందపుఁజెట్టును జుట్టుకొన్న యా
పాములఁదోలుఁ గేక యిడి ప్రక్కను నిల్చు మయూర మొక్కఁడే
యా మలయాద్రినందఱుఁ బ్రహర్షమునుఁ దరినొందవిందుగన్ !

గీ॥ ఏల యీచెట్టునకటంచు నాలవాల
మైనఁ జంపక ! యొక్కనాఁడైనఁ జేయ
నకట సిగ్గియ్యె నాకు నే డన్నిదిశలఁ
దావులం జల్లు నీదగు పూవులఁగన ! 43

గీ॥ కట్టుకొయ్యను బడియున్న గంధగజము
ఎలమి వేమందినే భరియింపఁజాలు
నిచ్చవచ్చిన యటు చరియించెనేనిఁ
గడుపునిండుటె కుక్కకుఁ గష్టమగును ! 35

ఉ॥ కన్నులుకాళ్ళు నెమ్మొగముఁగావిగనున్నవి యెవ్వఁడీవు హం
స,న్నిలయంబో?మానసము, శస్త్రములచ్చటనేవియా?సుధా
సన్నిభతోయముల్ కనకసారసముల్ మణులున్ సురద్రుమా
లున్నవి తీరమందు నట నున్నవె నత్తలు ? లేవటంచు బ
ల్కన్నగి గేలిసేసెను బకంబు లయారె మరాళభర్తనున్ !36

గీ॥ కపటదోషంబునంజేసి ఖలుని దూర
ముననె విడనాడుదురు కొంప ముంచునంచు
సోయగంబయ్యుఁ జూడ నపాయశంక
జనులు విషమున నాశీవిషంబుఁబోలె ! 37

గీ॥ కప్పురమున నాలవాలంబుఁ గట్టనేమి
యెఱువుఁగట్టంగ నేమగు మృగమదంబుఁ
గడవలఁదెచ్చి పన్నీటఁ దడపనేమి
యుల్లిపీడునె తనకు మున్నున్నగుణము ! 38

గీ॥ కమలినీ డెందమందేల కలతఁజెందఁ
గూళలగు కొంగ లేమేమొ కూసెననుచుఁ
బక్వమకరంద మర్మంబుబాగునెఱుగు
నీయళుల్ భువినుండ దీర్ఘాయువులుగ ! 39

గీ|| కమ్మవలపుల కాసించు గాడ్పుఁగూడఁ
దుమ్మెదంబలె నని యెంచకమ్మ తమ్మి!
పరుల కానందమునుఁగూర్చు పనికిఁగాదె
యడుగుకొనువాఁడు తానయ్యె నధికుఁడయ్యె! 40

ఉ|| కమ్మని నీ పరిమళముఁ గ్రమ్మెదు దిక్కులుపిక్కటిల్ల నం
దమ్ము మనోహరమ్ముఁ గనుదమ్ముల విందగు, నట్టులయ్యు నో
యమ్మక చెల్లి! వమ్ముగద యాశ్రమఫలప్రవరంబ! నీదు డెం
దమ్మది గ్రంథిలంబుఁ గఠినంబగుటన్ బలు మాటలేటికిన్! 41

కం|| కరజాగ్ర జాగ్రదుద్ధుర
వరశౌర్యముచేత మత్తవారణ మనుచున్
గిరిశిలలు రాల్చె నెవఁడా
హరి కామిష లేశమబ్బదా విధివశతన్! 42

చ|| కలకల నవ్వఁజూచెదవు కల్వల, మిత్రకరావమర్శనం
బుల నలరారె దీవు మధువుల్ గడు గ్రొత్తలు నూరు నీకు నే
వెలితియులే దికెట్టి శుభవేళలఁగాక తరంబె నీకు నో
జలజమ! షట్పదంబులకు నల్పముదండిగఁ దేనెదానమున్! 43

చ|| కలిగినవారిమోమయినఁ గానవు దబ్బరలిచ్చకంబులున్
బలుకవు వారిడాబుల వినంజన వెన్నడు నాసతోడ వా
రల నెనువెంటఁ బాఱవు కురంగమ! వేళలఁ బూరిమేసి వే
ళల నిదురింతు వెంత విమలంబగు సత్తప మేడఁజేసితో! 44

గీ॥ కాకవృకభేకకోకబకంబులార !
వినతిఁగావించి యాచించి విన్నవింతు
గోలఁ జేయకుఁ డొక్కింత జాలిఁబూని
కూయుచున్నది హాయిగా కోకిలంబు ! 45

గీ॥ కాకమా ! యేల పెంచెదు కోకిలమును
వట్టి యాయాస మిదియగుఁ దుట్టతుదకు
రెక్క లవి వచ్చినంతనె రేపు నీ మొ
గంబు నెఱిఁగిన యట్లైనఁ గానఁబడదు ! 46

ఆ॥ వె॥ కాకి యఱచుఁగాక వాకిట నేప్రొద్దుఁ
గావుకావు కావు కావుమనుచు
సరసుఁ డద్దివినునె సంప్రీతి వినుఁగాక
కోయటంచుఁ బలుకు కోకిలమును ! 47

ఉ॥ కానల సంచరించుచును గడ్డినిమేసెడు లేళ్ళబొడ్డులన్
దా నిడునంట కస్తురి విధాత వృధావధకై విమూఢతన్
దానిని దుష్టులౌ జనుల నాల్కలమూలములందు నుంచినన్
దాను మహోపకారియగు ధారుణిలోపల నెల్లవారికిన్ ! 48

గీ॥ కావ్యతత్త్వంబొకించుకేఁ గాంచఁగల్గు
వార లారయ నెందఱో లేరుభుపుని,
నెందు నెవ్వండుగలఁడు మరందమందుఁ
గలుగు మర్మమెఱుఁగ మధుకరుఁడుగాక ! 49

ఉ॥ కావిరి గ్రమ్మినట్టు లగుఁ గా విరిదమ్ములతోడ నద్దెసల్
దావమురీతి దేహమున దాహముగొల్పెడు గంధవాహముల్
గావియు మార్దవం బళుల గాసముగల్గిన యామ్రపర్ణముల్
నీవును లేనివేళలను నిక్కము కోకిలకున్ వసంతమా! 50

ఉ॥ కుత్తుకయెండ నే మిటులఁ గూసెదు కోయిల రేబవళ్లు నీ
తత్తరమేల తమ్ముఁడ వృథాశ్రమ మీ చిగురాకుముక్కకై
సత్తువఁ దేల్చి యిచ్చునె? రసాలము తానుఫలంబుఁ, జూచు ను
న్మత్తతఁగాకిఁగోకిలముమర్కటపాంథులనేకసమంబుగాన్! 51

క॥ కులమూ, శీలము, రూపము
యళు లెందున నతిశయించు? నైనను నీ పి
ల్లలఁబోలెఁ బెంతువానిన్
నళినీ! నీ గొప్పఁదనమనఁదగు నిదియున్! 52

గీ॥ కువలయామోదగుణగణగుంఫితులగు
సమలమతులకుఁ గోపంబు నందగించు
భువనసమ్మోహనామోద పూర్ణమైన
కుంకుమపుఁ బువ్వు చేదును గొమరుమిగులు! 53

క॥ కొట్టినఁ గోసినఁ గాల్చిన
గట్టిగనొరసినను వంత గలుగ దొకింతే
నట్టి తులఁ దూఁచగుంజన్
బట్టఁగరానట్టి యార్తి బంగరునకగున్! 54

ఆ॥ వె॥ కొండెగాని నోటఁ గోడెత్రాఁచునుఁ బెట్టె
నాల్కయను మిషమున నలినభవుఁడు
దాని కాటువడిన వానిని బ్రతికింప
మందు మంత్ర మెందు మహిని లేదు! 55

గీ॥ కొండెగాండ్రింట ముఱికి గా కుండులెల్ల
మంచివారల కేనియు మానసములు
పువుల పొడివహియించు న ప్పవనుఁడేని
దుమ్ముఁ గొట్టుకొనం డె మార్గమ్మునందు! 56

కం॥ కొందుబిసకందముల నా
నందంబునఁ దిరుగుచుండు నళినదళముల౯
బిందెదకుఁ జేయు నీరము
నెందుల కిట హంస! వీడె దెఱుఁగగ౯ జెప్పుమా! 57

గీ॥ కోకిలా! యొంటిఁ గానలోఁ గూయ కోయి
కోయని మనోహరముగ సంకోచ ముడిగి
తమకొలమువాఁడ వీ వను తమినిఁ గాక
కటికకాకులు నిన్నెడ్డా కసిమసంగు! 58

గీ॥ కోఁతులొనరించు సభలలోఁ గూరుచుండఁ
గొమ్మలే తగు మృదులాసనమ్ము లగుట
దంతనఖరాగ్రవిక్షతుల్ దగిన యాతి
థేయము, సుభాషితమ్ము చీత్కృతియె సుమ్ము! 59

ఉ॥ క్రమ్ముచు మంట నల్దెసలు గాల్చెడు నట్టిదవానలంబు వృ
క్షమ్ములఁ దీగెలన్ బొదలఁజాలఁగ వాడ్చుచునుండ శైలబృం
దమ్ముల కొమ్ములందున వృథాబహుధాజలధారలేల కుం
భమ్ములఁ గ్రుమ్మరించెదవు వారిద! నీకిది శ్రీమదంబొకో !60

శా॥ క్రీడల్ సల్పుము, స్వేచ్ఛగా దినుము నీరేజంబులన్, మున్గినీ
రాడన్ బొమ్మికశైలనిర్ఝరముతోయంబందు, నెంతే దమిన్
జోడుంగూడుము కరేణులన్ గరములన్ ముద్దారలాలింపు పో
రాడన్ మాత్రముఁ గోరకుంము మెద సారంగంబ!
సింగంబుతోన !61

గీ॥ క్రొత్త పూగుత్తులఁ జరించు మత్తభృంగ
మార! సంపంగి మూర్కొన, దది మనోహ
రంబుగాదొకో? తా విహారం బెఱుఁగదో?
యింత బలవంతమానొకో! యీశ్వరాజ్ఞ! 62

గీ॥ ఖండితానేత్రకంజాలిఁ గావినింపు
పాండితిన్ దాల్చి సకల దిక్ప్రాంతములకు
మండనంబై వెలింగెడు చండభాను
కరము లవి సాఁకుగాక జగంబుఁ గరము! 63

చ॥ ఖరకరునెండవేసఁగినిఁ గ్రాఁగియు, నెట్టులో దీర్ఘమైన వా
సరముల నోఘనుండ! నినుస్వాంతమునందుఁదలంచి త్రోసె, నో
చరమయి దైవయోగమున జల్లున నీ వడగండ్ల దానిపైఁ
గురియ ననుగ్రహింప నెటకుంజని చాతక మేరి నేమనున్ !64

గీ॥ ఖలుఁడు సజ్జనతూలరక్షణమునందు
ససమశూరత్వ మొందు హుతాశనుండు
పరుల దుఃఖాగ్నిఁ జల్లార్చ్చపనికి వాఁడు
పవనుఁ డాతనివర్ణింప నెవఁడు భువిని ! 65

క॥ ఖలు లీయిలఁగుశలులు సా
ధుల కయ్యెడు మేలుచెఱుప దోషరహితులఁ
దెలియకయుండఁగఁ జిలువలు
నిలువునఁ బ్రాణములు దీయ నిపుణములుగదా ! 66

ఆ॥ వె॥ ఖలుఁడుచేయుఁ బాపకర్మంబు, దాని దు
ష్ఫలము సాధుజనుల పైఁబడును
రావణుండు రామరమణిని హరియింపఁ
గడలి కకట ! కలిగెఁ గట్టుపాటు ! 67

శా॥ ఖ్యాతంబౌ భువనత్రయంబునను నీ గంధంబు శైత్యంబు లో
కాతీతంబు, దిగంగనాంగణగతంబౌ కీర్తి, యుష్మద్గుణ
వ్రాతం బెన్నికఁ గన్నదయ్యు నకటా! వ్యర్థంబు శ్రీఖండమా!
నీతోఁ జేరఁ భుజగంబులుండివిషవహ్నిజ్వాలలఁ గ్రక్కుటన్! 68

గీ॥ గగనమున దివ్యభవనముల్ గట్టుఁదివురు
జలనమునఁ జిత్రములు వ్రాయు సలిలమందుఁ
దోయమున స్నాన మాడించు వాయువులను
నీచులను సాధువులఁ జేయ నెగడునతఁడు ! 69

గీ॥ గండకండూతి మత్తవేదండములకుఁ
బాపు సింగంబు లేరీతిఁ జూపుఁబో ప్ర
తాపసంపదఁ జిటికకుఁ దద్దఱిల్లి
యట్టి హారిదంతముల కేగు హారిణములకు! 70

క॥ గుంజన్మధుకరములు దమ
మంజులముగ నడవిఁబాడ మది సంకోచం
బుం జెంది నమ్రితఁ దల
లంజేరిచె భూమి దరుకులంబని తలఁతున్! 71

గీ॥ గుణములేమి మేలు? గుణగౌరవం బేల
కాల్పనొక్కొ చూడఁ గావనమునఁ
జెట్లవెన్ని లేవు? శ్రీఖండవృక్షంబొ
కండె యగునుగాక, ఖండితంబు! 72

గీ॥ గుణవిదులఁజెంది గుణములో గుణము లవియ
యౌను దోషంబులుగ గుణహీనుఁజెంది
స్వాదుతోయభవములయ్యు వాహిను లవి
నోటి దరిఁజేర్పరాదు మున్నీటిఁజెంద! 73

క॥ ఘనకార్యములనుజేసితి
వనుపమ మగు యశముఁగంటి యావజ్జీవం
బును దీవనలొసఁగెద మో
యనుగుంజెలి! నిన్ను మఱవ నది మావశమా! 74

గీ॥ ఘోరతరమైన యట్టి కాంతారమందుఁ
బంచమశ్రుతి కోకిలా! పాడఁబోకు,
గుంపులై వచ్చి నీదగు కొంపమీద
మాలకాకులుపడి పెద్దగోలఁజేయు! 75

ఉ॥ చక్కని యా విశాలమగు శాల్మలిపుష్పముఁజూచి, పండ్లనున్
జక్కగనుండు నిట్లియని స్వాంతమునన్ దలపోసి, చిల్కతాఁ
బెక్కుదినాలు వేఁచి సలిపెన్ దప మబ్బినదేమి? దూదిలోఁ
గ్రుక్కనకాయ లద్దియును గొట్టుకపోయెను గాలిగొట్టగా! 76

ఉ॥ చందన మన్యనందనము సానలరాయిపైఁ దగ్గియేని గ
డ్డందిని దానికీషుగఁ గడిందిగ నావులు పాలునిచ్చు; దే
ళ్లందలిఁజంపి వృద్ధిఁగను, లోకమునందునఁగుక్షిలో మృతిన్
బొందియు మక్షికల్ వమనమున్ బొనరించెడు తిన్న
యన్నమున్! 77

గీ॥ చందనద్రుమము భరించు సర్పములను
దీపములు దాల్చుఁ దలను మషీపటలము
ముచ్చుఁదగిలించుకొనెఁ జందమామ మేనఁ
గువలయేశుండు ధరియించుఁ గొండెకాండ్ర! 78

గీ॥ చాతకమునకు దాహంబు చాలఁగలుగఁ
జొక్కమైనట్టి నీరొక్క చుక్కదొఱకె
దైవయోగంబుచేత వాతంబు విసర
నదియు వదనమునఁబడక యవలఁబడియె! 79

గీ॥ చాలుగట్టిన నీల భృంగాలిలీలఁ
జాలఁగాఁదాల్చు నొక్క రసాల మలరు
దనుకఁ గోకిలమా! వనాంతరమునందు
విరసమైనట్టి దివసముల్ జరపుమెట్లా! 80

గీ॥ చిత్తశుద్ధిఁగూర్చి చిరపాపములఁ బాపి,
దుష్టవృత్తులెల్లఁ దొలఁగఁ జేసి
భూతదయను బెంచి భువి సాధుసంగం బొ
సంగ జాలు నఖిల మంగళములు! 81

గీ॥ చినుకురాల్చక యుఱిమెదు ఘనుఁడ! వ్యాకు
లంబుఁదాల్చిన యీ చాతకంబుఁ గనుము
కటకటా! విధిఁ బడమటిగాలిఁ దోల
నీర మద్దియు నీవు నింకేరి కెవరో! 82

కం॥ చిరకాలమడంగిన నా
స్వరమున జీవంబుఁ బోయవచ్చుఁగా మధుఁ డా
దరమున నని కోకిల మది
మురియఁగఁ గుఱిసేసె శరము బోయం డకటా! 83

గీ॥ చిరవిశేషరూఢశిక్షచేఁ బత్రానఁ
గుసుమములను వ్రాసికొంద్రుగాక
వాని కెటులవచ్చు వాసన? వానిలో
భ్రమరకుల మదెల్లు ద్రావురసము! 84

గీ॥ చివురుటాకులు నాకులుఁ బువులుఁజూచి
తెలిసి రిక్తతఁ జెలికాఁడ! తెలివిమాలి
ఫలము లాసించుకొని చెంతనిలిచెదేల
పండినను జేఁదె కాదె యీపాడువేప! 85

మ॥ జలజాతాసనురాణివాసమున నైశ్వర్యమ్ముసర్వమ్ము లీ
లలుగాఁదోఁచఁగఁ జాలునేర్పరుల ప్రోలన్ వేత్తలౌవారిపం
చలలో నెంగిలి కూతలేయుకొనువాచాటుల్ విజృంభింపఁ బ
క్షులపిల్లల్ ఫణికిన్ గరీంద్రమునకుం గుండేళ్ళు సింగాలకున్
దలపైఁగుక్కలున్ బదంబునుపవింతా! చూడనేడెల్లిటన్!

మ॥ తనకై తా ధనమున్ ధనాధికులయొద్దన్ గొన్నయవ్వాని యా
ననమందెంతయునైల్యమున్ గనుట వింతా? వార్థిలో నిన్ని నీ
ళ్లనుదాలోకహితార్థమై కరుణదాల్పన్ బూనుకొన్నట్టి యా
ఘనుఁడే నిల్వన నల్లనై చనుట నిక్కంబౌచుఁ గన్పట్టగన్!

గీ॥ తనువు నిలువెల్ల ధవళమై తనరనేమి
బయటఁబడియుండు హంసలు పద్మములకు
మధుపములు లోన స్వేచ్ఛగా మసలుచుండు
నింతటిదె సుమ్ము జగతి శ్రీమంతులగతి! 88

గీ॥ తరుకులంబుల కాంతినిఁ దగ్గఁజేయు
జగతి జంతువులకుఁ గూర్చు సంకటంబు
హిమసమూహంబుఁ బైని వహించినావు
దేని కాసించి నీవు భవానిజనక! 89

సీ॥ తాన కౌశలమెఱుఁగని గానపటిమ
మానసంపద లేనట్టి మానవపతి
దానహీనంబులైనట్టి యేనుఁగులును
జ్ఞానమెఱుఁగని యతియు జగాన సములు! 90

ఉ॥ తావులకెల్ల మాళినిఁగదాయని కస్తురి! నీవు లోనహం
భావము పెద్దదాల్చు టది భావ్యమె? నీకటు లబ్బియున్న నె
త్తావినఁగాదె కొండగుహ దాఁగిన దీనుఁడు నీదు తండ్రికిన్
జావుఘటింతు వీ వతనిజాడ కీరాతులకెల్లఁ దెల్పుచున్! 91

ఉ॥ తీయనివానిలో మిగులఁ దీయనిదై పొగడొందు నీ ఫలం
బేయెడఁ బక్షులుండినవె? యెద్దెసఁ జాటెనె నీ యంశంబు నీ
కోయిల లేఁజివుళ్ళతిని కోయని పంచమసుస్వరంబులన్
హాయిగఁబాడి నిన్ దెలుపదా? దెసలెల్ల రసన్ రసాలమా! 92

గీ॥ తుంగభంగంబు లాభీల భంగినెగయ
ఘోషమొనరింతు వుదధి! నీ గోలకాల!
దారిఁజోయెడు జనులు నీ తీరమందు
వెదకుచుందురు బావి నే వదనమొంద! 93

క॥ తుమ్మా! నీకడ నేమి ఫ
లమ్మా! పుష్పమ్ము యాకులా! కంటకముల్
గ్రిమ్మిన నీకడ కే మే
మిమ్మంచును జేరువార మే పేరాసన్! 94

గీ॥ చివురుటాకులు నాకులుఁ బువులుఁజూచి
తెలిసి రిక్తతఁ జెలికాఁడ! తెలివిమాలి
ఫలము లాసించుకొని చెంతనిలిచెదేల
పండినను జేఁదె కాదె యీపాడువేప! 85

మ॥ జలజాతాసనురాణివాసమున నైశ్వర్యమ్ముసర్వమ్ము లీ
లలుగాఁదోఁచఁగఁ జాలునేర్పరులప్రోలన్ వేత్తలావారిపం
చలలోనెంగిలి కూతలేఱుకొనువాచాటుల్ విజృంభింపఁ బ
క్షులపిల్లల్ ఫణికిన్ గరీంద్రమునకుం గుందేళ్ళు సింగాలకున్
దలపైఁగుక్కలునున్ బదంబునుపవింతా! చూడనేడెల్లెటన్!

మ॥ తనకైతా ధనమున్ ధనాధికులయొద్దన్ గొన్నయవ్వాని యా
ననమందెంతయునైల్యమున్ గనుట వింతా? వార్థిలో నిన్ని నీ
ళ్లనుదాలోకహితార్థమై కరుణదాల్పన్ బూనుకొన్నట్టి యా
ఘనుఁడే నిల్విన నల్లనై చనుట నిక్కంబౌచుఁ గన్పట్టగన్!

గీ॥ తనువు నిలువెల్ల ధవళమై తనరనేమి
బయటఁబడియుండు హంసలు పద్మములకు
మధుపములు లోన స్వేచ్ఛగా మసలుచుండు
నింతటిదె సుమ్ము జగతి శ్రీమంతులగతి! 88

గీ॥ తరుకులంబుల కాంతినిఁ దగ్గఁజేయు
జగతి జంతువులకుఁ గూర్చు సంకటంబు
హిమసమూహంబుఁ బైని వహించినావు
దేని కాసించి నీవు భవానిజనక! 89

గీ॥ తాన కౌశలమెఱుఁగని గానపటిమ
మానసంపద లేనట్టి మానవపతి
దానహీనంబు లైనట్టి యేనుఁగులును
జ్ఞానమెఱుఁగని యతియు జగాన సములు! 90

ఉ॥ తావులకెల్ల మాళినిఁగదాయని కస్తురి! నీవు లో నహం
భావము పెద్దదాల్చు టది భావ్యమె? నీకటు లబ్బియున్న నె
త్తావినఁగాదె కొండగుహ దాఁగిన దీనుఁడు నీదు తండ్రికిన్
జావుఘటింతు వీ వతనిజాడ కిరాతులకెల్లఁ దెల్పుచున్! 91

ఉ॥ తీయనివానిలో మిగులఁ దీయనిదై పొగడొందు నీ ఫలం
బేమెడఁ బక్షులుండినవె? యెద్దెసఁ జాటెనె నీ యంశంబు నీ
కోయిల లేఁజివుళ్లతిని కోయని పంచమసుస్వరంబులన్
హాయిగఁ బాడి నిన్ దెలుపదా? దెసలెల్ల రసన్ రసాలమా! 92

గీ॥ తుంగభంగంబు లాభీల భంగినెగయ
ఘోషమొనరింతు వుదధి! నీ గోలకాల!
దారిఁ బోమెదు జనులు నీ తీరమందు
వెదకుచుందురు బావి నే వదనమొండ! 93

క॥ తుమ్మా! నీకడ నేమి ఫ
లమ్మా! పుష్పమ్మ యాకులా! కంటకముల్
గ్రిమ్మిన నీకడ కే మే
మిమ్మంచును జేరువార మే పేరాసన్! 94

గీ॥ తెంపుమీఱి మృగేంద్రమందిరముఁ జొరగ
ద్విరదముక్తాఫలంబులు దొరకుఁగాని
నక్కబొక్కలు దూరంగఁ జిక్కుదూడ
తోకడెక్కలు నస్థులు దోలుముక్క! 95

ఉ॥ దంతి మదాంధభావమున, దానముగోరు ద్విరేఫపాళినిన్
జెంతకుఁ జేరనీక చెవిచేటలఁ దూరముఁదోల వానికే
మెంతయు శోభతక్కుఁ దనకేమును జెక్కుల, భృంగపాళి ని
శ్చింతఁ జరించు నింక వికసించిన పద్మవనాంతరంబులన్ ! 96

శా॥ దప్పిన్ గన్నులు తూర్పుఁద్రిప్పు, చెదమోదం బౌ చకో
రాల్ గనన్
విప్పన్ గల్వలు మోములన్, మరుఁడుమార్వన్ లాగఁగా,
మానినుల్
తప్పుల్ చేసిన నాథులన్ సయిచి, చెంతన్ జేర్ప నూహింపఁగా
నప్పా! యిప్పుడ? మబ్బుగప్పు సమయం బయ్యారె
యబ్జాసనా! 97

శా॥ దానోద్రేకచలద్విరేఫయుతముల్ దంతుల్ భయభ్రాంతిఁగా
లూనన్ లేవెట,దొర్లుచుండునెట,సద్యోముక్తముక్తామణుల్,
ప్రాణాపాయమునొందినంతటనెసింహాంబాగుహోద్వారమం,
దీనా డక్కటఁ నక్క లొక్కమొగి నెన్నేఁ గూయఁగా
నాయెఁగా! 98

ఉ॥ దీనుల పైరులెండగఁ మదిన్ గరుణింపక కొండలందు, నెం
తేని యుదారభావముఁ బ్రతిష్ఠ యొనర్చెదు, దుర్మదంబునన్
బూని, మహోన్నతిన్ ఘనతఁబొందితివెంచుచు, దోయవాహ! యూ
హా! నలుదిక్కులం దెలియనౌ, భవదీయ వివేకపాకముల్! 99

గీ॥ దూరమునఁజూచి బూరుగఁ గిర, మంబు
జంబులంబోలు పూలు, ఫలంబు లురువు
లంబరం బంటు నెత్తుఁ, గాలంబు వేఁచి
యాశ్రయించియు నరిఁగె నిరాశఁజెంది! 100

కం॥ దూరీకృతాన్యలౌకిక
సౌరభ సురభూజకుసుమసహవాసము చే
కూరియు, వేఱొకసుమముం
గోరెదవే!, యేమి నీదు గుణమందునళీ! 101

గీ॥ దైవవశమునఁ గుటజమా! దరికిఁజేరు
మధుకరునిఁ జేయఁదగ దవమాన మెపుడుఁ
దేనెతో నిండియుండి యెంతేని మెఱయు
నీరజములకుఁ గడుమాననీయుఁ డతఁడు! 102

గీ॥ జాలివేసంగిలోఁ దోఁటమాలి! నీవు
చిలుకరించిన నీటిచేఁ గలుగుపుష్టి
కడవపోతగ జడివాన పడెడుతఱిని
ఘనుఁడు కల్గింపఁగలఁడె వృక్షముల కరయ! 103

కం॥ ధరనెల్లెడలన్ ధారా
ధరమా! పూరింతు వారిధారల నాసాం
తరమున నీ చిఱుపిట్టకు
బరువా? పూరింప నాల్గు వానచినుకులన్! 104

క॥ ధీరధ్వానము లుడుగుము
నీరద! నెలకడుపు నాకు, నీయార్పులకున్
వారణశంకన్ దుముకు న
వారణ, నాజఠరమధ్యభాగమునందున్! 105

క॥ ధీరులు సుగుణోదారులు
పారద మటు మూర్ఛమృతియుఁ బడసియుఁ గడుఁ జే
కూరుతు రుపకారంబులు
దా రెంతవిపత్తునొంది తల్లడపడియున్! 106

శా॥ నమ్మంజేయుచు జంతుసంతతిని బ్రాణమ్మేనకా! గొందు లో
కమ్మందొక్కఁడనంచమందమగు శోకమ్మంద కోబోయ! స్వ
చ్ఛమ్మా క్షేత్రములందు భూపతుల యాస్థానంబులన్
సాధు బృం
దమ్ములన్ వేఁచెడుగాఢచిత్తులుభవత్సాదృశ్యమున్ దాల్చుక
క్షమ్మం దెందఱు లేరు గా, కరయ నిక్కాలంబునందున్
ఖలుల్! 107

ఉ॥ నాలుగుదారులందు గగనంబునఁ బక్షులు బాఱ నింక భృం
గాలి రసాలకోరకములందున నిల్కడఁగాంచె, నీవు నీ
లీలఁ గృశింప నోహ్రదమ! లేశము నిల్వఁగఁజావులేని యి
మ్మీలకు, నెట్టిదుర్గతులు, మీఁదటఁగల్గునో? యకట్క
టక్కటా! 108

గీ॥ నింగి విహరింప నిఖిలవిహంగకులము
లిచ్చవచ్చిన తావుల నెల్లకడలఁ
జిలుక! పంజరబంధంబుకలిగె నీకు
మంచిమాటల ఫల మిదే! యెంచిచూడ! 109

మ॥ నినువెన్నంటిన చిత్రరూపులను మన్నింపంగదే మమ్ములన్
జన దెన్నండును వీడ, వీడుటయె నీ సంతోష మానేనియున్
విను మాకేమిఁక కేకి! హాని యదియూ నీకే సఖా! మాకు నిం
త నరేంద్రావళిమాళిసీమలలలిం గల్గుం సుఖావాసముల్!110

గీ॥ నిర్గుణుండు ప్రకాశింపనేరఁ డెందు
నెంతయాడంబరముఁ జేసి యేని నిజము
పైకిఁజూడంగ నెంతయో బాగుమీఱు
శాల్మలీవృక్షమట్టుల జగతిలోన! 111

గీ॥ నీచమైపోతినే యని నీమనమునఁ
గూపమా! యెన్నఁడును నీవు, కుందఁబోకు
మధికసరసంబు నీ హృదయంబుఁ జూడఁ
బరగుణగ్రాహివై, యిలఁ బఱగు దీవు! 112

క॥ నీచరిత మోరిఖలుఁడ వి
వేచించి వచించువాఁడ వేత్తలమోౖలన్
ఛీ చాలు నీదుచందము
నీచా! యెటు మండనేమి నేఁదలఁచెదనే! 113

ఉ॥ నీచులవేడఁ బోదు పరునిన్ శరణంబని చూడఁబోదు సం
కోచము వీడఁబో దొరులకున్ దనదుర్దశ నించుకేనియున్
సూచనసేయఁబో దెచటఁ జూడని మేల్మిగుణంబుఁగల్గు నీ
యాచకు నాశ్రితున్ జలదమా! కరుణింపుము చాత
కంబునున్! 114

క॥ నీరక్షీరవివేకము
నేరిచియును హంసరాజ! నీవె తడసినన్
ధారుణి నేడుకులవ్రత
మేరికిఁ బాలించువార లితరులలోసన్ 115

గీ॥ నీరజదళాశ్రియముఁగన్న నీటిబొట్టు!
ముత్తియము నేలయూరింతు పొలుపుమిగిలి
చేతఁబట్టి పరీక్ష నిన్ జేయరాదు
మాత్రికమునోడ నీ కేటి మచ్చరంబు! 116

ఆ॥ వె॥ క్షీర మెందులేదు నీరజాలంకృతం
బళికులంబులకు బ్రిహార్థ మొసఁగ
నట్టులయ్యు నదిర! యంచలతేనికి
మానసంబుపైన మానసంబు! 117

గీ॥ నీరజంబులసేవించి నిర్భరముగఁ
దీరజములైన కుటజముల్ గోరెదేని
జంచరీకమ ! సహజమౌ చంచలత్వ
మెటుల గెలువంగఁ జాలెదో యెఱుఁగఁజాల ! 118

గీ॥ నీరుభేదించుకొని పైకి నిర్గమించు
టంతియే తమ్మిమొగ్గ కృత్యంబు పిదప
వాసనయు విచ్చుటయు లచ్చివాసమగుట
దినకరకరగ్రహణఫల మనిరి ఘనులు ! 119

ఉ॥ నీవికసించు రేకులను నిస్రుతమౌ మకరందధారలన్
ద్రావెడు భృంగరాజి మధురంబుగఁ బల్కుట కేమి? నీదు నె
త్తావి యపేక్షలేకయె సదా జగమెల్లెడఁ జల్లునట్టి స
ద్భావముఁదాల్చు గంధవహు బాంధవ మన్యము
పుండరీకమా ! 120

కం॥ నీ వుద్భవమందితికద
పావనమౌ వింధ్యమందు భావ్యంబే ర
ధ్యావారిలోనఁ గొనఁగా
నీ వెం తెండినఁ దరంగిణీ! పరికింపన్ ! 121

గీ॥ పత్రపుష్పఫలంబుల భరముఁ దాల్చు
వాతశీతాతపంబుల వ్యథ వహించుఁ
బరసుఖార్థంబు నాత్మ నర్పణముసేయుఁ
గొలుతు సద్భక్తి దాతలగురువుఁ దరువు ! 122

ఆ॥ వె॥ పద్మబంధుఁడుండఁ బద్మనాభుండుండఁ
బద్మజుండునుండఁ బద్మయుండఁ
బాపఫలమదేమొ పరిశుద్ధమౌ పద్మ
ములకు మంచుబాధ తొలఁగదుకద! 123

గీ॥ పరిమితజలంబుఁజూవె కుంభంబుఁ దాఁపుఁ
గుంభసంభవుఁ డంభోధిఁ గ్రోలె లీల
మంచిజన్మంబుఁ గాంచుచు మించునొకఁడు
తండ్రినింగూడఁ దన చరిత్రంబుతోడ! 124

చ॥ పరుషముగాఁగ గర్జనము పాంథ! వినంబడ మ్రోల, నేల కా
తరతయొకించు కేనిఁ గొనఁ దాపము లోకులకెల్లఁ బాప సు
స్థిరమగు దీక్షఁబూని తనజీవన మప్పనికొప్పగించు న
ప్పరమదయాళుఁడౌ ఘను ప్రభావము ముష్ వినలేదె?
మిత్రుఁడా! 125

గీ॥ పరుషభాషలు వలుకుచు గురువు లెవనిఁ
గసరుచుందురొ వారలే ఘనతఁగాంత్రు
పరిక్ష లరుగంగ వడి సానఁబట్టఁ బడక
నరపతుల మౌళిపై మణుల్ వరలవుకద! 126

గీ॥ పరుల నుపసర్పణముసేయు పని ననంత
చింత యను ఘోరదావాగ్ని శిఖలలోన
నెందుఁ గందనిడెందమ్ము లెలమిఁదాల్చి
పాదపంబులు చల్లఁగా బ్రదుకుఁజూవె! 127

గీ॥ పరులగుహ్యంబు లెన్న గోపనముసేయు
గుణమయము సర్వజనులచేఁ గోరఁబడును
సజ్జనుం డిల రమ్యవసనమురీతి
ఖలులు చెడఁగొట్టుదురు వాని నెలుకలవలె! 128

గీ॥ పరుల కుపకృతిసేతయే ప్రకృతియైన
సుజనుఁ డనుమాట మధురమై సుధనుబోలు
నంబునిధిఁబోలుఁ దన్మానసంబు విమల
శారదాచంద్రచంద్రికాసమము యశము! 129

గీ॥ పరువుగల ప్రాణియొక్కఁడే పక్షిచాత
కంబు మనుగా కహో! చిరకాల మద్ది
ప్రాణములనైన వీఁడు పిపాసచేత
నాకపతిఁగాక లోకుల నడుగఁబోఁడు! 130

గీ॥ పర్ణసముదాయమంతయు జీర్ణమయ్యె
బండ్లుఁగూడను రాలె నీ యెండవేఁడిఁ
దిరిగి కరమరుదుగఁదాల్పుఁ దరుణిమంబు
మాధవా! నీకుకరుణ నీ మావిమోఁక! 131

మ॥ పలుమా రేపున మారుఁ డాత్మభుజదర్పం బేర్పడన్ జెప్పి వే
ల్పులమ్రోలన్ ద్రిపురారిపై విడువ నమ్ముల్ నాకపుంగొమ్మలి
మ్ములుగ్రమ్మంగనుపూలమాలికలసంపూజించునమ్మైభవో
జ్జ్వలఫాలానలకీలకాహుతిగ భస్మంబయ్యె నయ్యయ్యయో!

కం॥ పాటీరమ ! నీదగు పరి
పాటిన్ మెచ్చుకొనఁగలఁడె పటిమ యొకనికిన్
గాటముగ నూఱఁబడియున్
బాటవమునుఁ బరిమళమును నరుల కొసఁగెదా ! 133

గీ॥ పాడవే కోకిలా ! గీతి పంచమమున
మాన మేటికిఁ దాల్చెదే ? మావిమోకఁ
గాకులెల్లను మూఁకలై క్రిమ్మికొనఁగ
నేమొ నీగుణ మిచ్చట నెవ్వఁ డెఱుఁగు ! 134

ఉ॥ పాడఱె గంధనాగములు భగ్నముసేయఁగ గొంత,మంచునన్
మాడెను గొంత,భీష్మముగమండెడు గ్రీష్మపుటెండ పెల్లునన్
బూడిదయయ్యె నీయడవిఁ బూర్తిగ, నేడనొ చిక్కి తావులన్
వేడుకఁజల్లు చెల్లెడల వింతలుగొల్పు లవంగవల్లికిన్
నేఁడిదెమూఁడెఁ జే టకట ! నిర్ఘృణదావహుతాశకీలలన్ !

కం॥ పారంబు పరము రుచులకు
సారస్వతజలధిమథనసంభూతంబున్
ధారుణిఁ దావినవారి క
పారముదం బొసఁగు నాకవన మమృతంబై ! 136

గీ॥ పారిజాతపరీమళపరిచయంబు
గల్గునందాకఁ జుమి యిట్లుఁ గాళ్ళుపడఁగఁ
జెట్టుఁజెట్టునుఁ బొడపొదఁ జుట్టిచుట్టి
వెతలఁబడుచుండు నీమధువ్రతము తమిని ! 137

ఆ॥ వె॥ పాలఁబోలె గొప్పమేలులెన్నియొ క్రోలి
కాంచ కించుకేని వంచకుఁడయి
ప్రాణములనుఁ దీయుఁబగఁబట్టి ఖలుఁడు కా
కోదరముల కతఁడు సోదరుండు ! 138

ఆ॥ వె॥ పంకశంక నిన్నుఁ బామరుల్ ద్రోయఁ గ
స్తూరి నీదుమది విచారమేల
భూమిపతులు లేరె పుడమిలో నిన్నుఁ బూ
జించి మేనిపై ధరించువారు ! 139

ఉ॥ పంతముతోడఁ గాకులు నృపాలబలంబున గోకిలాళితో
బంతులుదీరి విఁదుల నవారణఁద్రావ రసాలసార మే
మంతయుఁదీరెనేమి ? శ్రవణామృతమౌ నటు పాడుకాకి వా
సంతికవాసరాల సరసంబుగఁ గోకిలమట్లు పాడునే ! 140

గీ॥ పాండువర్ణయు మఱి రజోవతియు నగుచుఁ
గంటకప్రకరంబుచేఁ గ్రాలు మొగలి
నెట్లు సేవింపఁబోదు ? వొక్కింతసిగ్గు
మాలి రోలంబ ! ఛీ! యభిమాన ముడిగి ! 141

ఉ॥ పించెము, కేకఁబోలె, నిక వీనులకుంబికమట్లు లింపుగాఁ
బంచమసుస్వరంబునను బాడున, పల్కున కీరమట్లు, రా
యంచలు మంచునున్ శశియు నట్టుల యత్తనువెల్లవెల్లయౌ
కాంచనపంజరంబునను గాకినిబెట్టుట కేమిహేతువో ! 142

శా॥ పిల్లీ! గర్వముఁజెందఁబోకు మెద భూభృద్రత్న గేహాంతరం
బెల్ల న్నీదని స్వేచ్ఛగాఁ దిరుగు చుర్వీశాళిపట్టాభిషే
కోల్లాసంబుల నూరికిం బయట గానున్నట్టి గున్నేనుఁగే
చెల్లున్ మంగళమండనంబునకు చీచీ ని న్నెవం డెంచునే!

క॥ పెద్దవి కొండలు వానికిఁ
బెద్దది యిల దానికంటెఁ బెద్ద దజాండం
బద్దిర! దానికిఁ బెద్దలు
పెద్దలు చలియింపకుంట విలయమునందున్! 144

గీ॥ పెద్దలగువారిమాటలు పెదవిదాఁటి
వేగముగఁ బైకి నెన్నండు వెడలిరావు
వచ్చెనేనియు మరలవు వ్యర్థమగుచు
నేన్గుదంతమ్ములట్టుల నేపుమీఱి! 145

క॥ ఫలములలో దళములలోఁ
గల భేదం బరయుశక్తిఁ గలవా ఇలలోఁ
గల రేమి దాన? దేనిన్
మిళిందమునకన్న నెన్న మేటియుఁగలఁడే! 146

గీ॥ ప్రభుపరిగ్రహ మొందేనిఁ బ్రాయికముగ
ఖ్యాతినొందుట కిద్ధర హేతువుగద!
శంఖములులేవె? జలధి నసంఖ్యములుగఁ
బాంచజన్యంబు ప్రఖ్యాతిఁబడసె నొకఁడె! 147

ఆ॥ వె॥ ప్రీతిఁ జేరు నళికి మూతిముడుచుకొంచు
సాదరముగఁ దా వొసంగవేనిఁ
దామరసమ! యేమి దాన దానికి హాని
ప్రాతతోడనుండఁ జూతవనము! 148

మ॥ బలవంతుండు మహానుభావుఁడు జగత్ప్రాణుండు చేరంగ నో
దల లామ్రాదులువంచి కోకిలశుకధ్వానంబులన్ జేయఁ గుం
డలఁ గల్గున్ మెడఁదాల్చి నిక్కెదవు శుంఠా! వంగవింతేని, పె
ద్దల కేలోపము లేదు; తేలె నిట నీతత్త్వంబె తాళద్రుమా! 149

ఉ॥ బాలశశాంకుఁ షుండఁదగుపట్టిన దుత్తుర! ధూర్త! ప్రీతి నిన్
దాలిచినంత నేమగును? వయ్యముతేఁడు తమంబువీడునే?
చాలగఁబొంగునే యుదధి? చంద్రశిలాతలముల్ ద్రవించునే?
శ్రీలు చకోరముల్ గనునె? చెల్వుగవిచ్చునె కైరవంబులున్!

ఆ॥ వె॥ బురదలేక మెఱయు సరసులు ధరలోన
ఖలులులేక వెలుఁగుఁగద! సదస్సు
కావ్యముల్ సెలంగుఁ గటువర్ణములులేక
విషయసక్తిలేక వెలయు మనము! 151

గీ॥ భృంగములు పూల, పైన విహంగములు, ప్ల
వంగములు శాఖలందు, భుజంగము లిటు
మూలము, భజించుఁ జందనభూజమునకుఁ
బరుల కుపకృతియేకదా! ప్రకృతికృతికి! 152

కం॥ బెకబెకలాడును బంకో
దకమున్ భేకంబు త్రావి దర్పం బొక యిం
చుకలేక చూతరసమున్
బికంబు పానంబుఁజేసి ప్రియముగఁ బాడున్! 153

గీ॥ మత్తగజకుంభముననుండు ముత్తియంబ!
మాంసరుచిఁబడి సింగంబు మానుఁగాక
గుంజములఁదాల్చు చెంచులు గొనరుగాక
రాదు లోపంబు నీ మహార్ఘతకు దాన! 154

గీ॥ మత్తమాతంగతుంగకుంభములపైనఁ
గన్నుఁబెట్టుక సమయంబుఁ గాచియున్న
మృగమహారాజు గాంక్షింపఁ డెన్నఁడేని
లేడిపిల్లను జెంతనే యాడుచున్న! 155

మ॥ మదనిష్యందికపోలశోభితములౌ మాతంగముల్ దిక్కులం
దుది నెందో చరియింప విందుము కరేణుల్ జాలికిందావు ; సా
మ్యదశన్ జెందవులేళ్లికెందునిలఁ బ్రఖ్యాతిన్ మృగేంద్రుండుచూ
పఁదగున్ దీక్ష్ణనఖాళినిస్తులమహాపాండిత్యసందర్భముల్! 156

క॥ మదమెక్కి చక్రవాకము
గదియఁగ రాకున్న నేమి? కలుగదె శోకం
బెద నమ్మి వలచి తమితో
సదా భజనసేయ నమృతసాంద్రా! చంద్రా! 157

గీ॥ మధువుఁ ద్రావితి కడపితి మాపు లిచట
నంతయును మఱచితి భృంగ! యింతలోనఁ
గాంతి యొక్కింతదఱుఁగ హేమంతమందుఁ
దిరిగిచూడ వ దేలొకో సరసిజమును! 158

గీ॥ మరణమైనను మేలను మానఘనుఁడు
తన గుణోత్కర్ష మెన్నఁడేఁ దఱుఁగనీఁడు
నారిపోనైన ననలుండు గోరుఁగాని
యొల్లఁ డొక్కటనైనఁ దాఁ జల్లఁబడఁగ! 159

క॥ మలయజమా! నీ మహిమము
నలవియె పొగడంగ నెవనికైనను విసమున్
వెలిగ్రక్కెడు ఫణులన్ బరి
మలపవనోద్గారములను మనిచెద వౌరా! 160

గీ॥ మలయపర్వతమందున మొలచెనేనిఁ
జందనంబౌనె వెదు రదే జూడఁజూడ
లోన సారం బొకింతేని లేనివానిఁ
జేవఁగూర్పఁగలం డొకో! దేవుఁడేని! 161

గీ॥ మలినుఁ డీ వౌదు వనురాగమహిత యదియు
వదరెదవు నీవు వికసితవదన యదియు
జపలుఁడవు నీ వ దత్యంతసరసహృదయ
భ్రమర! పద్మిని నేమని పాసిపోదు! 162

ఆ॥ వె॥ మల్లెతీఁగెలందు మాలతీలతలందు
భ్రమణములను సలుపు భ్రమర! చిరముఁ,
గాని చంపకముల కాననమ్ములయందు
స్నేహపూర్ణమనముఁ జేయ కెపుడు! 163

గీ॥ మాలతీ! యేలఁ దాల్చెదు మానముద్రి
మంజులంబుగఁ బాడ ని మ్మధుకరుండు;
దాతృవరములు నిర్జరతరువులు శిర
సా వహించును వీనిని సాదరముగ! 164

మ॥ మును పా మానససారసాకరమునన్ ఫుల్లారవిందమ్ములం
దునఁబుష్పాళ్ళనుఁగమ్మనౌజలములందున్ బ్రాయమెవ్వానికిన్
జనె, నాయంచలతేఁడు నేఁ డెటుల నుండ న్నేర్చు నీ భీమని
స్వనకృద్భేకనివాసపల్వలమునన్ బంకోదమధ్యంబునన్! 165

శా॥ ముల్లోకంబుల కెక్కు దాన మిఁక నంభోరాశి యుత్పత్తి; నీ
యిల్లా! నందనమౌర! సౌరభమనన్ హృద్యంబు దేవాళికిన్;
జెల్లంబో! సురభూజమా! వలచి యాచింపంగ నిన్ జేరువా
రెల్లం దుల్యులటంచు నెంచెదవుగా కేవాఁడు నీసాటియే!166

గీ॥ మూఁడునాలుగుకణములే వేఁడుఁ జాత
కంబు దాహంబుకోఁబ కంబుదంబు; నతఁడు
నంబువులచేత నించు విశ్వంబునెల్ల
నహహ! మహనీయులకు నింతయౌనె యీవి! 167

క॥ మృతులాభేచ్ఛయుఁ గృపణుని
కితరుల కీ నిచ్చ చెడిపె కింటియతనిపై
మతి పాములతాల్మియు దు
ర్మతిచెల్మియు ధాతసృష్టి మహి నెఱుఁగుదుమే ! 168

ఆ॥ వె॥ మెఱుఁగుపురుగు మెఱయు మిహిరాంశుఁ డుదయించు
వఱకె రాత్రియందు భాస్కరుండు
దూర్పుదెస నొకింత దోఁచిన యంత ఖ
ద్యోత మేడ ? యేడ ? శీతకరుఁడు ? 169

చ॥ మొగలిఫలించునే? పనసపూయునె? పూలుఫలాలు నాగవ
ల్లిఁగలవె? యొక్కటన్‌గలుఁగు లే!యొకదానికిమేలు;దానిచేఁ
బాగడికగల్గునే ? బుధులు పూజయొనర్తురె? సర్వతోముఖం
బుగఁ గదళీ! ప్రసిద్ధిఁగడుఁబొందితినీదగుసాటియేదిఁకన్ !170

ఆ॥ వె॥ మొల్లమగునుగాక మొగలిపూవునఁ దావి
దానిచెంతఁ జేరఁ దగదు నీకు
నొక్కబొట్టు తేనె చిక్కదు పై పెచ్చు
నోట దుమ్ముఁబడును తేఁటికాన ! 171

ఉ॥ మంచిగుణంబు లేటికి సమార్జనఁజేయుదు మంచివాఁడ ! మే
లంచుఁదలంచి తేని వినవయ్య ! వచించెద మంచిమాట; శో
భాంచితమై మనోహరమునైన సువస్తువు లేవి వాని భ
క్షించుచుఁదాఁగ శేబరమిసీ! కలిపెంచుచునుండునిత్యమున్ !

గీ॥ మంచిదానవయ్యు మలయజమా! మంచి
వార లేరివలనఁ జేరరాదు
నిన్ను నాద్విజిహ్వుల న్నిత్యమునుఁ దాల్తు
వీవు నీదు గొప్ప నేమి చెప్ప! 173

శా॥ మంథానవ్యథనోర్చి నన్యులకునై మర్మంబులున్ నొవ్వఁగా
సంధుల్ వీడఁ దుపానుగొట్టినను నిచ్చల్ నిల్చు మర్యాద, లో
నం ధాత్రీధరముల్ భరించు జగముం దన్పున్ బయఃపూర్తిచేఁ
గంధిన్ దొడ్డదిగాగ నిన్నిటను వక్కాణింతు రన్నింటిలోన్!

గీ॥ యశ మను సుగంధమునకుఁ దాలశునుఁ డతఁడు
శమహిమమునకుఁ దా హుతాశనుఁ డతండు
కరుణ యను విరులపాలి కాకస మతండు
గలుగు నొక్కఁడు సుజనదుఃఖలుఁడు ఖలుఁడు! 175

కం॥ యాచింప కిచ్చు సుఖముల
యాచించినవారి కీక యఖిలంబుఁ సం
కోచంబు లేకఁ దోఁచుఁ
చీచీ! విధనేఁత కెందు శృంఖల మేదీ! 176

ఆ॥ వె॥ రాతిబండపుట్టు జాతియెంచఁగఁ గొయ్య
చెలిమి చిలువతోడఁ జితరి మట్టు
లయ్యు మహిమఁ గంటి వద్దిరా! మలయజ!
స్వగుణజాలగౌరవమునఁ గాదె! 177

మ॥ వనపాలుండు సమంబుగాఁ దరువులన్ భావించెనే కాని తా
ఘనకారుణ్యముతోడ నీపొగడమొక్కన్ జూడఁ జాలం డట
య్యనుశీఘ్రంబుగ మొగ్గవొడ్గగనె యోహోహోదిగంతంబులె
ల్లను సౌరభ్యముచేత నయ్యదియె రోలంబార్భటుల్ నించెడిన్!

ఉ॥ వాసనఁ జూచి ముగ్ధఁగొని పల్మరు నాకుచుఁ జప్పరించి తూ
తూసరసంబుగాదనుచుఁ ద్రోసెభువిన్నినుఁగోఁతియంచు, నా
యాసము మాను మానికమ! అంతరసారవిలోకనమ్ము పే
రాసను రాతఁ జూర్ణమగునట్టులఁ గొట్ట దదే శుభంబులే!

కం॥ వినినంతఁ గటువు లగుఁ జు
మ్మనవరతపరోపకారు లనఘులు పెద్దల్
వినుచు సుబోధంబులు గన
ఘనౌషధము లట్లు సుఖముగావించు నొగిన్! 180

చ॥ విమలసరస్సునందుఁ జని, వెన్నునిహస్తమున న్నివాస, మా
కమలకు నాలయంబవుదు, గంధమొ దేవమనోహరంబు నా
కమలమ! సద్గుణంబు లివి కల్గియు నింకను గొన్ని తాల్చె నె
య్యమున ద్విజోత్తమున్ పరమహంసను గాంతు వ దెంత
వింతయో! 181

గీ॥ వీథి నీరెల్ల గంగాప్రవిష్ట మగుటఁ
దీర్ఘ మగుఁగాదె దేవ! భూదేవతతికి
ఏనికేని జగాన మహానుభావ
సంగ మౌన్నత్యహేతు వనంగఁ దగును! 182

గీ॥ వృథగఁ జాతక ! యెగిరెదవేల ? యంబు
దంబు గా దది, యొక మదేభంబుసూవె;
యీదు కొంచెమునేని భవాదృశులకు
మహిని మాతంగదానంబు మధుపతతికె ! 183

క॥ వేదాంత మెంతఁ జదివిన
సా దగుట య దెట్లు? దుష్టజనుఁ డెంతయుఁ బూ
ర్ణోదధి మునింగి మెత్తన
గాఁ దా మైనాకుఁ డగుటఁ గల్గెనె తలఁపన్ ! 184

గీ॥ వ్యాసుఁ డగుఁగాక గౌతముఁ డగునుగాక
యల పతంజలి యగుఁగాక యెలమి నెవ్వఁ
డెఱుఁగకుండును సాహిత్య మెట్టిఁడేని
వాఁ డనర్హుండు గొన నాదు వందనంబు ! 185

శా॥ వందిత్వంబును బూని యేనికొఱకై పాండిత్యముఁ మాని దే
నిందక్కోర్చుకొనంగ డెందమునవేనింగాదో యాస్థానమం
దుందంటాల్వడినిల్వ వాఁడు ఖలుఁడై తొల్లింటిమేల్దోఁచి కీ
డుం దే నెవ్వనితోడ నే మనుచు నెట్టుల్ నేఁడు తెల్పందగున్!

గీ॥ వంశభవుఁడయ్యుఁ దా గుణవంతుఁడయ్యు
సాధుసహవాసముననె పూజ్యతను గాంచుఁ
బొందునే మహిమము సొరబుఱ్ఱలేక
వల్లకీదండ మెన్నఁడే వసుధలోన ! 187

గీ॥ సకలగుణములు గల్గు నాజాడఁ జూడ
కళులు పరిమళహీనమౌనట్టి ధూర్త
ముఁ దమి జుంబించు నని గుందఁ బోకు చంప
కంబ! మధుపాయులకు వివేకంబు కలదె! 188

గీ॥ సజ్జనుఁడు శాంతిఁ దనకు నాశంబు గలుగు
తరుణమందైన విడువఁడు పరులహితము
నఱకిననుఁ దన్ను నౌర చందనపుఁ దరువు
పరశుముఖమున కొసఁగును బరిమళంబు! 189

గీ॥ సరళపికముతోడ సహకారములఁగూడి
యుండఁజేసి మంచియోగ మీని
ధాతచేఁత రోఁత దానిదా? యీతప్పు
కాకి కూయుఁగాత కాఱుకూఁత! 190

ఆ॥ వె॥ సాధువులకె దక్కు సజ్జనులధనంబు
దుర్మతులకు దొఱకు దుష్టధనము
శుకపికములు దినును జూతఫలంబులు
బలిభుజులకు వేపపండ్లు దక్కు! 191

ఆ॥ వె॥ సాధుసంగమంబు సమకూడ నద్దాని
పుణ్యఫలముచేతఁ బ్రోవఁదగును
తరువు లెన్ని లేవు దారిలో నిట్టటుఁ
గల్పతరు వదెందుఁ గానరాదు! 192

గీ॥ సార మొకరూపెసుమ్మ కల్హారములను
సౌరు మీరెడు చిత్రికాసారమునకు
నీరసంబును నిర్గంధ మౌర! భ్రమర!
దానియాసలు మాను వృథాప్రయాస! 193

మ॥ సుడిగాలిన్ బిరుసెక్కి దిక్కులుపడిన్ శుష్కించెలోకంబు ప్రా
జ్ఞుఁడుగాఁ డీ వనపాలకుం డినుఁడనన్ దుర్వారుఁడై మండు నె
ద్దడివేళన్ సకలంబుఁ జంపుటకునై దార్కొన్న సంపంగి కె
క్కడఁ దెచ్చెన్ విధి నిన్నుఁ దోయదమ! చిల్కన్ బై సుధా
సారమున్! 194

మ॥ స్తన్యంబుంగొనుసింగపుంగొదమ! వేదండభ్రమన్ గ్రూరదృ
గ్విన్యాసంబొనరింతె యెల్లదెసలన్ బ్రీతిన్ త్రిలోకాళిహృ
జ్జన్యంబౌ పరితాపమార్పుచును విశ్వశ్రేయమున్ గూర్చు ప
ర్జన్యుం డానవనీలభాసురుఁడు ధీరధ్వానముల్ చేసెడున్! 195

మ॥ స్థూలంబౌ దృఢబద్ధమూలమొకటన్ దోరంబులౌ కొమ్మలిం
కాలంబంబు దురాపమౌ నగము వృక్షాధీశ! భీతిల్ల నీ
కేలా? యైనను గూర్చునాదుమదిలో నెంతేనిసంతాపమున్
జ్వాలాలీవలయంబు ఘస్మరము దుర్వారంబు దావాగ్నియే!

మ॥ హరిపాదాబ్జసపర్య తీర్థము కడున్ స్వచ్ఛాత్మయే రత్నమౌ
విరియున్ ద్వైతతమిస్ర మేది విన పృథ్వీన్ శాస్త్రమౌ నద్దియౌ
దరమున్ సేమముగూర్చునాప్తుఁడగుఁజూ! తత్త్వావబోధంబుదు
స్తరదుఃఖప్రదవాసనాపటలమే శత్రుండగున్ మిత్రమా! 197

గీ॥ హాలాహలమును ద్రావును
కాలానలచుంబనంబుఁ గావించు మహా
వ్యాలముఁ గౌఁగిటఁ జేర్చున్
లాలింపఁగ నెంచు నెవఁ డిలన్ దుశ్శీలున్ ! 198

శా॥ నీరేజాక్షుండు నిద్రపోవు నెచటన్ దిగ్దంతులున్ మున్గు బెం
పారున్ దేనఁ దిమింగిలప్రభృతమత్స్యంబుల్ గిరీంద్రంబు లా
ధారం బెయ్యది వారిదంబులకు మార్తాండామృతాంశుల్ లలిన్
దోరంబౌనటు మున్గి లేతు రెట నీతోయం బపేయం బనన్
బారావారమ ! నీకు నద్ది యొకలోపంబౌనొకో! యారయన్!

గీ॥ దోసిటం గల్గు పువ్వులు కేల్దోయి కొక్క
సమయమున సమముగ సువాసన లొసంగు
నదిర ! సుమనస్సులకుఁ బ్రీతి యగును వామ
దక్షిణంబులఁ దుల్యంబు తథ్య మరయ ! 200

గీ॥ సటలు విదలింపకున్న గర్జనము సేయ
కున్నఁ గుధరంబునకు శోభ నొసఁగు మిగుల
సింగ, ముట్టలసేయ నేనుంగు వశమ ?
నెత్తిపై నోరుపెట్టుక మొత్తుకున్న ! 201

గీ॥ ఇట వసంతము హేమంత మిట నటంచు
నిరుదారలమధ్యమునఁబోలె హృదయ మిట్టు
నట్టుఁ గొట్టుకలాడఁ గాలాన దళికిఁ
గుందమందున మఱియు మాకందమందు ! 202

గీ॥ తోఁటయాసల మొదలంటఁ దుంచు కింశు
కమున నే మొనరించు శుకము ల దెంత
యెత్తు పెటిగిన నొత్తుగా నిప్పురుపెట్ట
నెంతపూచినఁ గాచిన నేమియైన ! 203

గీ॥ సార మది భూగతంబా నుశీరమునకు
వేళ్లతోడఁ బ్రిభంజన ! పెఱుకు దానిఁ
బరిమళము లెల్ల దెసలను బరపు మాల
తీలతనుమాత్రి ముట్టకు జాలిఁబూని ! 204

కం॥ స్థూలముగా మూరముగా
నీలముగా నున్న దానినిఁ దానార్థుల్
రోలంబంబు లిభం బని
చాలం బరువెత్త నదియు సైరిభ మయ్యెన్ ! 205

గీ॥ మంచివాఁ డౌదువే నీవు మంచివారి
గోష్ఠులకు నెక్కుమాత్రి నో కొండెగాఁడ
మూతవృషాగ్రిమున నెక్కి కూఁతపెట్టఁ
గాకి పొందు నొకో కలకంఠపదము ! 206

గీ॥ మృగమదమ ! గర్వమొందకు మించుకేని
పరిమళ మ్మొక్కఁడే నీదుపస యగుఁ జుమి !
చలువ, నిర్మలతయుఁ, బరిమళమును, సుకు
మారతయుఁ గల్గుఁగాదె కర్పూరమందు ! 207

గీ॥ వానతఱి పోవు నీ వెల్లువలును బోవు
శాశ్వతం బేది తటిని! విశ్వంబులోన?
దరినిఁ బెఱిగిన తరువులఁ ద్రొరలఁద్రోయు
పాతకము నీకు నిల్చు శాశ్వతముగాఁగ! 208

గీ॥ చండభానుకరంబుల నెండియెండి
దావదహనంబునను వడఁ దగిలి మిగిలి
నిలిచి యున్నట్టి వృక్షముల్ జలధరంబ!
జీవనముసేయు ని విచ్చు జీవనముల! 209

గీ॥ మధురముగఁ బల్కు ద్విజవరు మఱియు మత్త
మధుపమును మాధవుండు సమముగఁ బెంచు
సజ్జనుగుణంబు ఖలునిదోషంబు జాతి
హీనునకు వేఱుచేసెడు నిచ్చు యున్నె! 210

గీ॥ వలదనము మేము నిన్ను నో వానవాఁగ!
గంగవెల్లువలోనఁ బడంగఁ బోవఁ;
దగదు సుమి! నీ కదెన్నఁడు దానిముందు
ప్రకటనము చేయఁగా నీ తరంగలీల! 211

కం॥ శరదిందుబింబ మెఱుఁగని
యరవిందము జన్మ మగు నిరర్థక మకటా!
విరిదమ్మి సొగ సెఱుంగమి
నిరర్థకము చందురునకు నిక్కము భవమున్! 212

గీ॥ చతురుఁ డవు నీవె కావె యో చంచరీక!
వెన్నెలలు గాయఁగాఁ గైరవిణి రమింతు
కమలబంధుండు వెలుగ నాకసమునందు
నంబుజినిఁగూడి హాయిగా నలరుచుందు! 213

కం॥ కాలోచితముగ సొగ సగు
పూలెన్నిటిఁ దరులు ధరణిఁ బూయు నెచట నే
నీలాగు నశోకమునకుఁ
బోలెన్ దోహదము గలదె భూజంబులకున్! 214

గీ॥ వెండికొండట బంగారుకొండ యంట
నచట వృక్షంబు లెయ్యవి యవిగ నుండు
మలలతేఁ డగుఁ దలపంగ మలయ మచట
ముసిడి వేపయుఁ జందనంబులగుఁ జువ్వె! 215

చ॥ అనునయ మొప్పఁ బెంచెము శిఖాభరణంబుగ నొక్కఁడిమ్ము నా
కననది యేల యిచ్చెదు శిఖావళ! హామపదంబు గుండెమీఁ
ద నిడుచుబోయవాఁడదయతన్ నినుఁదన్నుచు నున్నవన్నిలా
గిన విధిలేక నీ వతనికిన్ సకలం బపు డిత్తుగాని లే! 216

గీ॥ ధాత వక్రింప నెటు లాపదలు తొలంగుఁ
గర్కశం బగు కైవర్తుకరము తప్పి
పడియె వలలోన మఱల నప్పాటు తప్పి
కటకటా! మీను పడియె బకంబునోట! 217

గీ॥ స్వస్తి యగు నీదు విద్రుమవనములకు న
మో౽స్తు నీ మణులకు నీకు నుదధి! మాకు
నొదవినట్టులె సకలసంపదలు చాలుఁ
జంపక మిగిల్చె నన్ను నీ జలచరములు! 218

ఉ॥ అంచ దినాంతమందుఁ జనె నధ్వపరిశ్రమపాసి శ్రాంతినిన్
గాంచఁగ నెంచి కాకబకకంకకులం బవి దాని, మూఁగఁగా
నెంచి హసించి పక్షముల నిట్టటులాగుచు గేలి సేసె; హా!
క్రించుల యాశ్రయంబునఁ జరింపఁ బరాభవ మెంతవారికిన్!

ఉ॥ కాకులమూఁకలోపలఁ బ్రకాశము నొందదు హంస యశ్వము
న్నాబ్రికటకీర్తి రాసభసభన్ గన దక్కట! నక్కగుంపులో
నేకడ వన్నెకెక్కఁడు మృగేంద్రుఁ డదెంతటిపండితుండునున్
వీఁకఁ గనం డొకించుకయు విద్దె నెఱుంగని మూఢపాళిలోన్!

గీ॥ పాలునీరు వేఱుపఱచెడి నీ బుద్ధి
యెందుఁ బోయె హంస! యిప్పు డిందు
కళను జూచి భ్రమిసి కాసారవారిలోఁ
గమలనాళకాంక్షఁ గదియఁ బోదు! 221

గీ॥ సింహనఖముక్తములు రక్తసిక్తమౌక్తి
కములు పరిణతబదరీఫలము లటంచుఁ
జెంచుది గ్రహించి జాడించి చెఱువునీట
నట్టె యటఁ బారవైచె నయ్యడవిలోన! 222

ఉ॥ చాలఁగ నింత యీ సలిలసంపద యుండఁగ డస్సి డప్పితోఁ
దూలినవారి కీ విపుడు ఘోరముగా వడి నీ రొసంగఁగాఁ
జాలవయేని యో హ్రదము! చండమయూఖుని మండుటెండల
న్జాలఁగృశించునాఁడొసఁగఁజాలుదువెవ్వరి దాహశాంతికై !

శా॥ నీ తేజాప్తుఁడు పశ్చిమాద్రిపయి నగ్నిజ్వాలలన్ జిక్కఁగా
సారంగంబు పిపాసనాస మధు వాస్వాదింపఁ గంజంబులో
దూరెన్ సంజలనందు బంది యగు టెందున్ సుంత చింతింపకే
యారా!యిష్టఫలార్థులైన రసికుల్స్వాపాయ మూహింతురే!

గీ॥ వంగవారాంగనలచూపులం గల సిరి
కోడి ధైర్యంబు సాదగు లేడి వీడె
పిరి గుబ్బల కోడి కుంభిని మదించు
మూఢుఁ డోడియు గరువంబు వీడఁబోఁడు! 225

ఉ॥ ఎత్తగు నారికేళము మఱెంతలు కాయలుఁ జూచి యాఁకటన్
దత్తర మంది నోటఁగల ధాన్యపుకంకిని వీడి కాయపై
మొత్తెను జిల్క దాన ఫలమున్ గనఁజాలమికాక యక్కటా!
తుత్తుము రయ్యె ముక్కు మహిఁదొందరగాండ్రవివేకమింతెకా!

మ॥ ఒకచో నిర్ఝరముద్భవించియొకచో నున్నాముకొన్నాళ్ళహో
వికచాంభోజ! మృగీవిలోచనలకున్ విందావతంసంబనై
తి కదే! నాచను నీచనామమున నర్తింతున్ గటా! పామరీ
ప్రకరాంఘ్ర్యాహతమైననీటఁబడిదౌర్భాగ్యమ్మునన్ దమ్ముఁడా!

ఉ॥ ఓసికవిష్టపుష్టతను లొందు ద్విజావలి యుండు నిండ్ల నే
కోపముతో నులూకములు గొట్టి నఖంబుల ఱెక్క లూడ్చ స్వ
చ్ఛాపగఁ దమ్మితూండ్లె దినునట్టివివేకను, రాజహంసలన్
బాపురె! గాంగనీరమును బాయు నొకించుక కల్కబారినన్ !

ఉ॥ ఏల చతుష్పథాన జనియించితి? సాంద్రములైన నీడలన్
గ్రాలెద వేల? యెప్డు మధురంబగు పండ్లను దాల్తువేల? నీ
మూలమునన్ దరుప్రవర! మూఢెనుష్కటులోర్చుకొమ్మ పాం
థాళి భవచ్ఛిఖం గొని ప్రహారముచేసినఁ బండ్లు రాల్చెనన్.

ఉ॥ చంపకచందనంబులను జంపఁ గరీరముఁ బెంపఁ గాకిఁ గా
వింపగ రామచిల్కఁ బికవిప్రముఖాళి సధఃకరింపఁ గొ
న్నింప ఖరంబులన్ గరులఁ బెట్టి తులన్ గపురంబుఁ బత్తిఁ దూ
పింపను నెంచు సీమలకు వే యొనరింతును వేయిదండముల్.

చ॥ చినుకులుగాఁగ గర్జనముసేయుచు నంబువులిచ్చు నద్దియున్
దనతటి వేచువారికిఁ బ్రదానముచేసెడువేళ నల్లనౌ
దనవటుపైనఁ దెల్లఁబడుఁ దాఁ గడులాఘవమొందుమాటి కీ
ఘనుఁ డొక దాతయే నృపశిఖామణి వీరరసాశ్రయాగ్రణీ!

మ॥ జనియున్ప్రాభవ మిప్పుడేకదర ఝంఝామారుతా
యొండొ రెం
డొనెలల్ నీ వికనుండు దిప్పటికె బిట్టుంగూల్చినా వెన్నియో
వనవాటంబులు వాపికానికరముల్ వట్టెన్ గదా! దిక్కులున్
బెనుధూళింబడి దుమ్ముకొట్టుకొనె నబ్బ! చూడునీదెబ్బకున్.

ఉ॥ పోతము దుస్తరంబగు సముద్రము దాటఁగఁగల్గు దీపికా
వ్రాతము చీఁకటిం జిదుము వాతములేనపు డుండు వీవనల్
శాతసృణిన్ మదేభమును జక్కఁగఁ దిద్దఁగవచ్చుఁగాని యా
ధాతకునేని చేతగునె తన్పఁగ దుర్జనుచిత్త మెన్నిటన్. 233

ఉ॥ నీముకుళోద్భవంబుగని నిత్యము నిన్నళు లాశ్రయింప నీ
వేమియుఁబల్కవవ్వి భ్రమియించు ఫలంబులబై టుఁగీటముల్
నీ మొగమేనిచూడకయె నీదుఫలంబుల మోదమందునో
మామిడిచెట్ట! చెట్టయునుమంచి నెఱుంగ నెఱుంగవించుకేన్.

మ॥ జలముల్ గొంచెము డిగ్గియన్ బిలము కాసారంబుకో నేటెము
న్కలుషితంబులు, స్వాదుశీతములు గంగానీరముల్ శౌరియ
ప్ములబుట్టె న్లవణాబ్ధియు న్మునికి గండూషించుమాత్రంబు మా
నులు దీనంగద చాతకంబు లెపు డానుంబైని మేఘాంబువుల్.

మ॥ నిలువ న్నిల్చెదు, పోదు పోయినమఱిన్ వీక్షింప వీక్షింతు చే
తలనంతఃపురకీర మెట్టటు మణిస్తంభాన ఛాయాశుకం
బ! లలిన్ జేయగనేర్తు వన్నియును దివ్యంబైనవాగ్ధోరణిన్
బలుకుల్ కర్ణరసాయనంబగునటుల్ మాట్లాడగానేర్తువే.

ఉ॥ అంబర మంచునింగి హరియంచును గప్పయు మర్కటంబు దా
కంబు ద్విజంబటంచు భుజగంబును భోగియటంచుఁ బాము
నంబని యేన్గుచెక్కల గనంబడు నీరు నిరర్థకంబుగాగా
డంబుగ నిట్టిపేరుల బడాయికిఁదాల్తురు కొందఱిద్ధరన్. 237

శా॥ ఓరీ ధుత్తూర! పాడుగోడపయి నేదోమూల జన్మించి బం
గారంబుంబలె గాంచనం బను సమాఖ్యంగాంచి మెల్లంగ న
గ్గౌరీనాథుకిరీట మెక్కి మదిఁ జుల్కంగాఁ గళాపూర్ణు నౌ
రౌరా! చూచెదు పూర్వవృత్తమునురవ్వంతేఁ గనంబోవుగా!

శా॥ సీకుఁ నిర్మితిమర్మముల్ దెలియునేనిఁ బాకసంపత్తి మృ
ద్వీకామాక్షికమర్మనిర్మథనకృద్దీక్షఁ సుధామాధురిఁ
నీకావ్యమ్మును మమ్ముఁబోంట్లయెదుటన్విన్పింపుమో మిత్రుఁడా
కాకున్నఁ స్వకృతాపరాధమటు నిక్కంబోను పై కెన్నడున్.

శా॥ పాలావజ్ఝుల నాగభూషణకృపాపాంగాప్తసద్యోగవి
ద్యాలంబంబున వ్రాయఁగల్గితిని హృద్యంబైన పద్యంబులఁ
బ్రాలేయాచలసేతుమధ్యకవిరాడ్వాఙ్మండనంబైన శ్లో
కాలఁ బండితరాయకల్పితములఁ గల్పాంతసంస్థాయులన్.

ఇది శ్రీమదమృతానందనాథగురునాథచరణారవిందమిళింద,
దంటుకులవార్ధిచంద్ర, వేంకటప్పయ బుధేంద్రతనూభవ,
సరసకవిరాజ, పండిత, వైద్యరాజ, సాధుబుధవిధేయ,
సుబ్బావధాని నామధేయ ప్రణీతంబైన ఆంధ్ర
భామినీవిలాసంబున ప్రథమాశ్వాసము
సంపూర్ణము.

---

ఓ మితి శివమ్.

---

శ్రీరామ.

శ్రీ భాస్కరాయ నమః.

# శ్రీ భామినీవిలాసమ్

## మూలశ్లోకాః.

శ్లో॥ పదార్థవ్యాసఙ్గా దుపజహ దధ స్వార్థపరతా
మభేదై కత్వం యో వహతి గుణభూతేషు సతతమ్
స్వభావా ద్య స్యాంతః స్ఫురతి లలితోదాత్తమహిమా
సమర్థో యో నిత్యం స జయతితరాం కోఽపి పురుషః. 1

శ్లో॥ అతిపరిచయా దవజ్ఞా
సంతతగమనా దనాదరో భవతి
మలయే భిల్లపురంధ్రీ
చందనతరుకాష్ఠ మిన్ధనం కురుతే. 2

శ్లో॥ రుచి రతిరుచిరా శుచిత్వ ముచ్చైః
శిరసి ధృతః స్వయమేవ శంకరేణ
కమలిని! మలినీకరోషి కస్మా
న్ముఖ మిద మిన్దు ముదీక్ష్య లోకకాన్తమ్.  3

శ్లో॥ అన్యా జగద్ధితమయీ మనసః ప్రవృత్తి
ర న్యైవ కా ఽపి రచనావచనావలీనామ్
లోకో త్తరా చ కృతి రాకృతి రార్యహృద్యా
విద్యావతాం సకల మేవ గిరాందవీయః. 4

శ్లో॥ కిం మాలతి! మ్లాయసి మాం విహాయ
చుచుంబ తుంబీకుసుమం షడంఘ్రిః
లోకే చతుర్భి శ్చరణైః పశు స్స్యాత్
స షడ్భి రత్యర్థపశు ర్న కిం స్యాత్ ? 5

శ్లో॥ హారం వక్షసి కే నాపి
ద త్త మజ్ఞేన మర్కటః
లేఢి జిఘ్రతి సంక్షిప్య
కరో త్యున్నత మాసనమ్. 6

శ్లో॥ తోయానా మధిపతి రాకరో మణీనామ్
శైలానా ముభయపదం మహాన్ మహద్భ్యః
అగ్రాహ్యో యది భవసి త్వ మేవ తావత్
కోను స్యా జ్జగతి తదా జనావలంబః. 7

శ్లో॥ పృష్టాః ఖలు పరపుష్టాః
పరితో దృష్టాశ్చ విటపిన స్సర్వే
మాకంద! న ప్రపేదే
మధుపేన త వోపమా జగతి. 8

శ్లో॥ అమితగుణోఽపి పదార్థో
దోషేణైకేన నిందితో భవతి
నిఖిలరసాయనమహితో
గంధేనోగ్రేణ లశున ఇవ. 9

శ్లో॥ గర్జిత మాకర్ణ్య మనా
గంకే మాతు ర్నిశాగ్రజాతోఽపి
హరిశిశు రుత్పతితుం ద్రా
గఙ్గా న్యాకుఞ్చ్య లీయతేఽతిభృశమ్. 10

శ్లో॥ లీలాముకులితనయనమ్
కిం సుఖశయనం సమాతనుషే
పరిణామవిషమహరిణా
కరినాయక! వర్ధతే వైరమ్. 11

శ్లో॥ గర్జితాఽపి జలదేన వికీర్ణాః
చాతకై ర్జగృహిరే జలరేఖాః
దాతు రాశ్రితజనాః పరుషోక్తి
ర ప్యనన్యగతికా హి సహంతే. 12

శ్లో॥ త్రపా శ్యామా జమ్బూ ర్దళితహృదయం దాడిమఫలమ్
స శూలం సంధత్తే హృదయ మభిమానేన పనసః
భయా దన్త స్తోయం తరుశిఖరజం లాఙ్గలిఫలమ్
సముద్భూతే చూతే జగతి ఫలరాజే ప్రసరతి. 13

శ్లో॥ కిం ఖలు రత్నై రేతైః
కిం పున రభ్రాయితేన వపుషా తే
సలిల మపి యన్న తావక
మర్ణవవదనం ప్రయాతి తృషితానామ్. 14

శ్లో॥ ఆనందమృగదావాగ్నిః
శీలశాఖిమదద్విపః
జ్ఞానదీపమహావాయు
రయం ఖలసమాగమః. 15

శ్లో॥ ఆపద్గతః ఖలు మహాశయచక్రవర్తీ
విస్తారయ త్యకృతపూర్వ ముదారభావమ్
కాలాగరు ర్దహనమధ్యగత స్సమన్తాత్
లోకోత్తరం పరిమళం ప్రకటీకరోతి. 16

శ్లో॥ ఆలానబన్ధన మథాఙ్కుశతీవ్రఘాత
మాధోరణస్య చరణాహతితర్జనే చ
కణ్ఠీరవో యది సహేత మదావళానాం
పూగః కుతః క్షితిభుజాం సదనాన్తరేషు. 17

శ్లో॥ ధారాధర! వివేకాత్మన్
ముధా వర్షసి వారిధౌ
చిరాశ్రితం కణా తృప్తమ్
చాతకం కిం న లోకసే. 18

శ్లో॥ ఆకలికోదయ మాశా
పాశా దాశ్రిత్య కోకిల శ్చూతమ్
పాకప్రవణే తస్మిన్
కాకై రథ వారితః కథం జీవేత్. 19

శ్లో॥ మార్జారో లభతే న మఞ్జులశుకాలాపేన కౌతూహలం
కస్తూరీహరిణస్య సౌరభభరై స్సింహో న సంతుష్యతి
ప్రీతి ర్నాస్తి మయూరతాణ్డవశతై ర్వ్యాధస్య దృష్టై స్సదా
వ్యాప్తాయాం భువి సన్తి కేఽపి విరళాస్సన్తోగుణగ్రాహిణః.

శ్లో॥ నక్ర స్స్వస్థాన మాసాద్య
గజేంద్ర మపి కర్షతి
స ఏవ ప్రచ్యుతస్థానా
చ్ఛునాఽపి పరిభూయతే. 21

శ్లో॥ భృంగపుంగవమరందనిర్ఝరీ
సద్మపద్మ మపహాయ సాంప్రతమ్
జాల్మశాల్మలి ముపైతి కిం వృథా
శోక మాకలయితుం సమీహసే. 22

శ్లో॥ ఉడుగణపరివారో నాయకోఽప్యోషధీనామ్
అమృతమయశరీరః కాన్తియుక్తోఽపి చన్ద్రః
భవతి విగతరశ్మి ర్మణ్డలం ప్రాప్య భానోః
పరసదననివిష్టః కో లఘుత్వం న యాతి. 23

శ్లో॥ గర్జతి శరది న వర్షతి
వర్షతి వర్షాసు నిస్స్వనో మేఘః
నీచో వదతి న కురుతే
న వదతి సుజనః కరో త్యేవ. 24

శ్లో॥ గళితాని మధూని సర్వతో
భువి కీర్ణాని దళాని మారుతాత్
అధునా ఽపి చ హంత! మాధవీమ్
మధు పైనా మిహ నావముఞ్చసి. 25

శ్లో॥ ఉపరి కరవాలధారా
కారాః క్రూరా భుజఙ్గమపుఙ్గవాత్
అన్త స్సాక్షా ద్ద్రాక్షా
దీక్షాగురవో జయంతి కే ఽపి జనాః. 26

శ్లో॥ ఉత్తమానా మపి స్త్రీణాం
విశ్వాసో నైవ విద్యతే
రాజప్రియాః కైరవిణ్యః
రమన్తే మధుపై స్సహ. 27

శ్లో॥ సత్పూరుషః ఖలు హితాచరణై రమంద
మానన్దయ త్యఖిలలోక మనుక్త ఏవ
ఆరాధితః కథయ కేన కరై రుదారై
రిందు ర్వికాసయతి కైరవిణీకులాని. 28

శ్లో॥ ఏణశ్రేణీ శశకనివహాః శల్యకానాం సమూహాః
కేకీవ్యూహాః శ్రయతి వసతిం యత్ర కుత్రాపి కుంజే!
సో ఽయం ధన్యః సకలసుకృతీ పాదపో ఽభ్రంలిహాశ్రీః
యస్య చ్ఛాయా మయ మనుసరే దాతపార్తః కరీన్ద్రః. 29

శ్లో॥ క్వచి త్క్వచి దయం యాతు
రన్తుం ప్రేమవశంవదః
న విస్మరతి రాజీవ
మాజీవ మళినం హృది. 30

శ్లో॥ యాతేమయ్యచిరాన్నిదాఘుమిహిరజ్వాలాశతైశ్శుష్కతాం
గంతా కం ప్రతి పాన్థసన్తతి రసౌ సన్తాపమాలాకులా
ఏవం యస్య నిరన్తరాధిపటలై ర్నిత్యం వపుః క్షీయతే
ధన్యం జీవన మస్య మార్గసరసో ధి గ్వారిధీనాం జనుః. 31

శ్లో॥ కి మహం వదామి ఖల! దివ్యమతే
గుణపక్షపాత మభితో భవతః
గుణశాలినో నిఖిలసాధుజనాన్
య దహర్నిశం న ఖలు విస్మరసి. 32

శ్లో॥ ఏతస్మిన్ మలయాచలే బహువిధైః కిం తై రకించిత్కరైః
కాకోలూకకపోతకుక్కుటగణై రేకో ఽపి పార్శ్వస్థితః
కేకీ కూజతి చే త్తదా విగళితవ్యాళావళీబన్ధన
స్సేవ్య స్స్యా దిహ సర్వలోకమనసా మానన్దన శ్చన్దనః.

శ్లో॥ సాధారణతరుబుద్ధ్యా
న మయా రచిత స్తవాలవాలో౽పి
లజ్జయసి మా మిదానీం
చమ్పక ! సౌరభ్యనిర్భరైః కుసుమైః. 34

శ్లో॥ బన్ధనస్థో౽పి మాతఙ్గః
సహస్రభరణక్షమః
శ్వా౽పి స్వచ్ఛందనిలయః
స్వోదరం నైవ పూర్యతే. 35

శ్లో॥ క స్త్వం లోహితలోచనాస్యచరణో? హంసః; కుతో? మానసాత్ ;
కిం తత్రాస్తి? సువర్ణపఙ్కజవనా న్యమ్భ స్సుధాసన్నిభమ్
తత్తీరం నవతరత్నఖణ్డఖచితం కల్పద్రుమాలఙ్కృతమ్ ;
శమ్బూకాః కిము సన్తి? నేతి; చ బకై రాకర్ణ్య హీహీకృతమ్.

శ్లో॥ ఖలః కాపట్యదోషేణ
దూరేణైవ విసృజ్యతే
అపాయశఙ్కిభి ర్లోకై
ర్విషే ణాశీవిషో యథా. 37

శ్లో॥ కర్పూరధూళీరచితాలవాలః
కస్తూరికాకల్పితదోహదశ్రీః
హిమామ్బుకుమ్భై రభిషిచ్యమానః
ప్రాఞ్చం గుణం ముఞ్చతి కిం పలాణ్డుః? 38

శ్లో॥ కమలిని! మలినీకరోషి చేతః
కి మితి బకై రవహేలితా నభిజ్ఞైః
పరిణతమకరన్దమార్మికా స్తే
జగతి భవన్తు చిరాయుషో మిలిన్దాః. 39

శ్లో॥ మధుప ఇవ మారుతే ఽస్మిన్
మా సౌరభలోభ మంబుజిని! మంస్థాః
లోకానా మేవ ముదే
మహితో ఽప్యాత్మా ఽమునార్థితాం నీతః. 40

శ్లో॥ దిఙ్మండలం పరిమళై స్సురభీకరోషి
సౌందర్య మావహసి లోచనలోభనీయమ్
ఆహో! రసాలఫలవర్య! తథాపి దూయే
యద్గ్రంథిలం చ కఠినం హృదయం బిభర్షి. 41

శ్లో॥ భిన్నా మహాగిరిశిలాకరజాగ్రజాగ్ర
దుద్దామశౌర్యనికరైః కరటిభ్రమేణ
దైవే పరాచికరిణా మరిణా తథా ఽపి
కుత్రాపి నాపి ఖలు హా! పిశితస్య లేశః. 42

శ్లో॥ యావ త్త్వాం న ఖలు హసన్తి కైరవిణ్యో
యావ త్త్వాం తరణికరాః పరామృశన్తి
యావ త్తే మధువిభవో నవో ఽస్తి
తావ న్మాధ్వీకం, వితర సరోజ! షట్పదేభ్యః. 43

శ్లో॥ యద్వక్త్రంముహురీక్షసేనధనినాం,బ్రూషేనచాటున్మృషా
నైషాం గర్వవచ శ్శృణోషి, న చ తాన్ ప్రత్యాశయా ధావసి
కాలే బాలతృణాని ఖాదసి, సుఖం నిద్రా ఽసి, నిద్రాగమే
త న్మే బ్రూహి, కురఙ్గ! కుత్ర భవతా కిం నామత ప్తంతపః? 44

శ్లో॥ కాకా వృకాః కోకబకాశ్చ భేకాః
ప్రణమ్య యుష్మా నిద మేవ యాచే
కోలాహలం మా కురుత క్షమధ్వం
పుంస్కోకిలః కూజతి మఞ్జురావమ్. 45

శ్లో॥ కరటకలకంఠశాబక
మేనం పృష్టాసి కిం ముధా యాస్తైః
అయ మిహా పురా సపక్షః
పరిచయ మపి తే నజానీతే. 46

శ్లో॥ కరోతు కరట శ్శబ్దమ్
సర్వదా ప్రాంగణే వసన్
న శృణోతి బుధః ప్రీత్యా
శృణోతి పికభాషితమ్. 47

శ్లో॥ కస్తూరికాం తృణభుజా మటవీచరాణామ్
విన్యస్య నాభిషు వధాయ వృథా చకార
మూఢో విధి స్స కిల దుర్జనలోలజిహ్వా
మూలేషు నిక్షిపతి చేత్ సకలోపకారః. 48

శ్లో॥ తత్త్వం కిమపి కావ్యానాం
జానాతి విరలో భువి
మార్మికః కో మరన్దానా
మన్తరేణ మధువ్రతమ్. 49

శ్లో॥ ధూమాయితా దశదిశో దళితారవిందా
దేహం దహన్తి దహనా ఇవ గంధవాహాః,
త్వా మన్తరేణ మృదుతామ్రదళామ్రమంజు
గుఞ్జన్మధువ్రత మహో కిల కోకిలస్య. 50

శ్లో॥ అహోరాత్రిం కూజం స్త్వమితి గళశోషం కిమయసే
తవ భ్రాతః ప్రాప్యం పరభృతకకించిత్కిసలయమ్
పరీక్షాపూర్వం కిం వితరతి రసాలః ఫలమయం
పికః కాకః పాంథః కపి రపి చ సర్వే ఽపి సదృశాః. 51

శ్లో॥ న కులే నాపి చ శీలే
నచాపి రూపే ఽస్తి కశ్చి దుత్కర్షః
య త్తృష్ణాసి మిళిందాః
అరవింద! మహత్త్వ మేత త్తే. 52

శ్లో॥ విశ్వాభిరామగుణగౌరవగుంభితానామ్
రోషో ఽపి నిర్మలధియాం రమణీయ ఏవ
లోకం పృణైః పరిమళైః పరిపూరితస్య
కాశ్మీరజస్య కటుతా ఽపి, నితాంతరమ్యా. 53

శ్లో॥ హేమ్నః ఖేదో న దాహో న
ఖేదేన కషణేన వా
త దేవ తు మహ ద్దుఃఖమ్
య ద్గుఞ్జాసమతోలనమ్. 54

శ్లో॥ వదనే వినివేశితా భుజఙ్గీ
పిశునానాం రసనామిషేణ ధాత్రా,
అనయా కథ మన్యథా ఽవలీఢా
న హి జానామిమనాగమన్త్రాః. 55

శ్లో॥ సుజనానా మపి హృదయమ్
పిశునపరిష్వంగమలిన మిహ భవతి
పవనః పరాగవాహీ
రథ్యా సఙ్గే రజస్వలో భవతి. 56

శ్లో॥ కలయసి మృణాలకన్దమ్
విహరసి బిసనీదళేషు సానన్దమ్
అయి రాజహంస! సంత్యజ
సీహా మనోహరి త త్కథం వారి. 57

శ్లో॥ ఏక స్త్వం గహనే ఽస్మిన్
నకలం కదాచి దపి కుర్యాః
సా జాత్యశంకయామీ
న త్వాం నిఘ్నన్తి నిర్దయాః కాకాః. 58

శ్లో॥ యుక్తం సభాయాం ఖలు మర్కటానామ్
శాఖా స్తరూణాం మృదులాసనాని
సుభాషితం చీత్కృతి రాతిథేయీ
దంతై ర్నఖాగ్రై శ్చ విపాటితాని. 59

శ్లో॥ దవదహనజటాలజ్వాలజాలాహతానామ్
పరిగళితలతానాం మ్లాయతాం భూరుహాణామ్
అయి జలధర శైలశ్రేణిశృంగేషు తోయం
వితరసి బహుకో ఽయం శ్రీమద స్తావకీనః. 60

శ్లో॥ కేళిం కురుష్వ పరిభుంక్ష్వ సరోరుహాణి
గాహస్వ శైలతటనిర్ఝరిణీపయాంసి
భావానురక్తకరిణీకరలాలితాఙ్గ!
మాతఙ్గ! ముఞ్చ, మృగరాజ! రణాభిలాషమ్. 61

శ్లో॥ చర స్వనా స్తే నవమఞ్జరీషు
న షట్పదో గన్ధఫలీ మజిఘ్రత్
సా కిం న రమ్యా స చ కిం న రన్తా
బలీయసీ కేవల మీశ్వరాజ్ఞా. 62

శ్లో॥ ఖండితా నేత్రకంజాలి
మఞ్జురఞ్జనపణ్డితాః
మణ్డితాఖిలదిక్ప్రాన్తా
శ్చండాంశోః పాతు భానవః. 63

శ్లో॥ గ్రీష్మే భీష్మతరైః కరై ర్దినకృతా దగ్ధోఽపి యశ్చాతకః
త్వాంధ్యాయన్ ఘనవాసరాన్ కథమపి ద్రాఘీయసో నీతవాన్
దైవా ల్లోచనగోచరేణ భవతా తస్మి న్నిదానీం యది
స్వీచక్రే కరకాని పాతనకృపా తత్కం ప్రతి బ్రూమహే. 64

శ్లో॥ ఖల స్సజ్జనకార్పాస
రక్షైకహుతాశనః
పరదుఃఖాగ్నిశమనో
మారుతః కేన వర్ణ్యతే. 65

శ్లో॥ ఖలాస్తు కుశలాః సాధు
హితప్రత్యూహకర్మణి
నిపుణాః ఫణినః ప్రాణా
నపహర్తుం నిరాగసామ్. 66

శ్లో॥ ఖలః కరోతి దౌరాత్మ్యమ్
మలం పతతి సాధుషు
రావణేన హృతా సీతా
బంధనం తు మహోదధేః. 67

శ్లో॥ సౌరభ్యం భువనత్రయేఽపి విదితం శైత్యంతులోకోత్తరమ్
కీర్తిః కిం చ దిగఙ్గనాఙ్గణగతా కిం త్వేత దేకం శృణు
సర్వా నేవ గుణాని యం నిగరతి శ్రీఖండ ! తే సుందరా
నుజ్ఝంతీ ఖలు కోటరేషు గరళజ్వాలా ద్విజిహ్వావళీ. 68

శ్లో॥ వ్యోమనివాసం కురుతే
చిత్రం నిర్మాతి యత్నతః సలిలే
స్నపయతి పవనం సలిలైః
యః క్షుద్రే చరతి సత్కారమ్. 69

శ్లో॥ వేదణ్డగణ్డకణ్డూతి
పాణ్డిత్యపరిపన్థినా
హారిణా హారినాలీషు
కథ్యతాం కః పరాక్రమః. 70

శ్లో॥ వ్యాగుఞ్జన్మధుకరపుంజమఞ్జుగీతా
నాకర్ణ్య స్తుతి ముదయ న్నయాతిరేకాత్
ఆభూమీతలనతకన్ధరాణి మన్యే
ఽరణ్యే ఽస్మి న్నవనిరుహాం కుటుంబాని. 71

శ్లో॥ నైర్గుణ్య మేవ సాధీయో
ధిగస్తు గుణగౌరవమ్
శాఖినో ఽన్యే విరాజన్తే
ఖండ్యన్తే చన్దనద్రుమాః. 72

శ్లో॥ గుణాగుణజ్ఞేషు గుణా భవన్తి
తే నిర్గుణం ప్రాప్య భవన్తి దోషాః
సుస్వాదుతోయప్రభవా హి నద్యః
సముద్ర మాసాద్య భవ న్త్యపేయాః. 73

శ్లో॥ కృతం త్వయోన్నతం కృత్యం
అర్జితా ఽ ప్యమలం యశః.
యావజ్జీవం సఖే తుభ్యం
దాస్యామో విపులాశిషః. 74

శ్లో॥ విపినే ఘోరతమే ఽస్మిన్
మా కురు పికపఞ్చమారావమ్
కాకావళి రధునా తే
కులాయ మావృత్య రౌతిఘోషేణ. 75

శ్లో॥ విశాలం శాల్మల్యా నయనసుభగం వీక్ష్య కుసుమమ్
శుక స్యాసీ ద్బుద్ధిః ఫల మపి భవే దస్య సదృశమ్
ఇతి ధ్యాయ న్నాస్తే ఫల మపి చ దైవా త్పరిణతమ్
విపాకే తూలో ఽ న్త స్సపది మరుతా సో ఽప్యపహృతః. 76

శ్లో॥ సూక్ష్మీభూయ స్వయ మపి పరానన్దద శ్చన్దనద్రో
ర్ధేను ర్ధత్తే రస మనుదినం దత్తఘాసానురూపమ్
హత్వా మాతూ్రిరదయ మయతే హా! స్వయం వృశ్చికాది
ర్భృత్వా ప్యన్నం వమయతి నృణాం మక్షికాకుక్షిగామీ. 77

శ్లో॥ వహతి విషధరాన్ పటీరజన్మా
శిరసి మషీపటలం దధాతి దీపః
విధు రపి భజతే తరాం కళఙ్కం
పిశునభరం చ బిభర్తి యత్ క్షితీన్ద్రః. 78

శ్లో॥ చాతకేన తృషితేన య దంభో
బిన్దుమాత్ర మమలం పరిలబ్ధమ్
దైవత స్త దపి వాతనిపాతాత్
అన్యతః పతిత మాస్య మపాస్య. 79

శ్లో॥ తావ త్కోకిల ! విరసాన్
యాపయ దివసా న్వనా న్తరే నివసన్
యావ న్మిళ దళిమాలః
కో ఽపి రసాలః సముల్లసతి. 80

శ్లో॥ దూరీకరోతి కుమతిం విమలీకరోతి
చేత శ్చిర న్తన మఘం చులకీకరోతి
భూతేషు కి ఞ్చ కరుణాం బహులీకరోతి
సఙ్గ స్సతాం కిము న మఙ్గళ మాతనోతి. 81

శ్లో॥ గర్జసి నో ఘన మఞ్చసితో ఽయం
చాతకపక్షీ వ్యాకులితో ఽయమ్
దైవవశా ద్యది పశ్చిమవాతః
క స్త్వం క్వాయం క్వ చ జలపాతః. 82

శ్లో॥ ఏత్య కుసుమాకరో మే
సంజీవయతా గిరం చిరం చిరం మగ్నామ్
ఇతి చి న్తయతో హృదయే
పికస్య సమధాయి శౌభికేన శరః. 83

శ్లో॥ కుసుమాని లిఖన్తు నామ చిత్రే
కతిచిత్కాలవిశేషరూఢశిక్షాః
సురభిత్వ మమూని కిం లభన్తే
కథ మేతేషు రసం పిబన్తి భృంగాః. 84

శ్లో॥ సుమతి రపి దళై రపి ప్రివాళై
రపి కుసుమై రపి రిక్తతాం విదిత్వా
ఉపవససి సఖే ఫలాశయా కిం
పరిణతవా నపి తిక్త యేవ నింబః. 85

శ్లో॥ లీలాలుణ్ఠితశారదాపురమహాసంపద్భరాణాం పురో
విద్యాసద్మవినిర్గళత్కణ ముషో వల్గంతి చే త్కామరాః
అద్య శ్వః ఫణినాం శకు న్తశిశవః దన్తావళానాం శశాః
సింహానాం చ సుఖేనమూర్ధసుపదంధాస్యంతిశాలావృకాః. 86

శ్లో॥ స్వార్థం ధనాని ధనికా త్ప్రతిగృహ్ణతో యు
దాస్యం భజే న్మలినతాం కి మిదం విచిత్రమ్
గృహ్ణ న్పరార్థ మపి వారినిధేః పయో ఽపి
మేఘో ఽయ మేతి సకలః కిల కాలిమానమ్. 87

శ్లో॥ హంసా స్సరోజ్వగ్గధవళాః
పద్మేభ్యో బహి రాసతే
అంతర్విశ న్తి మధుపాః
శ్రీమతా మీదృశీ గతిః. 88

శ్లో॥ తరుకులసుషమాపహారామ్
జనయ న్తీం జగతి జీవజాతా ర్తిమ్
కేన గుణేన భవానీ
తాత హిమానీ మిమాం వహసి. 89

శ్లో॥ యథా తానం వినా రాగో
యథా మానం వినా నృపాః
యథా దానం వినా హ స్తీ
యథా జ్ఞానం వినా యతిః. 90

శ్లో॥ అయి బత గురుగర్వం మా స్మ కస్తూరి యాసీ
రఖిలపరిమళానాం మౌళినా సౌరభేణ
గిరిగహనగుహాయాం లీన మత్య న్తదీనం
స్వజనక మము న్నై వ ప్రాణహీనం కరోషి. 91

శ్లో॥ రసాల ! తవ మాధురీప్రథితసత్ఫలమ్ పక్షిణ
శ్చరంతి న హి తే యశః ప్రకటయ న్తి కాష్ఠాసు తే
పిక స్తు నవపల్లవగ్రసన మేవ కుర్వన్ స్వరైః
ప్రకాశయతి దిక్షు తే మృదులపంచమాఖ్యై ర్యశః. 92

శ్లో॥ తరంగమాలికాభీల
ధి క్తే సాగరగర్జితమ్
యస్య తీరే తృషాక్రాన్తాః
పాన్థాః పృచ్ఛంతి వాపికామ్. 93

శ్లో॥ పత్రఫలపుష్పలక్ష్మ్యా
కదా ఽప్యదృష్టం వృతం చ ఖలు సూకైః
ఉపసర్పేమ భవన్తమ్
బర్బుర! వదకస్య లోభేన. 94

శ్లో॥ గమ్యతే యది మృగేంద్రమన్దిరమ్
లభ్యతే ద్విరదకుంభమౌక్తికమ్
జంబుకాలయగతేన లభ్యతే
వత్సపుచ్ఛఖురచర్మఖండనమ్. 95

శ్లో॥ దానార్థినో మధుకరా యది కర్ణతాలైః
దూరీకృతాః కరివరేణ మదాంధబుద్ధ్యా
తస్యైవ గండతలమండనహాని రేష
భృంగాః పున ర్వికచపద్మవనే చరన్తి 96

శ్లో॥ తృష్ణాలోలవిలోచనే కలయతి ప్రాచీం చకోరీగణే
మౌనం ముంచతి కించ కైరవకులే కామే ధను ర్ధున్వతి
మానే మానవతీజనస్య సపది ప్రస్థాతు కామే ఽధునా
ధాతః కిం ను విధౌ విధాతు ముచితా ధారాధరాడంబరః. 97

శ్లో॥ న యత్ర స్థేమానం దధు రతిభయభ్రాన్తనయనా
గళద్దానోద్రేకభ్రమదళికదమ్బాః కరటినః
లుఠన్ముక్తాభారే భవతి పరలోకం గతవతో
హరే రద్య ద్వారే శివశివ! శివానాం కలకలః. 98

శ్లో॥ దీనానా మిహ పరిహాయ శుష్కసస్యా
న్యౌదార్యం ప్రకటయతో మహీధరేషు
ఔన్నత్యం పరమ మవాప్య దుర్మదస్య
జ్ఞాతో ఽయం జలధర! తావకో వివేకః. 99

శ్లో॥ ఉత్తుంగ మంభోజసమానపుష్పమ్
బృహత్ఫలం శాల్మలివృక్ష మేవ
దూరా త్సమాలోక్య విపాకకాలే
శుకా స్సమాశ్రిత్య గతా నిరాశాః. 100

శ్లో॥ అపనీతపరిమలాంతర
కథే పదం న్యస్య దేవతరుకుసుమే
పుష్పాంతరే ఽపి గన్తుం
వాంఛసి చే ద్భ్రమర! ధన్యో ఽసి. 101

శ్లో॥ సముపగతవతి దైవా
దవహేలాం కుటజ! మధుకరే మాగాః
మకరన్దతున్దిలానా
మరవిన్దానా మయం మహామాన్యః. 102

శ్లో॥ తోయై రల్పై రపి కరుణయా భీమభానౌ నిదాఘే
మాలాకారవ్యరచిభవతాయాతరోరస్యపుష్టిః
సా కిం శక్యా జనయితు మిహ ప్రావృషేణ్యేన వారాం
ధారాసారా నపి వికిరతా విశ్వతో వారిదేన. 103

శ్లో॥ ధారాధర ధరావారి
ధారాభి రభిపూరితా
ఖగత్రోటీపుటద్రోణీ
పూరణే కిం ను తే శ్రమః. 104

శ్లో॥ ధీరధ్వనిభి రలం తే
నీరద! మే. మాసికో గర్భః
ఉన్మదవారణబుద్ధ్యా
మధ్యే జఠరం సముచ్ఛలతి. 105

శ్లో॥ ఉపకార మేవ తనుతే
విపద్గతః సుగుణో నితరామ్
మూర్ఛాంగతో మృతో వా
నిదర్శనం పారదో ఽత్ర రసః. 106

శ్లో॥ ఏకో విశ్వసతాం హరా మ్యపఘృణః ప్రాణా నహం ప్రాణినా
మి త్యేవం పరిచింత్య మా స్మ మనసి వ్యాధానుతాపం కృథాః
భూపానాం భవనేషు కిం చ విమలక్షేత్రేషు గూఢాశయాః
సాధూనామరయో వస న్తి కతి న త్వత్తుల్యకక్షాః ఖలాః.107

శ్లో॥ ఆపేది రేంబరపథం పరితః పతఙ్గాః
భృంగా రసాలముకులాని సమాశ్రయ న్తి
సంకోచ మఞ్చతి సర స్త్వయి దీనదీనో
మీనో ను హంత! కతమాం గతి మభ్యుపైతు. 108

శ్లో॥ నిఖిలేషు విహఙ్గేషు
హ న్త! స్వచ్ఛన్దచారిషు
శుక! పఞ్జరబన్ధ స్తే
మధురాణాం గిరాం ఫలమ్. 109

శ్లో॥ అస్మాక మిచిత్రవపుష స్తవ పృష్ఠలగ్నాం
స్త్వం నై వ ముఞ్చసి సఖే! యది వా విముఞ్చ
హా! హ న్త! కేకివర! హాని రియం త నై వ
భూపాలమూర్ధని పునర్భవితా స్థితి ర్నః. 110

శ్లో॥ నిర్గుణో శోభ తే నై వ
విపులాడంబరో ऽపి నా
ఆపాతరమ్యపుష్పశ్రీ
శోభిత శ్శాల్మలి ర్యథా. 111

శ్లో॥ నితరాం నీచో ऽస్మీతి
త్వం ఖేదం కూప! మా కదా ऽసి కృథాః
అత్యంతసరసహృదయో
యతః పరేషాం గుణగ్రహీతా ऽసి. 112

శ్లో॥ రే ఖల! తవ ఖలు చరితం
విదుషా మగ్రే వివిచ్య వక్ష్యామి
అథవా ऽలం పాపాత్మన్!
కృతకథయా ऽపి తవాహితయా. 113

శ్లో॥ ప్రసీద తు పయోద! తే హృదయ మాశ్రితే చాతకే
యదస్య త ఇమే గుణాః పున రనన్యసాధారణాః
న నీచజనయాచనం న శరణా న్తరాలోచనమ్
న గౌరవవిమోచనం న నిజదుర్దశాసూచనమ్. 114

శ్లో॥ నీరక్షీరవివేకే
హంసాలస్యం త్వ మేవ తనుషే చేత్
విశ్వస్మి న్నధునా ఽన్యః
కులవ్రతం పాలయిష్యతి కః. 115

శ్లో॥ హే నీరబిన్దుక! సరోజదళాశ్రయేన
ముక్తాన్ విలోభయసి మా క్తికడంబరశ్రీః
ఆదాయ పాణిషు పరీక్షితు మక్షమ స్త్వం
మూక్తాఫలైః కి మితి మత్సర మాతనోషి. 116

శ్లో॥ అస్తి య ద్యపి సర్వత్ర
నీరం నీరజమణ్డితమ్
తథా ఽపి న మరాళస్య
మానసం మానసం వినా. 117

శ్లో॥ నీరజా న్యపి నిషేవ్య నిర్భరమ్
తీరజాని కుటజాని వాఞ్ఛసి
చంతలత్వ మిహ చంచరీక! తే
సాహజం కథ మిదం విమోక్ష్యసి. 118

శ్లో॥ ఏతావ త్సరసిజకుట్మలస్య కృత్యమ్
భిత్వా ౽ంభ స్సరసి వినిర్గమో బహి ర్యత్
ఆమోదో వికసన మిన్దిరానివాసః
తత్సర్వం దినకరకృత్య మామన న్తి. 119

శ్లో॥ అయి దళదరవిన్ద! స్యన్దమానం మరన్దమ్
తవ కి మపి లిహన్తో మఞ్జుగుఞ్జ న్తు భృఙ్గాః
దిశిదిశి నిరపేక్ష స్తావకీనం వివృణ్వన్
పరిమళ మయ మన్యో బాంధవో గంధవాహః. 120

శ్లో॥ తటిని! చిరాయ విచారయ
విన్ధ్యభువ స్తవ పవిత్రాయాః
శుష్యన్త్యా అపి యు క్తం
కిం ఖలు రథ్యోదకాదానమ్. 121

శ్లో॥ ధత్తే భరం కుసుమపత్రఫలావలీనామ్
మర్మవ్యథాం వహతి శీతభవాం రుజంచ
యో దేహ మర్పయతి చాన్య సుఖస్య హేతోః
తస్మై వదాన్యగురవే తరవే నమో ౽స్తు. 122

శ్లో॥ కిం బాన్ధవేన రవిణా హరిణా ౽పి కిం వా
లక్ష్మ్యా ౽పి కిం సరసిజోదరజేన కిం వా
ఏకస్య శుద్ధచరితస్య సరోరుహస్య
నై షా తుషారజనితా శమితా విప త్తిః. 123

శ్లో॥ కుంభః పరిమిత మంభః
పిబతి పపౌ కుంభసంభవో ఽంభోధిమ్
అతిరిచ్యతే సుజన్మా
కశ్చి జ్జనకం నిజేన చరితేన. 124

శ్లో॥ శృణ్వన్ పురః పరుషగర్జిత మస్య హన్త !
రే పాన్థ ! విహ్వలమనా నమనాగపి స్యాః
విశ్వార్తివారణసమర్పితజీవనో ఽయమ్
నాకర్ణితః కిము సఖే! భవ తాంబువాహః. 125

శ్లో॥ గీర్భి ర్గురూణాం పరుషాక్షరాభిః
తిరస్కృతా యాన్తి నరా మహత్త్వమ్
అలబ్ధశాణోత్కషణా నృపాణామ్
న జాతు మౌళౌ మణయో వసన్తి. 126

శ్లో॥ పరోపసర్పణానన్త
చిన్తానలశిఖాశతైః
అచుంబితాన్తఃకరణాః
సాధు జీవన్తి పాదపాః. 127

శ్లో॥ పరగుహ్యగుప్తినిపుణం
గుణమయ మఖిలై స్సమీహితం నితరాం
లలితాంబర మివ సజ్జన
మాఖవ ఇవ దూషయన్తి ఖలాః. 128

శ్లో॥ అవిరతం పరకార్యకృతాం సతామ్
మధురిమాతిశయేన వచోమృతమ్
అపి చ మానస మంబునిధి ర్యశో
విమలశారదచన్ద్రిరచన్ద్రికా. 129

శ్లో॥ ఏక ఏవ ఖగో మానీ
చిరంజీవతు చాతకః
పిపాసయా వా మ్రియతే
యాచతే వా పురన్దరమ్. 130

శ్లో॥ జీర్ణః పర్ణసమూహః
ఫల మపి గళితం నిదాఘదాహేన
మాధవ ! తవ కరుణాతః
పునరపి తరుణాయతే చూతః॥ 131

శ్లో॥ పురో గీర్వాణానాం నిజభుజబలాఽహో ! పురుషికా
మహోకారం కారం పురభిది శరం సమ్ముఖయతః
స్మరస్య స్వర్బాలానయనసుమమాలార్చనపదమ్
వపు స్సద్యోభాలాన లభసిత జాలాస్పద మభూత్. 132

శ్లో॥ పాటీర ! తవపటీయాన్
కః పరిపాటీ మిమా మురీకర్తుమ్
యత్పిషతా మపి నృణాం
పిష్టాఽపి తనోషి పరిమళైః పుష్టిమ్. 133

శ్లో॥ రేరే కోకిల ! మాభజ మౌనమ్
కించి దుదఞ్చయ పఞ్చమరాగమ్
నో చే త్త్వా మిహ కో జానీతే
కాకకదంబకపిహితే చూతే. 134

శ్లో॥ లూనం మత్తగజైః కియత్కియదపి చ్ఛిన్నం తుషారార్దితైః
శిష్టం గ్రీష్మజభీష్మభానుకిరణై ర్భస్మీకృతం కాననమ్
ఏషా కోణగతా ముహుః పరిమలై రామోదయన్తీ దిశా
హా ! కష్టం లలితా లవఙ్గలతికా దావాగ్నినా దహ్యతే. 135

శ్లో॥ మాధుర్యపరమసీమా
సారస్వతజలధిమథనసంభూతా
పిబతా మనల్పసుఖదా
వసుధాయాం మమ సుధా కవితా. 136

శ్లో॥ యావ దేనం న జానాతి
పారిజాతం మధువ్రతః
తావ ద్భ్రమణ మే వాస్య
కుఞ్జేకుఞ్జే ద్రుమేద్రుమే. 137

శ్లో॥ కృత మపి మహోపకారం
పయ ఇవ పీత్వా నిరాతఙ్కం
ప్రత్యుత హన్తుం యతతే
కాకోదరసోదరః ఖలో జయతి. 138

శ్లో॥ అయి! త్యక్తా ఒసి కస్తూరి!
పామరైః పఙ్కశఙ్కయా
అలం ఖేదేన భూపాలాః
కిం న సన్తి మహీతలే. 139

శ్లో॥ కాకాః పరిభుపరిశోభితాః పికపఙ్త్తిబృందై
ర్మాకన్దబృందమకరన్దరసాన్ పిబన్తు
ప్రాప్తే వసన్తసమయే కథ మాచరన్తి
కర్ణామృతాని కలపఞ్చమకూజితాని. 140

శ్లో॥ సరజకాం పాండువర్ణాం
కణ్టకప్రకరాన్వితామ్
కేతకీం సేవసే హన్త!
కథం రోలమ్బ! నిస్త్రపః. 141

శ్లో॥ కిం కేకీవ శిఖణ్డమణ్డితతను శ్శ్యా రీవ కిం సుస్వరః
కిం వా హంసశకున్తబాలపికవ త్కర్ణామృతం స్యన్దతే
కాకః కేన గుణేన కాఞ్చనమయే సంస్థాపితః పఞ్జరే
కిం వా హంస ఇ వాఙ్గకున్దధవళః కిం కీరవ త్పాఠకః. 142

శ్లో॥ మా గర్వ ముద్వహ బిడాల! మహీపతీనా
మన్తర్గృహం మణిమయం నిలయో మ మేతి
పట్టాభిషేకసమయే పృథివీపతీనామ్
బాహ్యస్థితస్య కలభస్య హి మణ్డనశ్రీః. 143

శ్లో॥ గిరయో గురవ స్తేభ్యో
గుర్వీ తతో ఽపి జగదణ్డమ్
తస్మా ద ప్యతిగురవః
ప్రలయే ప్యచలా మహాత్మానః. 144

శ్లో॥ విదుషాం వదనా ద్వాచః
సహసా యాన్తి నో బహిః
యాతా శ్చే న్న పరాఞ్చన్తి
ద్విరదానాం రదా ఇవ. 145

శ్లో॥ ఫలానాంచ దళానాంచ
సన్తు తే తే విచక్షణాః
మకరన్దవిశేషజ్ఞా
మిళిన్దమపహాయ కః. 146

శ్లో॥ ప్రసిద్ధహేతు ర్వ్యాఖ్యాతానాం
ప్రాయః ప్రభుపరిగ్రహః
సహస్రం జలధౌ శఙ్ఖాః
పాఞ్చజన్య స్తు విశ్రుతః. 147

శ్లో॥ దళాని ముకుళీకృత్య
ప్రవేశం న దదాసి చేత్
పద్మ! భృఙ్గస్య కా హానిః
ఫుల్లే చూతవనే స్థితే. 148

శ్లో॥ జగత్త్రాణే ప్రౌఢే నికట ముపయాతే సతి హా హా
ద్వినమాత్రి ఆమ్రాద్యా శుకపికవచ శ్చాటుపటవః
సురాభాణ్డం కణ్ఠే వహతి ననతే తాళహతకే
సుదుర్వృత్తే తస్మిన్ క్షతి రిహ పునః కా చ మహతామ్. 149

శ్లో॥ ధుత్తూరధూర్త ! తరుణేన్దునివాసయోగ్య
స్థానే, పిశాచపతినా వినివేశితో ఽసి
కిం కైరవాణి వికసన్తి తమః ప్రయాతి
చన్ద్రోపల స్స్రవతి వార్ధి రుపైతి వృద్ధిమ్. 150

శ్లో॥ పఙ్కై ర్వినా సరో భాతి
సదః ఖలజనై ర్వినా
కటువర్ణై ర్వినా కావ్యం
మానసం విషయై ర్వినా. 151

శ్లో॥ మూలం భుజఙ్గై శ్శిఖరం విహఙ్గైః
శాఖాః ప్లవఙ్గైః కుసుమాని భృఙ్గైః
సంసేవ్యతే చన్దనపాదపో ఽయం
పరోపకారాయ సతాం ప్రవృత్తిః. 152

శ్లో॥ సపఙ్క ముదకం పీత్వా
భేకో బకబకాయతే
దివ్యం చూతరసం పీత్వా
గర్వం నాయాతి కోకిలః. 153

శ్లో॥ ముక్తాఫల ! త్వా మిభకుంభసంస్థమ్
పఞ్చాననో ముఞ్చతు మాంసలోభీ
కిరన్తు గుఞ్జాభరణాః కిరాతాః
కిన్తేన హీయేత మహార్ఘతా తే. 154

శ్లో॥ ఉత్తుఙ్గమత్తమాతఙ్గ
మస్తకన్యస్త లోచనః
ఆసన్నేఽపి న సారఙ్గే
కరోత్యాశాం మృగాధిపః. 155

శ్లో॥ దిగన్తే శ్రూయన్తే మదమలినగణ్డాః కరటినః
కరిణ్యః కారుణ్యాస్పద మసమశీలాః ఖలు మృగాః
ఇదానీం లోకేఽస్మి న్ననుపమశిఖానాం పున రయమ్
నఖానాం పాణ్డిత్యం ప్రకటయతు కస్మిన్ మృగపతిః. 156

శ్లో॥ సన్తూషితోఽసి పూర్ణేన్దో !
చక్రవాకై ర్మదోత్కటైః
కిం చకోరా స్త్వదాయత్తాః
న సన్తి పృథివీతలే. 157

శ్లో॥ పీత మత్ర మధు యాపితా నిశా
భృఙ్గ ! సర్వ మచిరేణ విస్మృతమ్
హీయమానసుషమాం హిమాగమే
పద్మినీం య దిహ నావలోకసే. 158

శ్లో॥ మనస్వీ మ్రియతే వా ఽపి
స్వోత్కర్షం నైవ ముఞ్చతి
అపి నిర్వాణ మాయాతి
నానలో యాతి శీతతామ్ 159

శ్లో॥ అయి మలయజ! మహిమా ఽయం
కస్య గిరా మస్తు విషయ స్తే
ఉద్గిరతో య ద్గరలం ఫణినః
పుష్ణాసి పరిమళోద్గారైః. 160

శ్లో॥ మలయాచలసంసర్గా
న్న వేణు శ్చన్దనాయతే
అ స్తి స్సారవిహీనానాం
రసః కే నోపజాయతే. 161

శ్లో॥ మలినే ఽపి రాగపూర్ణాం
వికసితవదనా మమన్దజల్పే ఽపి
త్వయి చపలే ఽపి చ సరసామ్
భ్రమర! కథం వా సరోజినీం త్యజసి. 162

శ్లో॥ భ్రమభ్రమరయూథీషు
మాలతీషు చిరం మిళ
మా పున శ్చంపకారణ్యే
స్నేహపూర్ణమనః కృథాః. 163

శ్లో॥ గుఞ్జతి మఞ్జుమిలిన్దే
మామాలతి మ్లాన ముపయాసీః
శిరసా వదాన్యగురవః
సాదర మేనం వహన్తి సురతరవః. 164

శ్లో॥ పురా సరసి మానసే వికచసారసా విస్ఖలత్
పరాగసురభీకృతే సపది యస్య యాతం వయః
సపల్వలజలే ఽధునా మిళదనేకభేకాకులే
మరాళకులనాయకః కథయ రే కథం వర్తతామ్. 165

శ్లో॥ ఔదార్యం భువనత్రయే ఽపి విదితం సంభూతి రంభోనిధేః
వాసో నన్దనకాననే పరిమళో గీర్వాణచేతోహరః
ఏవం దాతృగురో ర్గుణా స్సురతరో స్సర్వే ఽపి లోకోత్తరాః
స్యా దర్థిప్రవరార్థితార్పణవిధా వేకో వివేకో యది. 166

శ్లో। చాతక స్త్రిచతురాన్ పయఃకణాన్
యాచతే జలధరం పిపాసయా
సో ఽపి పూరయతి విశ్వ మంభసా
హన్త హన్త మహతా ముదారతా. 167

శ్లో॥ మృతస్య లిప్సా కృపణస్య దిత్సా
విమార్గగాయా శ్చ రుచి స్స్వకాన్తే
సర్పస్య శాన్తిః కుటిలస్య మైత్రీ
విధాతృసృష్టౌ న హి దృష్టపూర్వాః. 168

శ్లో॥ ఖద్యోతో ద్యోతతే రాత్రౌ
యావ న్నోదేతి చన్ద్రమాః
ఉదితే తు సహస్రాంశౌ
న ఖద్యోతో న చన్ద్రమాః. 169

శ్లో॥ కిం కేతకీ ఫలతి కిం పనసస్య పుష్పం
కిం నాగవల్లి రిహ పుష్పఫలే ప్రసూతే
కస్యాఽపి కోఽప్యతిశయోఽస్తి న తేన సద్భిః
సంపూజ్యతే కదళి! యాసి తతః ప్రసిద్ధమ్. 170

శ్లో॥ అపసర మధుకర! దూరం
పరిమళబహుళే కేతకీకుసుమే
ఇహ న హి మధులవలాభో
భవతి పరం ధూళిధూసరం వదనమ్. 171

శ్లో॥ కస్మై హన్త ఫలాయ సజ్జనగుణగ్రామార్జనే సజ్జసి
స్వాత్మోపస్కరణాయ చేన్మమ వచః పథ్యం సమాకర్ణయ
యేభావాహృదయంహరంతినితరాంశోభాభరైస్సంభృతాః
తైరేవాస్య కలేః కలేబరపుషో దైనందినం వర్తనమ్. 172

శ్లో॥ యైస్త్వం గుణవా నపి సతాం
ద్విజిహ్వై రసేవ్యతాం నీతః
తా నపి వహసి పటీరజ
కిం కథయామ స్త్వదీయ మాహాత్మ్యమ్. 173

శ్లో॥ అన్యార్థం కియతీ రువాహమహతీ ర్మంధానమర్మవ్యథా
మర్యాదా మతివర్తతే న కతిభి ర్వాత్యాభి రత్యాకులః
కుక్షౌ క్షోణిభృతో బిభర్తి పయసా పుష్ణాతి లోకత్రియం
తేనైవాంబునిధే ర్మహత్త్వ మధికం వర్వర్తి సర్వోపరి! 174

శ్లో॥ యశ స్సౌరభ్యలశునః
శాంతిశ్శైత్యహుతాశనః
కారుణ్యకుసుమాకాశః
ఖల స్సజ్జనదుఃఖలః. 175

శ్లో॥ అయాచిత స్సుఖం దత్తే
యాచిత శ్చ న యచ్ఛతి
సర్వస్వం చాపి హరతే
విధి రుచ్ఛృంఖలో నృణామ్. 176

శ్లో॥ జనక స్సానువిశేషః
జాతిః కాష్ఠం భుజఙ్గమై స్సఙ్గః
స్వగుణై రేవ పటీరజ
యాతో ఽసి తథా ఽపి మహిమానం॥ 177

శ్లో॥ దధానః ప్రేమాణం తరుషు సమభావేన విపులామ్
న మాలాకారో సా వకృతకరుణాం బాలవకులే
అయం తు ద్రా గుద్యత్కుసుమనికరాణాం పరిమలైః
దిగన్తా నాతేనే మధుపకులఝుంకారభరితాన్. 178

శ్లో॥ ఆఘ్రాతం పరిచుంబితం ముహు రహో లీఢం పున శ్చర్వితమ్
విక్షి ప్తం భువి నీరసేన మనసా తత్ర వ్యథాం మా కృథాః
హేమాణిక్య! త దేత దేవకుశలం య ద్వా నరే ణామునా
చాంతస్సారవిలోకనవ్యసనినా చూర్ణీకృతం నాశ్మనా. 179

శ్లో॥ అనవరతపరోపకారవ్యగ్ర
భవదమలచేతసాం మహాతామ్
ఆపాతకాటవాని
స్ఫుర న్తి వచనాని భేషజా నీవ. 180

శ్లో॥ సముత్ప త్తి స్స్వచ్ఛే సరసి హరిహ స్తే నిఽసనమ్
నివాసః పద్మాయాః సురహృదయహారీ పరిమలః
గుణై రేతై ర న్యై రపి చ, లలిత స్యాంబుజ! తవ
ద్విజో త్తంసే హంసే యది రతి రతీ వోన్నతి రయమ్. 181

శ్లో॥ మహానుభావసంసర్గః
కస్య నోన్నతికారణమ్
ప్రవిశ్య గఙ్గాం రథ్యాంబు
త్రిదశై రపి సేవ్యతే. 182

శ్లో॥ వృథా కథం నృత్యసి చాతక! త్వం
న కాలమేఘో ఽయ మిభో మదాన్ధః
స త్వాదృశేభ్యో న దదాతి కించిత్
మాతఙ్గదానం మధుపేభ్య ఏవ. 183

శ్లో॥ నిష్ణాతో ఽపి చ వేదాన్తే
సాధుత్వం నైతి దుర్జనః
చిరం జలనిధౌ మగ్నో
మైనాక ఇవ మార్దవమ్. 184

శ్లో॥ వ్యాస తు స తు గౌతమ తు
వ్యాళేంద్రి తు యో న వేత్తి సాహిత్యమ్
తం ప్రతి సంప్రతి కం ప్రతి
శిరో మదీయం పురశ్చన తిరశ్చన. 185

శ్లో॥ పాణ్డిత్య మ్పరిహృత్య యస్య హి కృతే వందిత్వ మాలమ్బితమ్
దుష్ప్రాపం మనసాఽపి యోగురుతరైః క్లేశైః పదమ్ప్రాపితః
రూఢ స్త్రస్త స చే న్నిగీర్య సకలం పూర్వోపకారావళిమ్
దుష్టః ప్రత్యవతిష్ఠతే త దధునా కస్మై కి మాచక్ష్మహే. 186

శ్లో॥ వంశభవో గుణవా నపి
సఙ్గవి శేషేణ పూజ్యతే పురుషః
న హి తుమ్బీఫలవికలో
వీణాదణ్డః ప్రయాతి మహిమానమ్ 187

శ్లో॥ సకలగుణనిధానం మాం విహాయ ద్విరేఫాః
పరిమళపరిహీనం హంత చుంబంతి ధూర్తమ్
ఇతి మనసి విషాదం మా కృథా శ్చంపక కోచ్చైః
ఇహ మధుపసమాజే కో వివేకావకాశః. 188

శ్లో॥ సుజనో హి యాతి శాన్తిమ్
పరహితబుద్ధి ర్వినాశకాలే ఽపి
ఛిన్నో ఽపి చన్దనతరుః
సురభయతి ముఖం కుఠారస్య. 189

శ్లో॥ విధి రేవ విశేషగర్హణీయః
కరటత్వం రట క స్త వాపరాధః
సహకారతరౌ చకారయ స్తే
సహవాసం సరళేన కోకిలేన. 190

శ్లో॥ సతాం ధనం సాధుభి రేవ భుజ్యతే
దురాత్మభి ర్దుశ్చరితాత్మనాం ధనమ్
శుకాదయ శ్చూతఫలాని భుఞ్జతే
భవన్తి నిమ్బాః ఖలు కాకభోజనాః. 191

శ్లో॥ సత్సంగో యది లభ్యః
పుణ్యఫలైః పోషణీయ ఏ వాసౌ
పథిపథి సులభా వృక్షా
న లభ్యతే కుత్రచి దపి కల్పతరుః. 192

శ్లో॥ ఇహరూపమాత్రసారే
కాసారే చిత్రభాజి కల్హారే
న రసో నాపి చ గన్ధో
మధుకరబన్ధో ముధా భ్రమసి. 193

శ్లో॥ ఆరామాధిపతి ర్వివేకవికలో నూనం రసా నీరసా
వాత్యాభిః పరుషీకృతా దశదిశ శ్చణ్డాతపో దుస్సహః
ఏవం ధన్వని చమ్పకస్య సకలే సంహారహేతా వపి
త్వంసిఞ్చన్నమృతేనతోయద! కుతోప్యావిష్కృతోవేధసా.

శ్లో॥ పిబ స్తన్యం పోత! త్వ మిహ మదదన్తావళధియా
దృగన్తా నాధత్సే కి మితి హరిద న్తేషు పరుషా
త్రియామాణాం లోకానా మపి హృదయతాపం పరిహర
అయం ధీరంధీరం ధ్వనితి నవనీలో జలధరః. 195

శ్లో॥ మూలం స్థూల మ తీవ బన్ధనదృఢం శాఖాశతం మాంసలాః
వాసో దుర్గమహీధరే తరుపతే! కు త్రాస్తి భీతి స్తవ
ఏకః కి న్తు మనా గయం జనయతి స్వాన్తే మ మాధిజ్వరం
జ్వాలాలీవలయీ భవ న్నకరుణో దావానలో ఘస్మరః.

శ్లో॥ కిం తీర్థం హరిపాద పద్మభజనమ్ కిం రత్న మచ్ఛామతిః
కిం మిత్రం సతతోపకారరసికం తత్త్వావబోధ స్సఖే!
కిం శాస్త్రం శ్రవణేన యస్య గలతి ద్వైతాన్ధకారోదయః
క శ్శత్రు ర్వద ఖేదదానకుశలో దుర్వాసనానాం చయః.

శ్లో॥ హాలాహలం ఖలు పిపాసతి కౌతుకేన
కాలానలం పరిచుచుంబిషతి ప్రకామం
వ్యాలాధిపం చ యతతే పరిరబ్ధుమద్ధా
యో దుర్జనం వశయితుం తనుతే మనీషా. 198

శ్లో॥ శేతే యత్ర హరి ర్వస న్తి గిరయో మజ్జ న్తి దిగ్ద న్తినో
మత్స్యా స్స న్తి తిమిఙ్గిలప్రభృతయో గర్భం దధా త్యమ్బుదః
పర్యాయేణ ఖరాంశుశీతకిరణా వున్మజ్జతో న్మజ్జతః
పాథ స్తత్ర న సంపిబ న్తి యది తే కిం దూషణం వారిధే! 199

శ్లో॥ అంజలిస్థాని పుష్పాణి
వాసయ న్తి కరద్వయమ్
అహో! సుమనసాం ప్రీతి
ర్వామదక్షిణయో స్సమమ్. 200

శ్లో॥ అ ప్యకుర్వన్ సటాటోపా
మగర్జ న్నపి కేసరీ
భూభృతః కురుతే శోభాం
గర్జ న్నపి న కుఞ్జరః. 201

శ్లో॥ ఇతో వస న్త హేమ న్త
ద్వైరాజ్యా దివ దుర్మనాః
న కున్దే నాపి మాకన్దే
పదం బధ్నాతి షట్పదః. 202

శ్లో॥ కింశుకే, కిం, శుకాః కుర్యు
రారామాశా నిరోధిని
మహోన్నతే పల్లవితే
పుష్పితే ఫలితే ఽపి వా. 203

శ్లో॥ ఆమూలాలా దున్మీలయ
భూగతసారం ప్రిభఞ్జనోశీరమ్
దిశిదిశి విసరత్పరిమళ
గన్ధభరాం మాలతీం మా త్వమ్. 204

శ్లో॥ నీలతయా స్థూలతయా
దూరతయా దానలోలుపై ర్మధుపైః
ధావిత మిభరాజధియా
హా న్తాసీ ద స్తతో మహిషః. 205

శ్లో॥ పిశున! సమారోహసి కిం
సుజనసమాజానభీష్టసౌజన్యః
కరటః కిం నను లభతే
కలకంఠపదం రసాలమాళిగతః. 206

శ్లో॥ మృగమద! మా కురు గర్వం
పరిమళమాత్రేణ తం త్వ ముపయాసి
పరిమళశీతలతా, ని
ర్మలతా స్సుకుమారతా చ కర్పూరే. 207

శ్లో॥ యాస్యతి జలధర! సమయ
స్త వాప్సమృద్ధి ర్లఘీయసీ భవితా
తటిని! తటద్రుమపాతన
పాతక మేకం చిరస్థాయి. 208

శ్లో॥ యే తపనకిరణశుష్కా-
స్తదను చ దావానలేన సందగ్ధాః
జలధర! శిఖినోఽ ప్యేతే
త్వజ్జలసేకేన జీవన్తి. 209

శ్లో॥ ఏకం ద్విజం చ స్పృహణీయవాచమ్
మత్తద్విరేఫం చ మధుః పుపోష
సతో గుణా న వ్యసతోఽపి దోషాన్
జాత్యా విహీనో న వివేక్తు మీష్టే. 210

శ్లో॥ న వారయామో భవతీం విశన్తీం
వర్షా నదిస్రోతసి జహ్నుజాయాః
న యుక్త మేత త్తు పురో యదస్యా
స్తరఙ్గలీలాం ప్రకటీకరోషి. 211

శ్లో॥ నిరర్థకం జన్మఫలం నలిన్యా
యయా న దృష్ట స్తుహినాంశుబిమ్బః
ఉత్పత్తి రిన్దో రపి నిష్ఫలా హి
దృష్టా వినిద్రా నలినీ నయేన. 212

శ్లో॥ చఞ్చరీకచతురోఽపి చన్ద్రికా
వైభవే కుముదినీం నిషేవసే
భాస్కరే జయతి పుష్కరే కరై
రున్మిష న్నవదళే ఽనురజ్యసే. 213

శ్లో॥ ఉన్మీలయన్తి కుసుమాని మనోరమాని
కే నామ నాత్ర తరవ స్సమయోచితాని
క స్యేదృశం కథయ దోహద మస్తి తస్య
యాదృగ్వినిర్మిత మశోకమహీరుహస్య. 214

శ్లో॥ కిం తేన మేరుగిరిణా రజతాద్రిణా వా
యా వా ఽఽశ్రితా హి తరవ స్తరవ స్త ఏవ
మన్యామహే మలయ మేవ నగాధిరాజం
శాకోటనిమ్బకుటజా అపి చన్దనన్తి. 215

శ్లో॥ రేరే శిఖావళ ! శిఖాభరణాయ బర్హ
మేకం దిశే త్యనునయా న్మమ, కిం దదాసి ?
భిల్లాయ వామచరణం హృదయే నిధాయ
నిర్లుఞ్ఛతే దిశసి నిర్దయ మధ్యమానః. 216

శ్లో॥ వక్రే విధాతరి కథం విపదాం నివృత్తిః
కైవర్తకర్కశకరగ్రహణా చ్చ్యుతోఽపి
జాలే పున ర్నిపతిత శ్శఫరో వరాక
స్రస్త స్తతోఽపి గళితో గిళితో బకేన. 217

శ్లో॥ స్వ స్త్యస్తు విద్రుమ ! వనాయ నమో మణిభ్యః
కల్యాణ మావహతు మౌక్తికశుక్తిమాలా
ప్రాప్తం మయా సకల మేవ ధనం పయోధే
ర్యద్దారుణై ర్జలచరై ర్న విదారితోఽస్మి. 218

శ్లో॥ హంసో ఽధ్వగశ్రమ మపోహయితుం దినాన్తే
కారణ్డకాకబకకఙ్కకులం ప్రవిష్టః
మూకో ఽయ మి త్యపహసన్తి లునంతి పక్షా
న్నీచాశ్రయో హి మహతా మవమానహేతుః. 219

శ్లో॥ హంసో న భాతి బలిభోజనబృన్దమధ్యే
గోమాయుమణ్డలగతో న విభాతి సింహః
జాత్యో న భాతి తురగః ఖరయూథమధ్యే
విద్వా న్న భాతి పురుష శ్చ నిరక్షరేషు. 220

శ్లో॥ హే హంస! పక్షిప! పయ స్సజలం వివేక్తుం
శక్తస్య సంప్రతి మతిః క్వ ను తే ప్రయాతా ?
కాసారవారిణి కళాం పతితాం య దిన్దో
రాదాతు మిచ్ఛసి బిసాఙ్కురవాఞ్ఛయా త్వమ్. 221

శ్లో॥ హరినఖరవిముక్తా రక్తసిక్తా హి ముక్తాః
పరిణతబదరాణీ త్యాదరే ణోపగృహ్య
సపది సరసి ధౌతా ప్రత్యభిజ్ఞాయ ముక్తాః
పరికిరతి కిరాతీ హన్త! కాన్తార ఏవ. 222

శ్లో॥ ఇయత్యాం సంపత్తా వపి చ సలిలానాం త్వ మధునా
న తృష్ణా మార్తానాం హరసి యది కాసార! సహసా
నిదాఘే చణ్డాంశౌ కిరతి పరితో ఙ్గారనికరం
కృశీభూతః కేషా మహహ! పరిహర్తా ఽసి ఖలుతామ్. 223

శ్లో॥ హుతాశజ్వాలాభి స్స్థితవతి రవా వద్రిశిఖరే
పిపాసు ర్మార్ద్వీకం ప్రవిశతి సరోజం మధుకరః
తదన్త స్సంరోధం న గణయతి సంధ్యాసమయజం
న చార్త స్స్వాపాయం విమృశతి షత్రై కాన్తరసికః. 224

శ్లో॥ యాసాం దృష్ట్వా నయనసుభగం వంగనారాఙ్గనానామ్
ధైర్యత్యాగః పరమకృతిభిః కృష్ణసారై రకారి
తాసా మేవ స్తనయుగజితాః కుంభిన స్సన్తి మత్తాః
ప్రాయో మూర్ఖః పరిభవవిధౌ నాభిమానం విధత్తే. 225

శ్లో॥ ఉచ్చై రేష తరుః ఫల శ్చ విపులం దృష్ట్వాఽసి హృష్ట శ్శుక
శ్శాలే రాస్య గతం విరస్య కణిశం తన్నారికేళం గతః
త త్రారుహ్య బుభుక్షితేన మనసా యత్నే కృతే భేదనే
ప్యాశా తస్య న కేవలం విఫలితా చఞ్చూర్గతా చూర్ణతామ్.

శ్లో॥ ఏకస్మిన్ జని రావయో స్సమజని స్వచ్ఛే సరోవారిణి
భ్రాతః కిఞ్చ సహైవ కానిచి దహా న్యత్ర వ్యతీతాని నౌ
లబ్ధం తామరస! త్వయా మృగదృశాం కర్ణావతంసాస్పదమ్
శైవాలం విలుఠామి పామరవధూపాదాహతే పాథసి. 227

శ్లో॥ క్రుద్ధోలూకనఖప్రపాతవిగళత్పక్షా అపి స్వాశ్రయం
యే నోజ్ఝన్తి పురీషపుష్టవపుష స్తే కేచి దన్యే ద్విజాః
యే తు స్వచ్ఛతరఙ్గిణీబిసలసల్లేశేషు సంవర్ధితా
గఙ్గానీర మపి త్యజన్తి కలుషం తే రాజహంసా అమీ.228

శ్లో॥ కిం జాతో౽సి చతుష్పథే ఘనతరం ఛన్నో౽సి కిం ఛాయయా
ఛన్న శ్చే త్ఫలితో౽సి కిం ఫలభరైః పూర్ణో౽సి కింసర్వదా
హే సద్వృక్ష! సహస్వ సంప్రతి శిఖాశాఖాశతాకర్షణ
క్షోభోత్పాటనభఞ్జనాదిజనితం స్వైరేవ దుశ్చేష్టితైః. 229

శ్లో॥ ఛేద శ్చన్దనచూతచమ్పకవనే రక్షాకరీరద్రుమే
హింసాహంసమయూరకోకిలకులే కాకేషు లీలారతిః
మాతఙ్గా త్ఖరవిక్రియ స్సమతులాకర్పూరకార్పాసయో
రేషా యత్ర విచారణా గుణగణే దేశాయ తస్మై నమః.

శ్లో॥ గర్జ న్నంబు దదాతి, తచ్చ కణికారూపేణ యత్ర క్వచి
త్కాలాపేక్షతయా ప్రదానసమయే నైల్యం విధత్తే తనో
పశ్చాత్పాణ్డురతాముపైతి లఘుతామభ్యేతి భూయ స్తగామ్
వీరశ్రీప్రభురత్న శేఖరమణే దాతా కయా న్వారిదః. 231

శ్లో॥ జాతం ప్రాభవ మద్య తే విధివశా త్కిఞ్చి త్తదప్య స్తతో
ఝంఝామారుతమాసమాత్రమథవామాసద్వయంస్థాస్యసి
ఏతస్మిన్ వనవాటికా కతికతి వ్యర్థం త్వయోత్పాటితాః
హా! వాప్యః కతిశోషితాః కతిదిశో ధూళీభి రుద్ధూళితాః.

శ్లో॥ పోతో దు స్తరవారిరాశితరణే దీపో౽న్ధకారాగమే
నిర్వాతే వ్యజనం మదాంధకరిణాం దర్పోపశాన్త్యై సృణిః
ఇత్థం తద్భువిమార్థితాం శమయితుం బుద్ధ్వా జగ న్నిర్మితే
మన్యే దుర్జనచి త్తవృ త్తిహరణే ధాతా౽పి భగ్నోద్యమః.

శ్లో॥ యేఽమీఆముకుళోద్గమాత్ప్రతిదినంత్వామాశ్రితాష్షట్పదా
స్తే భ్రామ్యంతిఫలాద్బహిఃకథమహో దృష్ట్వా న సంభాషసే
యే కీటా స్తవ దృక్పథం న చ గతా స్తే త్వత్ఫలాభ్యంతరే
ధి క్త్వాం చూతతరో పరాపరపరిజ్ఞానానభిజ్ఞో భవాన్.

శ్లో॥ వాపీ స్వల్పజలా సరోబిలసమం నీచావగాహో హ్రద
స్స్వచ్ఛ స్స్వాదు సుశీతలా త్రిపథగా వైకుణ్ఠపాదాగ్రజా
నీచః క్షారతరో మహా౯ జలనిధి ర్గణ్డూషమాత్రం మునే
స్తన్నూనం ఖలు చాతకో జలముచా ముచ్చైః పయో వాఞ్ఛతి.

శ్లో॥ యాతే యాత ముత్థితే స్థిత ముప ర్యాలోకితే లోకితం
యద్యద్రాజశుకో ఽయ మాకలయతే శుద్ధాన్తమధ్యస్థితః
తత్సర్వం మణిభిత్తి మేత్య భవతా ఛాయాశుకాఙ్గీకృతమ్
తస్మి౯ కర్ణసుఖం వితన్వతి గిర స్తూష్ణీం త్వయా స్థీయతే.

శ్లో॥ ఆకాశ శ్చాంబరాఖ్యో హరి రితి గహనం దర్దురస్యాభిధానం
కాకస్యాఽపి ద్విజత్వం విషమఫణిపతే ర్నామభోగీ భుజఙ్గః
క్షుద్రాశ్మా శర్కరేతి ద్విరదమదజలం దాన మర్థేన శూన్యం
కేచి న్నామాని చైవం దధతి తనుభృత స్సన్తి సాడంబరాని.

శ్లో॥ రేరే ధుత్తూరభిత్తేః పరిమృదితమృదః క్వాఽపి కోణేజనిత్వా
ప్రాప్యాభిఖ్యాంతదాఖ్యాంకనకమితిపునఃకాఞ్చనస్యాపిలోకే
మన్దం మన్దం స్మరారేర్మణిమకుటతటీతత్రిలబ్ధ్వాఽవకాశమ్
నో జానీషే కలేశం స్మరసి చ న పునః పూర్వవృత్తాన్తలేశమ్.

శ్లో॥ నిర్మాణే యది మార్మికో ఽసి నితరా మత్యన్తపాకద్రవ
న్మృద్వీకా మధుమాధురీమదపరీహారోద్ధురాణాం గిరాం
కావ్యం తర్హి సఖే సుఖేన కథయ త్వం మాదృశాం సమ్ముఖే
నోచేద్దుష్కృతమాత్మనాకృత మివస్వాంతాద్బహిర్మాకృథాః.

# శ్రీ తిరుమల శ్రీనివాస త్రిలింగ మహా విద్యాపీఠము

3/71 లాయిడ్సురోడ్డు, కెథీడ్రల్ పోస్టు, మద్రాసు.

బ్రాంచి, బెజవాడ.

ఇమ్మహావిద్యాపీఠమును స్థాపించినది :

శ్రీమాన్ అమృతానందనాథస్వామి.

## అమృతానందనాథ సందేశము.

"లోకకల్యాణమునకై యార్యవిజ్ఞానమును గాపాడవలయును. గాయత్రీమంత్రార్థానుసారముగా ధర్మనిర్వాహణోత్సాహ మెవరికిఁ గలుగునో వారలే సంఘీభవించి యథాశక్తి నధీతి, బోధ, ఆచరణ, ప్రచారములు గావించవలయును."

"వేదవేదాంగములు, కళలు, భాషాగ్రంథములు పోష్యములు. శేషించియున్న విద్వాంసులును, శిల్పులు నందఱనుఁ బరిగణనముచేసి, తారతమ్యములు నిరూపించి యుత్తములకు సన్మానములు చేయవలయును."

"ఒక్కొక్కవిద్య కొక్కొక్కరినైనఁ బరంపర నిల్వఁ బెట్టుటకై పోషింపవలయును. కలికాలవశమున బహుళ ప్రచారము లేకపోయినను, దేశకాలము లనుకూలించిననాఁడు, విస్తరించుటకై జ్ఞానబీజములు నిలిచియుండవలెను."

"గీర్వాణభాషావైరళ్యము గల యీకాలమందు **తొల్లింటి మహానుభావు లాంధ్రమునఁ జేసిన తత్త్వబోధము**

నకుఁ దోడుగా సంపూర్ణవిజ్ఞానలబ్ధికిఁ గావలసిన సామగ్రి యీ త్రిలింగపీఠమున దైవయోగమున నెలకొల్పఁబడినది. త్రిలింగదేశమున కీ పీఠము, నీ పీఠమునకుఁ ద్రిలింగదేశము నన్యోన్యపోషకంబులై యుండ నీశ్వరసంకల్పము సిద్ధించుఁ గాక !"

ఏతత్సందేశానుసారముగ నార్యుల జ్ఞానబీజసంరక్షణమునకుఁ, బోషణమునకుఁ, బరిశోధనమునకు నీ పీఠమువారు యథాశక్తిగాఁ గృషి చేయుచున్నారు. ఇమ్మహాకార్యమునకు ధనసహాయ మెంతయు నవశ్యమని చెప్పనక్కఱలేదు. ఈపీఠము పూనుకొన్న జ్ఞానవ్యాపకమునకు ధనసహాయము చేయుటకు కవితిలకగ్రంథమాల పూనుకొన్నది. ఏతద్గ్రంథమాలాసంకల్పమాంధ్రమహాజనుల యనుగ్రహముచే నమోఘ మగుఁగాక !

---

# కవితిలక గ్రంథమాల.

ఈగ్రంథమాల ప్రధానముగా నమృతానందనాథస్వామివారి ప్రబోధముల నాంధ్రదేశమున వ్యాపకము చేయుట కేర్పడినది. శ్రీమతి కవితిలక, కవితావిశారద కాంచనపల్లి కనకాంబగారు తమ గ్రంథములన్నిటి యందు శ్రీ అమృతానందనాథస్వామివారి బోధములను బద్యప్రబంధ రూపమున రచించిరి. ఆయమ శ్రీవారి బోధములను, రత్నములను తన బంగారుకవితలో తాపటమొనర్చినది. ఆంధ్రభాషాయోషామతల్లి కమూల్యాభరణంబు లనందగిన కనకాంబారచితప్రబంధము లాధునికకాలమందెన్నిక గన్న కవిపండితమండలుల మెప్పును బొందినవి. సంస్కృత భాషాప్రచారము తగ్గిపోయిన యీ కాలములో తత్త్వజిజ్ఞాస కల యాంధ్రజాతులన్నింటికిఁ దెలుగుభాషలో నుపనిషద్రహస్యము లనుభవ దృష్టాంతములతో గ్రహించుటకు శ్రీ కనకాంబగారి గ్రంథరాజములు పరమోపకారకంబులు.

## శ్రీమతి విద్వత్కవితిలక కవితావిశారద
## కాంచనపల్లి కనకాంబగారి గ్రంథములు

1. **శ్రీ జీవయాత్ర :** పద్యకావ్యము, అద్వైతబోధకము. రు 2-8-0
2. **ఆనందసారము :** తత్త్వశాస్త్రము, పద్యకావ్యము. 1-4-0
3. **అమృతసారము :** అతిగహనమైన వేదాంతరహస్యముల నమృతప్రాయముగ నాంధ్రపద్యములలో రచింపఁబడినది. 1-0-0
4. **హంసవిజయము :** నాటకరూపమున నద్వైతరహస్యములను కరతలామలకంబుగ బోధించు నుత్తమనాటకము. 1-8-0
5. **అభిజ్ఞాన శాకుంతలము :** ఇయ్యది మహాకవి కాళిదాసుని సంస్కృత నాటకమునకు మనోహరమగు నాంధ్రానువాదము. 1-0-0
6. **శ్రీమద్రామాయణకథాసంగ్రహము :** వాల్మీకీయ బాలరామాయణమున కాంధ్ర కందపద్యములు. 0-4-0
7. **ఆంధ్రభామినీవిలాసము :** ప్రాస్తావికము, జగన్నాథ పండితరాయప్రణీత సంస్కృత శ్లోకములకు సొగసైన యాంధ్రానువాదము దంటు సుబ్బావధాని కవిరాజ ప్రణీతము. 1-0-0

—♦ అచ్చులో నుండి త్వరలో వెలువడునవి ♦—

1. **తోమాలియ :** శ్రీమతి కనకాంబా ప్రణీతము. ఇందు వివిధవిషయములు ప్రస్తావోచితముగ నపూర్వభంగి వ్రాయఁబడినవి. అసాధారణమైన కవితాధారయు, భావగాంభీర్యము, నాత్మగౌరవమునఁ బ్రతిపాదించు ప్రబంధరాజము. 1-8-0

**2. పొగడపూలు :** ఇది వైద్యరాజ దంటు సుబ్బావధానికవిరాజకృత మగు దాసగీత, అంబికాచరణ సరోజ పూజ మొదలగు భక్తిభావభరితము లగు పద్యములు, ప్రస్తావోచితపద్యములు కలది. 1-0-0

**3. నాగభూషణశతకము :** ఇది ధర్మవాది దంటు శ్రీనివాసశర్మ, బి. ఏ., బి యల్. గారిచే వ్రాయబడిన గురుభక్తి శతకము, ముముక్షుజనాశ్రియము. 0-4-0

**4. శ్రీ తులసీదాసచరిత్రము :** ధర్మవాది దంటు శ్రీనివాసశర్మ కృతము. ప్రాధానుభూతిగల పరమభక్తుని చరిత్రము. రసవత్ప్రబంధము. 1-4-0

ప్రకృతము రు 10-0-0 ల నిచ్చి ఏతద్గ్రంథమాలకు సభ్యులుగాఁ జేరి మమ్మాదరించు మహనీయులకుఁ బ్రకృత మచ్చయి సిద్ధముగ నున్న గ్రంథములను వెంటనే సమర్పించెదము. తక్కిన గ్రంథములనన్నింటిని నారుమాసములలోపల ముద్రించి యుచితముగా తపాలఖర్చులు మేమే భరించి యందజేసెదము. ఈసభ్యత్వ మంగీకరించి మమ్ముఁ బ్రోత్సహించిన మహనీయులకు శ్రీ తిరుమల శ్రీనివాస త్రిలింగ మహావిద్యాపీఠములో నిత్యము జరుగు పంచాయతన సహస్రనామపూజాఫలము, యోగ్యగ్రంథ ముద్రాపణఫలము, వర్షావంటకతపూజాఫలము, ధర్మప్రచారణాఫలము తప్పక సంక్రమించును.

ఆర్యజ్ఞానబీజసంరక్షణమునకు గురుర్వాజ్ఞచే కంకణము గట్టికొన్న యీ మహావిద్యాపీఠము నాంధ్రమహాజనులు ప్రోత్సహించి ధర్మప్రతిష్ఠాపన మొనర్తురుగాక !

ఇట్లు విధేయులై ప్రస్తావించు,

**మేనేజరు,**

కవితిలకగ్రంథమాల.